
12-12Pg1exHMNWJQE.qxd:12-12Pg1exHMNWJQE.qxd 01/01/01 9:22 AM Page 1

ఆదివారం
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 314 పేజీలు: 12 వెల: 6.50

ఇండియా కూటమిలో మమతకు పెరుగుతున్న మద్దతు
కోర్టులోనే మహిళా జడ్జిపై నిందితుడి దాడి
9లో



# హెల్దీ..వెల్దీ..హ్యాపీ

## ● మన ప్రభుత్వ నినాదం అదే ● ప్రజలే తొలి ప్రాధాన్యం ●మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం ● స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ రేపు విడుదల ● కలెక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుల్లా పనిచేయాలని, పీపుల్ ఫస్ట్ అనేది మన విధానమని, హెల్దీ, వెల్దీ,హ్యాపీ మన నినాదం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడా లని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్య మంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ఈ రాష్ట్రంలో సంపదతో మళ్లీ అభివృద్ధి సాధ్యమవు తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అభివృద్ధితో సంపద వస్తుందని, సంపదతో మళ్లీ అభివృద్ధి సాధ్యం అవుతుంద న్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి. జయలక్ష్మి సమావేశానికి హాజరైన మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు స్వాగతం తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో మొదటి సారి కలెక్టర్ల సమావేశం జరిగిందన్నారు. ఆ సమావేశంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తామ న్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అనంతర క్రమంలో సిఎం చంద్రబాబునాయుడు మాట్లా డుతూ విధ్వంసం జరిగాక దాన్ని పునరుద్ధరించేం దుకు చాలా అంశాలను పరిగణనలోకి తీసుకోవా లన్నారు. ప్రతీ సంక్షోభంలోనూ అవకాశాలుంటా యని, వాటిని వెతుక్కోవడమే నాయకత్వం అవుతుందని చెప్పారు. సాధారణంగా ఈ తరహా సదస్సుల్లో విజన్ గురించి ప్రస్తావించి దాన్ని సాధించేందుకు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. ఇటీవల ఐటీ మంత్రి లోకేశ్ అమెరికాకు వెళ్లి గూగుల్ సంస్థను ఎపికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారని, దానిఫలితమే విశాఖలో ఆసంస్థ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తోందని వెల్లడించారు. విశాఖకు గూగుల్ లాంటి సంస్థలు వస్తే అది గేమ్ చేంజర్ అవుతుందని అభిప్రా యపడ్డారు.

మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సు సమయానికి రాష్ట్రం మరీ చీకట్లో ఉందన్న చంద్రబాబు ఇప్పుడు పరిస్థితి కొంత మారిందని, ప్రజలు స్వేచ్ఛగా వ్యక్తీకరించే స్థితిలో ఇప్పుడు ఉన్నారని చెప్పారు. నవ్వుతూ ఆహ్వానిస్తున్నప్పటికీ, హెచ్చరికలూ చేస్తూ అప్ర మత్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో నెలలో మొదటి తేదీన జీతాలు ఇవ్వని >>2

# తప్పు జరిగితే జనం తిరగబడతారు..



## సరికొత్త ఎపి కోసం సమన్వయంతో పనిచేద్దాం -కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ, డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు గత ఐదేళ్లలో కదిలిపోయాయి. వాటిల్లోకి నిర్లక్ష్యం నిర్లిప్తత ఆవహించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. పట్టాలు తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడానికే చాలా సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. శాఖాపరంగా సమీక్షలు చేస్తున్నప్పుడు గత ఐదేళ్లలో వ్యవస్థలు ఎంత దారుణంగా పని చేశాయో తెలుసుకొంటుంటే ఆశ్చర్యపోవడమే నా వంతవుతోందన్నారు. ఈ పద్ధతి పూర్తిగా మారాలని, ప్రజల బాగు కోసం, రాష్ట్ర క్షేమం కోసం పనిచేసే విధానం అందరిలో రావాలని ఆకాంక్షించారు. రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం సచివా లయంలో సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన మొదలైంది. ఈ సదస్సులో >>2



బుధవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో గూగుల్‌తో ఎంఒయు కుదిరిన దృశ్యం

# విశాఖలో 'గూగుల్'

## వ్యూహాత్మక పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం

### సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఒయు

**విశాఖపట్నం, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ వ్యూహాత్మక పెట్టుబడులకు విశాఖపట్నం కేంద్రంగా మారనుంది. గూగుల్ సంస్థకు చెందిన ప్రతినిధుల బృందం బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడును కలిసింది. ఈ ప్రతినిధి బృందానికి గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే నాయకత్వం వహించారు. వివిధ కృత్రిమ మేధ కార్యక్రమాలపై సహకరించే ప్రక్రి యలో భాగంగా గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య డిసెంబరు 5న విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత ఈ బృందం పర్యటన జరిగింది. భారతదేశంలో గూగుల్ కార్యకలాపాలు, దాని భవిష్యత్తు ప్రణాళికలు ముఖ్యంగా విశాఖ పట్నం కేంద్రంగా ప్రతిపాదించిన వ్యూహాత్మక పెట్టు బడుల ప్రణాళికలపై ఈప్రతినిధి బృందం ముఖ్య మంత్రికి వివరించింది. గూగుల్ గ్లోబల్ నెట్వర్క్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఉపాధ్యక్షుడు బికాష్ కోలే మాట్లాడుతూ గూగుల్‌కు >>2

# మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు

## షెడ్యూలు విడుదల చేసిన మంత్రి లోకేష్

### వాట్సప్ ద్వారా 153 పౌరసేవలకు కార్యాచరణ రెడీ

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త ప్రతి నిధి:** రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేశారు. వచ్చే ఏడాది మార్చి 17 నుండి 31 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేకుండా రోజు విడిచి రోజు పరీక్షలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ వెసులు బాటును సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు.

వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించే అంశంపై కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేష్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇక నుండి వెబ్‌సైట్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలి పారు. జనన మరణాల ధ్రువ పత్రాల జారీకి పాటిస్తున్న విధానంపై సమీక్షించాలన్నారు. విద్యాశాఖలో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ ఎకౌంట్ రిజిస్ట్రీ(అపార్) ఐడీ >>2

# ఆర్థిక సంక్షోభంనుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం

## ప్రతి రూపాయి సంపాదనకు ఎంతో కష్టపడుతున్నాం: ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ప్రతి రూపాయి సంపాదించడానికి ఎంతో కష్టపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో అందుకు వ్యూహత్మకంగా అడుగులు వేస్తున్నామన్నారు. మిగిలిన శాఖలు కూడా ప్రతి రూపాయి ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి ఖర్చు చేయాలని ఆర్థిక మంత్రి అన్నారు. బుధవారం జరిగినకలెక్టర్ల సమావేశంలో పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ఈ సమావేశంలో చర్చిద్దామన్నారు. సీఎం చంద్రబాబు సూచనలు, సలహాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. చంద్రబాబు మొదటిసారి సీఎం అయినప్పుడు ఎంత తపనతో పని చేశారో ఇప్పుడు కూడా అదే కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నారు.. మిగిలిన జీవితం ప్రజల కోసమే, ప్రతి పనిలోనూ మాన వత్వం ఉండాలనే విధంగా అదే తపనతో పరిపాలన అందిస్తున్నారు అన్నారు. చంద్రబాబు పనితీరు అందరికీ మార్గదర్శకం.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వారసత్వంగా వచ్చిన ప్రధాన సమస్య రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి నెలలో 99 శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే సరిపోయిన పరిస్థితి.. అంతకుముందు రెండేళ్ల 107 శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే వెచ్చించిన పరిస్థితి.. ఒక లక్షా 14 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో


బుధవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల

ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేశారు. తాజాగా రెండు జిల్లాల్లో రివ్యూ చేపట్టడం జరిగింది. వాస్తవ పరిస్థితులు చూస్తే చాలా బాధనిపిస్తోంది. రూ.3 కోట్లు ఖర్చు పెడితే సరిపోయేది కానీ అలాకూడా చేయలేదు. దీంతో కెసి కెనాల్ గత ఐదేళ్లలో నాశనం అయిందిఅన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకవైపు అప్పులు, ఆగిపోయిన ప్రాజెక్టులు, మరోవైపు ప్రజల ఆశలు, >>2




# హెల్మెట్ నిబంధన ఎందుకు అమలు చేయరు?

## పోలీసులను ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్న నిబంధనను అమలు చేయకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకోవడం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ ఏడాది జూన్ నుండి సెప్టెంబరు వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించక పోవడం వల్ల చాలా మంది మృతి చెందారని పిటీషనర్ కోర్టుకు తెలిపారు. దీనికి ఎవరు భాధ్యత వహిస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. హెల్మెట్ ధరించాలన్న నిబంధన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. ట్రాఫిక్ విభాగంలో 8 వేల మంది సిబ్బంది అవసరం కాగా ప్రస్తుతం 1800 మంది మాత్రమే ఉన్నారని పోలీసుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. జరిమానా విధించినా వాహనదారులు చెల్లించడం లేదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం రవాణా శాఖ కమీషనర్‌ను సుమోటోగా ఇంప్లీడ్ చేసి వారంలోగా కౌంటర్ వేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# 2035కల్లా భారత్ అంతరిక్ష కేంద్రం

## కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడి

### 2040 నాటికి చంద్రునిపై కాలుమోపే అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** భారత్ సొంత అంతరిక్ష కేంద్రాన్ని 2035 కల్లా సిద్ధంచేసుకుంటున్నదని కేంద్ర శాస్త్రసాంకేతిక అంతరిక్ష శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ స్పష్టంచేసారు. 2040 నాటికిచంద్రుడిపై భారతీయుడు కాలుమోపే అవకాశం ఉందని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నా లజీ, అంతరిక్ష మంత్రిత్వశాఖలుఈ ఏడాది ప్రతిష్టాత్మకంగాచేపట్టిన కార్యక్రమాలపై విలేకరుల సమావేశంలోమాట్లాడిన ఆయన ఈ వివరాలు తెలిపారు. చంద్రునిపై భారతీయ వ్యోమగామిని దింపాలనే ప్రణాళికలతో అంతరిక్ష పరిశోధనలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. 2035 నాటికి భారత్‌సొంత స్పేస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసుకుంటుందని అంతరిక్ష కేంద్రాలుకలిగి ఉన్న అమెరికావంటి దేశాలసరసన త్వరలో భారత్ నిలవనుందని ఆయన అన్నారు. దేశ మొట్టమొదటి అంతరిక్షయాత్ర గగన్‌యాన్ మిషన్‌కు సంబం ధించిన వివరాలు చెపుతూ 2026 లోగా భార తీయ వ్యోమగామి గగన్‌యాన్ మిషన్‌కింద అంత రిక్షంలోకి వెళతారని ఆయన అన్నారు. అంతే



కాకుండా భారత్‌చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్‌మిషన్ సముద్రయాన్‌లో భాగంగా మత్స్య 6000 జలాంతర్గామిని రూపొందిస్తు న్నామన్నారు. జలాంతర్గామిలో ముగ్గురు కూర్చుని ఆరు కిలోమీటర్ల సముద్ర గరిష్టలోతుకు చేరుకో వచ్చుని దాంతోసముద్రవనరులు జీవ వైవిధ్యాన్ని అధ్యయనంచేయొచ్చని తెలిపారు.

సముద్ర గర్భ అన్వేషణలో తోడ్పడే మానవ సహిత జలాంతర్గామి ఇదేనని చెప్పారు. ఈ నౌకను చెన్నై లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ అభివృద్ధి చేసిందన్నారు. ఇదే ప్రారంభం అయితే దేశ మొట్టమొదటి మానవసహిత సముద్ర అన్వేషణ మిషన్‌గా దీనికి గుర్తింపు దక్క >>2

# కొత్త పర్యాటక విధానం విడుదల చేసిన సర్కార్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024 29 జీవో (ఎం.ఎస్.నంబర్ 17)ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 31తో పాత టూరిజం పాలసీ ముగియనుడ టంతో నూతన పర్యాటకపాలసీని సర్కార్ రూపొం దింది. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీ 2029లో పలు ముఖ్యాంశాలను పొందుపర్చారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పనతో రాష్ట్ర పర్యాట కానికి ఊతంలభించనుంది. రాష్ట్రంలో పర్యాటకా భివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యో గాల కల్పన, సాంస్కృతిక మార్పిడి సులభతరం చేసేలా పాలసీ రూపకల్పన చేశారు. రాష్ట్ర గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ)లో పర్యాటక రంగం వాటా 4.6శాతంనుంచి 8 శాతానికి పెంచడంతో.. 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాల న్నది సర్కార్ యోచన. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుంచి 15 శాతానికి పెంపొందించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ 10 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని చేర్చేలా పర్యాటక పాలసీని రూపొందిం చారు. పర్యాటకుడు పెట్టేఖర్చును (సగటు వ్యయం)రూ.1700నుంచి రూ.25000కు పెంచారు.

ఏదైనా పర్యాటక ప్రాంతంలో పర్యాట కులు 1 నుంచి 5 రోజులు ఉండేలా మౌలిక వసతులను కల్పించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థం పెంచే ప్రక్రియలో భాగంగా హోటళ్లలో గదుల సంఖ్యను 3,500 నుంచి 10,000కు పెంచుతూ నిర్ణయం తీసు కున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధా నంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక పర్యాటకాన్ని, జనసమూహాలను కృషి చేయను న్నారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు.

# వేడుకలకు రమ్మంటున్న ఫ్లెమింగో విహంగాలు

## పక్షుల పండుగకు పులికాట్ సిద్ధం

**తడ, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలోనే పులికాట్ సరస్సు కేంద్రంగా ఫ్లెమింగో ఫెస్టివల్ పేరుతో పక్షుల పండగ నిర్వహించేవారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఈ పండుగను ఇంకా ఘనంగా నిర్వహించి పర్యాటకులను విశేషంగా ఆకర్షించాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈసారి 2001లో ఈ పండుగ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో పక్షుల పండుగపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. జనవరి నెలలో ఖచ్చితంగా ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించాలని అధికార యంత్రాంగం కూడా ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రస్తుతం తిరుపతి జిల్లాకు మారిన సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తడ, సూళ్లూరుపేట, అటకానితిప్ప, నేలపట్టు, భీములవారిపాలెం తదితర చోట్ల పండుగ జరుపుతామని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఇటీవల ప్రకటించారు. దీనికి తగ్గట్లే సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఒకటికి రెండుసార్లు ముఖ్యమంత్రిని కలిసి ఈ పండుగకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఆమె మంగళవారం తాడేపల్లిలో సిఎంను కలిసి ఫ్లెమింగో ఫెస్టివల్‌పై మాట్లాడారు. ఈ సారి ఉమ్మడి ప్రభుత్వంలోని పలువురు ప్రముఖులను ఈ పండుగకు ఆహ్వానించి పక్షుల పండుగకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన కారణంగా పులికాట్ సరస్సులో సంమృద్ధిగా నీరు చేరింది. నేలపట్టు చెరువులోని కడప చెట్లపై పక్షులలో రారాజుగా పిలిచే పెలికాన్లు ఎక్కువ సంఖ్యలో కొలువుతీరాయి. గూడబాతుగా ఈ ప్రాంతంవారు ఈ పక్షులను పిలుస్తు >>2


పులికాట్, నేలపట్టులో విదేశీ విహంగాల విన్యాసాలు

12-12pg2exHMNWJQE.qxd:12-12pg2exHMNWJQE.qxd 01/01/01 9:20 AM Page 1





రాజ్‌కపూర్ 100వ జయంతి సందర్భంగా బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో ప్రధాని మోదీ

# హెల్దీ..వెల్దీ..హ్యాపీ

>> పరిస్థితి ఉంటే ఇప్పుడు పెన్షనర్లకూ మొదటి తేదీనే పెన్షన్ ఇవ్వగలుగుతున్నామన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టప్రకారం శిక్షించాల్సిందే అని, ఆ విషయంలో కలెక్టర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పాలనలో వేగం పెరిగితేనే ప్రజలకు వేగంగా సేవలు అందుతాయని, అప్పుడే పెట్టుబడులు కూడా వస్తాయని పేర్కొన్నారు. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీ పడినట్టే జిల్లాల మధ్య కలెక్టర్లు కూడా పోటీ పడాలన్నారు.

**సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు**

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

**స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో పాలన**

స్వర్ణాంధ్ర విజన్ - 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విజన్ ఆంధ్రా 2047 డాక్యుమెంట్‌లో ప్రస్తావించిన ప్రస్తుత ధరల వద్ద స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి అంచనాల" పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ2022- 23 లో విశాఖపట్నం జిడిపిఎస్ రూ.1,19,268 కోట్లు ఉండగా అది 2028- 29 నాటికి రూ.2,64,781 కోట్లకు చేరుకోవడానికి కారణం పరిశ్రమలు, సర్వీసు రంగాల కంట్రిబ్యూషన్ అధికాంగా ఉండటం, తిరుపతి, కృష్ణపట్నం, శ్రీ సిటీ, నెల్లూరు, చైన్నై ట్రై సిటీ హబ్‌గా తిరుపతికి లాజిస్టిక్ అవకాశాలు ఉండటం వల్ల ఆ జిల్లా ప్రస్తుత జిడిపిఎస్ రూ.67,487 కోట్లు 202829 నాటికి రూ.1,69,469 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేయడం జరిగింది.ఒకప్పుడు అనంతపురం, కర్నూలు, కడప చాలా వెనుకబడిన జిల్లాలుగా ఉండేవి, అయితే అవి ఇప్పుడు బాగా అభివృద్ధి చెందాయన్నారు.

**మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు**

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

# మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు

>> జారీ సమయంలో ఎదరైన ఇబ్బందులను ప్రస్తుతం మార్పు చేసి సరిచేస్తున్నట్లు తెలిపారు. విధానాలను సగం నుండి డిజటలైజ్ చేయడమే కాక పూర్తిగా వాటి ప్రాసెస్‌ను రీ-ఇంజనీరింగ్ చేయాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో యుఎఇ మాత్రమే ఒకే ప్లాట్‌ఫాంపై పౌరసేవలనందిస్తోందన్నారు. ప్రభుత్వ సమాచారం ఒకే చోట ఉండేలా హెచ్‌టిటిపిఎస్//డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఎపి.జీవి.ఇన్/ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వెల్లడించారు. 153 పౌరసేవలు వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేసామన్నారు.

# ఆర్థిక సంక్షోభంనుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం

>> ఆకాంక్షలు. మరో వ్యక్తి అయితే నిద్రపోలేని పరిస్థితి.. కాని సీఎం చంద్రబాబు ప్రజాక్షేమమే ధ్యేయంగా కష్టపడుతున్నారు. నేను ఈరోజు ఒక ఆర్థిక శాఖ మంత్రిగా ఈ స్థాయికి రావడం వెనక సీఎం అందించిన ప్రోత్సాహమే కారణమన్నారు. మనమంతా ఆయన అడుగుజాడల్లో పని చేద్దాం.. ఆయన హైదరాబాద్‌ని ఎలా ట్రాన్స్ ఫార్మ్ చేశారో అలాగే ఈ రాష్ట్రాన్ని కూడా మళ్లీ పరుగులు పెట్టిస్తారు.చంద్రబాబు వద్ద పనిచేయడం ఒక గొప్ప అవకాశం.. ముఖ్యమంత్రి ఆ ఆరు నెల్లలో మూడు నెలలు పాటు ఈ దిన్నరేని సెక్రటేరియట్‌లో తిరిగారు. ఆయన ఎందుకు అంత కష్టపడుతున్నారు అంటే ప్రజలకు సేవ చేయాలి, పని చేయాలి అనే తపన.. ఆయన పని చేస్తున్న తీరు చూస్తే, మనలో ఒక నమ్మకం ఏర్పడుతుంది. ఈ రాష్ట్రాన్ని పునర్మించడానికి మనవంతు పని చేద్దాం.మన సీఎం టీమ్ గా.. ప్రజల కోసం పనిచేద్దాం. రాష్ట్ర ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చే పరిస్థితుల్లో మీరున్నారు.. దీన్ని సద్వినియోగం చేసుకుందామన్నారు.



బుధవారం కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు

# విశాఖలో 'గూగుల్'

>> ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామి రాష్ట్రమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చేపట్టనున్న ముఖ్యమైన కొత్త కార్యక్రమాల గురించి ఆయన తన ఆసక్తిని వ్యక్తం చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తన నాయకత్వంలో చేసిన కృషి ఫలితంగా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిపై ఐటి రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఐటి రంగం ఘననీయమైన అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. అంతేగాక దేశంలో ఐటీ రంగాన్ని ఆంధ్రప్రదేశ్ ఎలా మారుస్తుందో సిఎం తెలియజేశారు. రాష్ట్రంలో గూగుల్ ప్రతిపాదించిన పెట్టుబడులను స్వాగతిస్తున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. అంతేగాక గూగుల్ సంస్థకు అవసరమైన ప్రోత్సాహకాలను అందించనున్నట్లు సిఎం హామీ ఇచ్చారు. ఈ చర్యల రాష్ట్రంలో పటిష్టమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు దోహద పడనున్నాయి.లక్ష్యంగా పెట్టుకున్నాం. గూగుల్ సంస్థ రాష్ట్ర భాగస్వామ్యంతో పురోగమిస్తున్నందున గూగుల్ గ్లోబల్ మరియు స్థానిక బృందం క్రమం తప్పకుండా నిమగ్నమవ్వడం కొనసాగించనున్నాయి.దీని కోసం రెండు వైపుల వ్యూహాత్మక సహకార అవగాహన ఒప్పందంపై కూడా సంతకం చేశాయి.ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ ఇటీవల తన అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ లీడర్‌షిప్‌తో తన సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. అక్కడ గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడానికి ఆసక్తుకు చెందిన పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించే అవకాశం కూడా లభించిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.కొత్త ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల అభిప్రాయాల్లో గణనీయమైన మార్పును సాధించింది.కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే రాష్ట్రం ఇప్పటికే రిలయన్స్ ఇండస్ట్రీస్,టాటా గ్రూప్,ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ స్టీల్ మరియు భారత ఫోర్జ్ వంటి గ్లోబల్ ఇండియన్ మేజర్‌ల నుండి పెద్ద ఎత్తున పెట్టుబడుల ప్రతిపాదనలను ఆకర్షించింది. ఈ పరిణామాలు కేవలం ఆంధ్రప్రదేశ్ పరిమితం కాకుండా యావత్ దేశానికి ఐటి రంగం అభివృద్ధికి ఒక గ్లోబ్ ఇంజిన్‌గా దృఢంగా నిలబెట్టబోతున్నాయి. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో విహంగాలు

>> న్నారు. పులికాట్ సరస్సులో సంవత్సరం నీరు చేరడం వలన విహంగాల విన్యాసాలు ఎక్కువగా పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ సమృద్ధి రామదిలుకలు అని పిలిచే ఫ్లెమింగోలు గుంపులు గుంపులుగా విహరిస్తున్నాయి. వీటిని తిలకించేందుకు పర్యాటకులకు ఉత్సాహపడుతున్నారు. అయితే స్థానిక వన్యమృగ సంరక్షణవారు విదేశీ విహంగాలపై తగిన ప్రచారం చేయలేకపోతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు కూడా క్రమబద్ధీకరించలేక పర్యాటకులకు ఏ విధమైన సహకారం అందించడం లేదని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఫ్లెమింగో ఫెస్టివల్ ఘనంగా నిర్వహించి దూరప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి విహరించి పర్యాటకులకు వినోదం కలిగించే విహంగాలపై ప్రచారం విస్తృతం చేయాలని భావిస్తున్నారు. ఆ మేరకు ఈసారి ఫలితం ఉంటుందని స్థానికులు కూడా గట్టిగా నమ్ముతున్నారు.

## ప్రపంచస్థాయి వసతులతో
# ఎపి మారిటైమ్ పాలసీ
## ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఇక్కడే
## 2024-29 మారిటైమ్ పాలసీ విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మారిటైమ్ పాలసీ2024-29ని ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో పోర్టు ఆధారిత అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులు, షిప్ బిల్డింగ్ క్లస్టర్లు, లాజిస్టిక్స్, ఇతర మారిటైమ్ సేవలు అందించేలా నూతన పాలసీని రూపొందించారు. ఏపీ మారిటైమ్ విజన్‌ను ఆవిష్కరించుకునేలా పాలసీ భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేలా ప్రభుత్వం కొత్త విధానం రూపొందించింది. సుదీర్ఘమైన తీరప్రాంతం, వ్యూహాత్మకంగా అనువైన ప్రాంతాన్ని పోర్టులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి వినియోగించేలా విధాన రూపకల్పన చేసింది. 2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టింది.

**పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కొత్త విధానం:**

ప్రపంచ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలు కల్పించేలా విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలను పెంపొందించేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. పోర్టుల పరిధిలోని ప్రాంతాలను పారిశ్రామిక, లాజిస్టిక్ క్లస్టర్లుగా అభివృద్ధి చేయటంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో పెట్టుబడులను ఆకర్షించటం లక్ష్యంగా కొత్త విధానం ఉండనుంది. షిప్ యార్డులు, షిప్ బిల్డింగ్, మరమ్మతులు చేపట్టేలా కార్యాచరణతో పాటు అనుబంధ మారిటైమ్ సేవలు అందించేలా కొత్త విధానం ఉండనుంది.

ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండేలా: ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండేలా విధాన సామర్థ్యం పెంపు లక్ష్యంగా కొత్త మారిటైమ్ పాలసీ రూపొందించింది. 2047 నాటికి దేశంలోని పోర్టుల్లో నిర్వహిస్తున్న మొత్తం కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ చేపట్టింది. నౌకల టర్న్ అరౌండ్ సమయాన్ని 15 గంటల కంటే తక్కువకు తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. పోర్టు సంబంధిత వ్యవహారాల్లో 5 వేల మంది నిపుణులను 2028 సంవత్సరం నాటికల్లా తయారు చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. మారిటైమ్ పాలసీ అమలుకు ఏపీ మారిటైమ్ బోర్డును నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ ఉత్తర్వులు ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ జారీ చేశారు.

## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి జైపూర్ నుంచి ఢిల్లీకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు11:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైపూర్ పర్యటన ముగించుకున్నారు. తన బంధువులకు సంబంధించిన శుభకార్యం ఉండటంతో తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం జైపూర్‌కు వెళ్లారు. శుభకార్యం అనంతరం బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. కాగా, రెండు రోజుల పాటు సీఎం ఢిల్లీలో పర్యటించనున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉంటారు. దీంతో పలువురు మంత్రులను కలిసేందుకు అపాయిమెంట్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయా శాఖల నుంచి వివిధ పథకాలు, గ్రాంట్ల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల చేయాలని కేంద్రమంత్రులకు విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది.

**THE GOVERNMENT OF BODOLAND**

Results of 11/12/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 604609
2nd Prize Rs.7000/- 15899
3rd Prize Rs.3500/-
01687 11885 32621 50279 50909
62363 64806 82774 83060 87776
4th Prize Rs.200/-
0360 1699 2010 3994 5994
7389 7885 8177 8662 8821
5th Prize Rs.100/-
0366 1423 2453 2591 3214
3790 4233 7813 8062 8831
6th Prize Rs.50/-
0067 2076 3441 5405 6901 8537
0122 2331 3463 5416 6922 8559
0467 2334 3507 5531 7225 8731
0514 2360 3911 5548 7351 9127
0521 2406 3971 5564 7641 9142
0562 2421 4030 5608 7647 9200
0675 2515 4093 5681 7683 9330
0738 2562 4341 5819 7721 9457
0948 2595 4545 5862 7780 9479
1041 2702 4641 6000 7876 9514
1143 2726 4796 6014 8117 9679
1313 3061 4829 6026 8265 9691
1361 3292 4973 6147 8296 9807
1394 3326 5123 6278 8343 9983
1401 3345 5128 6499 8344 9990
1710 3356 5265 6579 8459
1890 3420 5312 6877 8508

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 369847
2nd Prize Rs.7000/- 84653
3rd Prize Rs.3500/-
01735 12869 34629 38766 42097
47898 53555 60344 70428 95037
4th Prize Rs.200/-
0696 0883 1505 2578 3477
5702 6679 7093 7707 8487
5th Prize Rs.100/-
0398 1460 1510 3592 3860
4605 5836 6403 8547 9903
6th Prize Rs.50/-
0100 1556 3480 5241 6857 8746
0197 1581 3518 5419 6913 8769
0340 1703 3762 5433 6961 8831
0343 1951 3838 5605 6971 8836
0346 2011 3910 5606 7035 8858
0487 2412 3983 5698 7137 8922
0621 2513 4008 5849 7359 9027
0700 2527 4019 6111 7411 9069
0769 2595 4117 6250 7486 9148
0801 2636 4302 6290 7503 9388
0863 2690 4411 6357 7527 9554
1040 2709 4622 6368 7626 9568
1273 2807 4850 6518 7860 9592
1389 3090 4936 6723 8137 9715
1472 3131 4986 6807 8325 9742
1516 3214 5142 6812 8442
1525 3397 5157 6818 8644

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 085239
2nd Prize Rs.7000/- 13019
3rd Prize Rs.3500/-
18940 42061 44402 55219 59815
65435 74786 74816 75849 96675
4th Prize Rs.200/-
0826 1016 1173 2346 3910
4437 5484 6525 8349 8901
5th Prize Rs.100/-
0710 1541 3037 3857 4768
5826 6564 6987 9150 9901
6th Prize Rs.50/-
0060 1922 4214 5205 7095 8757
0267 1934 4282 5335 7132 8761
0377 2037 4330 5384 7508 8786
0595 2108 4390 5406 7542 9269
0763 2168 4423 5461 7565 9279
0765 2237 4555 5608 7711 9310
0867 2524 4676 5872 7779 9315
0961 2605 4683 5939 7808 9457
1018 2641 4769 6050 7837 9485
1226 3253 4773 6075 8031 9488
1228 3549 4795 6114 8064 9669
1236 3648 4879 6144 8069 9711
1668 3822 4882 6191 8286 9731
1671 3835 4902 6304 8292 9856
1719 3842 4981 6373 8656 9858
1809 4084 5107 6645 8688
1829 4097 5189 6927 8739

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 845268
2nd Prize Rs.7000/- 69623
3rd Prize Rs.3500/-
03999 08915 62843 65985 73406
74221 75687 76141 94217 94454
4th Prize Rs.200/-
0152 1287 2361 3547 6166
6321 6926 8125 8468 8983
5th Prize Rs.100/-
0240 0953 1523 1604 4749
6543 8221 9047 9255 9910
6th Prize Rs.50/-
0034 1784 2902 4791 6860 8775
0061 1799 2917 4984 7013 8791
0106 1902 2942 5149 7092 8849
0140 2033 3064 5210 7107 8902
0196 2057 3121 5249 7188 8944
0219 2157 3156 5314 7227 9086
0289 2175 3252 5450 7316 9087
0394 2243 3400 5529 7515 9115
0514 2291 3515 5711 7802 9162
0522 2301 3659 5791 7860 9464
0703 2334 3860 5855 7867 9673
0705 2461 3893 5865 7872 9825
0942 2473 3980 5890 8323 9839
1322 2484 4012 6120 8356 9956
1365 2540 4183 6415 8411 9979
1748 2646 4279 6744 8422
1779 2845 4620 6768 8479

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 273895
2nd Prize Rs.7000/- 56284
3rd Prize Rs.3500/-
03078 24576 25214 27932 38074
48686 58350 68916 72534 80540
4th Prize Rs.200/-
0268 0778 1009 1289 1656
2676 3234 5671 7948 9809
5th Prize Rs.100/-
2106 2166 2296 5101 6459
6911 7271 8866 9000 9588
6th Prize Rs.50/-
0147 1342 3052 5309 7048 8659
0160 1422 3241 5451 7211 8668
0406 1601 3446 5510 7246 8769
0438 1605 3555 5602 7255 8911
0450 1648 3572 5612 7364 9001
0502 1795 3583 5630 7492 9090
0575 1915 3775 5867 7554 9430
0606 2033 3820 5891 7749 9475
0689 2076 4422 5976 7797 9521
0814 2403 4722 5985 7858 9541
0866 2530 4773 6012 7905 9589
0926 2594 4868 6189 8071 9605
1004 2661 5082 6241 8379 9679
1041 2777 5092 6261 8382 9860
1114 2835 5107 6370 8600 9996
1273 2839 5201 6407 8607
1298 3047 5303 6473 8653

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 923421
2nd Prize Rs.7000/- 45476
3rd Prize Rs.3500/-
09514 16765 17792 25480 44904
55838 63607 69916 80617 96753
4th Prize Rs.200/-
1133 1580 1929 2882 3246
5521 6793 7528 9011 9319
5th Prize Rs.100/-
1394 1843 3206 4450 5201
5565 5844 7874 9226 9438
6th Prize Rs.50/-
0018 1957 3526 5195 7131 8857
0087 2013 3729 5388 7152 8966
0094 2136 3895 5405 7193 9040
0353 2198 4079 5416 7206 9051
0372 2229 4084 5431 7383 9089
0544 2359 4115 5467 7537 9119
0631 2370 4284 5552 7645 9152
0835 2409 4367 5589 7698 9267
0876 2425 4384 5611 7787 9296
0883 2605 4395 5688 7914 9337
1009 2643 4434 5724 7943 9358
1149 2985 4536 5913 8213 9649
1178 3145 4568 6312 8390 9824
1360 3203 4779 6476 8399 9851
1813 3266 4818 6895 8506 9980
1830 3432 4961 6905 8559
1832 3516 4990 7014 8595

**THE GOVERNMENT OF BODOLAND**

Results of 11/12/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 186350
2nd Prize Rs.7000/- 59504
3rd Prize Rs.3500/-
04426 11864 15656 18035 20099
51751 60777 65768 76018 92321
4th Prize Rs.200/-
0446 1048 2161 2437 3463
3505 5301 8115 8458 9841
5th Prize Rs.100/-
1224 3824 4327 4869 5025
7140 7997 8681 8991 9758
6th Prize Rs.50/-
0008 1494 3346 5562 6958 8570
0059 1719 3601 5574 7059 8783
0097 1938 3883 5580 7117 8896
0132 2049 3909 5781 7126 8904
0398 2066 3984 5906 7185 9308
0443 2237 4108 5989 7446 9318
0523 2306 4111 6074 7468 9339
0525 2361 4240 6075 7622 9352
0574 2409 4612 6090 7874 9522
0686 2425 4630 6093 8020 9530
0737 2514 4722 6113 8056 9562
0911 2658 4753 6173 8098 9786
0933 2719 4824 6223 8133 9801
0995 2926 4841 6224 8256 9833
1024 2928 4972 6474 8312 9892
1145 3021 4995 6651 8479
1253 3103 5228 6878 8528

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 998592
2nd Prize Rs.7000/- 76643
3rd Prize Rs.3500/-
02428 08527 12032 24497 43332
54288 62393 74550 86832 95464
4th Prize Rs.200/-
0556 2210 2971 3790 3940
4787 6004 7829 9094 9561
5th Prize Rs.100/-
1259 3732 5147 6105 6251
7314 7703 8119 8301 8658
6th Prize Rs.50/-
0019 1315 2615 4590 7471 8758
0024 1388 2637 4958 7476 8844
0108 1461 2797 5021 7507 8939
0157 1536 2818 5390 7557 8940
0292 1538 3110 5439 7571 8999
0295 1579 3393 5691 7578 9136
0368 1582 3408 5703 7665 9493
0409 1605 3412 5735 7775 9518
0615 1673 3463 6053 7808 9546
0731 1882 3571 6075 7868 9621
0840 1939 3590 6620 7950 9661
0986 1959 3728 6737 8142 9772
1066 1971 3806 6812 8365 9878
1149 2069 3903 7072 8555 9926
1152 2192 4098 7084 8582 9946
1176 2370 4389 7197 8616
1280 2468 4585 7242 8639

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 622156
2nd Prize Rs.7000/- 57335
3rd Prize Rs.3500/-
04016 07090 12006 17721 55390
72740 74277 76078 79479 90794
4th Prize Rs.200/-
1203 3268 5126 5377 6260
6668 7548 7884 8015 8813
5th Prize Rs.100/-
1153 3147 4707 4797 5274
5646 7059 7544 9157 9851
6th Prize Rs.50/-
0315 1968 3942 5590 7177 8808
0460 2165 4114 5605 7213 8896
0657 2359 4262 5629 7259 9056
0688 2362 4387 5686 7273 9122
0754 2387 4449 5829 7351 9291
0844 2569 4458 5958 7498 9391
0951 2579 4471 5979 7753 9396
1018 2602 4475 6039 7819 9424
1031 2835 4550 6132 7962 9445
1132 2911 4675 6466 7987 9467
1288 3220 4733 6497 8065 9632
1399 3385 5061 6698 8116 9703
1417 3501 5067 6796 8137 9704
1615 3566 5176 6911 8258 9824
1703 3599 5460 6920 8421 9850
1776 3669 5509 7054 8542
1821 3673 5576 7070 8758

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 432181
2nd Prize Rs.7000/- 42217
3rd Prize Rs.3500/-
11287 17350 23212 39322 50472
55639 59065 66282 82791 90521
4th Prize Rs.200/-
0187 1298 2657 4940 5126
5281 7196 7721 8598 9464
5th Prize Rs.100/-
0407 0838 1837 2996 4353
6216 7113 7129 7855 9792
6th Prize Rs.50/-
0085 1596 3436 5172 6746 7628
0131 1609 3566 5252 6798 7844
0153 1727 3616 5287 6806 7861
0414 1919 3738 5427 6814 8079
0457 1927 3790 5451 6851 8200
0597 1937 3797 5465 6997 8209
0630 2066 3810 5588 7132 8434
0685 2095 3863 5861 7271 8435
0791 2161 3883 5973 7284 8632
0915 2443 4218 6131 7337 8715
0935 2450 4258 6144 7376 8796
1009 2521 4270 6378 7405 8836
1049 2628 4311 6435 7430 9011
1068 2645 4586 6490 7450 9351
1236 2695 4675 6623 7531 9434
1326 3109 4726 6663 7601
1490 3415 5159 6704 7621

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 527436
2nd Prize Rs.7000/- 62459
3rd Prize Rs.3500/-
16559 27258 27929 38851 51153
51842 62846 73782 84496 95406
4th Prize Rs.200/-
0316 1065 1828 2518 3356
4012 4216 4865 7192 8548
5th Prize Rs.100/-
1092 3951 4694 4984 5335
6324 6504 6945 8049 8132
6th Prize Rs.50/-
0022 1789 3735 5626 7119 8609
0043 1891 3923 6010 7187 8649
0160 1921 3989 6012 7433 8852
0349 1930 4069 6105 7487 8910
0437 1945 4175 6148 7583 8976
0776 2026 4318 6195 7600 9125
0937 2105 4501 6305 7644 9357
1030 2189 4754 6351 7709 9394
1076 2347 4871 6356 7732 9396
1171 2556 5015 6426 7782 9509
1263 2648 5035 6497 7798 9534
1299 2686 5126 6518 7969 9591
1414 2924 5135 6607 8150 9801
1464 3059 5260 6640 8202 9928
1535 3095 5347 6757 8279 9937
1537 3435 5384 7027 8343
1638 3437 5574 7116 8586

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 859598
2nd Prize Rs.7000/- 72251
3rd Prize Rs.3500/-
15228 26151 26407 37401 48327
59372 61347 72790 83895 94580
4th Prize Rs.200/-
0308 0433 0912 0940 3438
6146 7424 7666 8530 9591
5th Prize Rs.100/-
0245 0999 1660 4498 4911
6120 6298 6835 7893 9491
6th Prize Rs.50/-
0054 2037 3193 5046 6794 8319
0155 2137 3487 5059 6812 8407
0328 2184 3499 5073 6851 8411
0330 2190 3585 5213 6926 8497
0404 2276 3810 5535 7218 8510
0624 2328 3869 5541 7298 8519
0756 2366 3886 5603 7402 8663
0909 2463 4016 5847 7518 8801
1286 2514 4181 5870 7649 8840
1321 2559 4213 6153 7679 9330
1335 2647 4347 6255 7700 9331
1395 2887 4358 6290 7732 9424
1396 2913 4515 6399 7918 9549
1457 3037 4536 6498 7969 9956
1789 3084 4682 6654 8002 9967
1958 3087 4775 6721 8202
1988 3105 4793 6762 8272

# జనం తిరగబడతారు..

>> పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం పాలసీలు చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంటే... దానిని అంతే సక్రమంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థగా కలెక్టర్లపైన ఉంటుంది. అప్పుడే ప్రజలకు మంచి పాలన, సుస్థిరమైన అభివృద్ధి సమపాళ్లలో అందుతుంది. గత ఐదేళ్లుగా ఈ పద్ధతి పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా సాగిన అప్పటి పాలనను కలిసికట్టుగా ఎదుర్కోవాలనే గత ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లి వారి ఆశీర్వాదం పొందాం. గత ప్రభుత్వ హయాంలో మేము ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొనే ముందుకు వెళ్లాం. అప్పటి పాలకులు చట్టాలు, నిబంధనలు పట్టించుకోలేదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పవన్ కల్యాణ్ అన్నారు.చంద్రబాబు నాయకత్వంలో ఎపి అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు, రాష్ట్రానికి గూగుల్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. మూలాలనే పెకలించేసింది. భారీగా అవకతవకలకు పాల్పడింది ప్రజలు మనపై బృహత్తర బాధ్యత పెట్టారు. మేము పాలసీలు మాత్రమే తీసుకురాగలం. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సింది ఐఎఎస్ లే.గత ప్రభుత్వంలో రెవెన్యూ సిబ్బందితో సినిమా టికెట్లు విక్రయం మొదలు.. ఎన్నో పనులు చేయించారు. ఇంతమంది ఐఎఎస్‌లు ఉండీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పులు తెచ్చింది. నేడు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. ఇంతటి సంక్షోభంలోనూ సమర్థ పాలన అందించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమైంది. రాళ్లు, రప్పలున్న ప్రదేశంలో చంద్రబాబు సైబరాబాద్ లాంటి నగరాన్ని సృష్టించారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం మన అదృష్టం మీ అందరి సహకారంతో ప్రజా పాలన అందించాలని మేము కోరుకుంటున్నాం.కాకినాడ పోర్టు నుంచి మూడు చెక్ పోస్టులు పెట్టినా బియ్యం అక్రమ రవాణ ఆగడం లేదు సముద్ర మార్గం ద్వారా పాకిస్తాన్ నుండి వచ్చిన ఉగ్రవాదుల వలన 300 మంది ప్రాణాలు పోయాయి. మంత్రి మనోహర్ తనిఖీలకు వెళితే సహకరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా? పాలన అంటే ఎపిలో లాగా ఉండాలని దేశమంతా అనుకోవాలి. అందుకు ఐఎఎస్‌లే బాధ్యత తీసుకోవాలి.స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాదించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఈ రెండో సమావేశం ఎంతగానో దోహదపడనుంది. గతంలో జరిగిన తొలి కలెక్టర్ల సమావేశంలో ఎన్నో క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దిశానిర్ధేశం చేయడంతో పాటు మంచి సూచనలు, సలహాలు, ఆదేశాలను జారీచేశారు. అదే విధంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించేందుకు, ఉచిత ఇసుక పంపిణీకి, 15 శాతం జిఎస్డిపి లక్ష్య సాధనకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు, వృత్తి నైపుణ్యం పెంపు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రక్రియను వేగవతం చేసేందుకు, గవర్నెన్సులో డ్రోన్స్ ఆధారిత అప్లికేషన్ల వినియోగాన్ని పెంచేందుకు, జీరో పవర్ కట్స్ విధానం అమలు, ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చడం, బాల్య వివాహాల నియంత్రణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అయితే ఈ సమావేశంలో గత ఆరు మాసాల్లో జరిగిన అభివృది, గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై చర్చిండం జరుగుతుంది.వీటితో పాటు స్వర్ణాంధ్ర పది మార్గదర్శకాలు, ప్రజా సమస్యల పరిష్కార ప్రగతి, రియల్ టైమ్ గవర్నెన్సు, వాట్సఆప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, 4 పీ - పబ్లిక్, పీపుల్, ప్రైవేట్, పార్టిసిపేషన్, గుంతలు రహిత రహదారులు తదితర అంశాలతో పలు శాఖలకు చెందిన పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.ప్రభుత్వం ఈ మద్య కాలంలో రూపొందించిన పలు పాలసీలపై జిల్లా కలెక్టర్లు సమగ్రమైన అవగాహన ఏర్పర్చుకుని, వాటిని విజయవంతంగా అమలు చేసే అంశంపై దృష్టి సారించాలి.అమరావతి అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు పున: ప్రారంభం తదితర అంశాలపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలి ప్రజల నుండి పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయి, వాటిలో చాల పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. కాబట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. రెవిన్యూ,పోలీస్,పంచాయితీ రాజ్, మున్సిపాలిటీ తదితర శాఖలు సర్వీసు డెలివరీ విధానాన్ని జిల్లా యంత్రాగం ఎంతో మెరుగు పర్చాల్సి ఉందని సూచించారు.

గతంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ అధికారులంటే దేశం మొత్తానికి ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేవారని, ఇటీవల ఢిల్లీ పర్యటనలో కూడా కొందరు పెద్దలు చెప్పడం నాకు గుర్తు ఉంది. గత ఐదేళ్లలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సివిల్ సర్వీస్ అధికారులు ఎలా ఉండకూడదో ఆంధ్ర అధికారులను చూపిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోండి. మీరు ప్రజలకు మంచి చేస్తే మా నుంచి పూర్తి సహకారం ఉంటుంది. మీ ఆలోచనలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేవి అయితే మేము వాటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మీ పర్యవేక్షణలోనే తీసుకుంటాం.

ఒకప్పుడు సైబరాబాద్ ప్రాంతం రాళ్లరప్పలుగా ఉండేది. ఆ రాళ్లరప్పల్లోనే భవిష్యత్తును చూపిన గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఆయన నాయకత్వంలో, మార్గదర్శకంలో మనమంతా పనిచేయడం అదృష్టంగా భావించాలి. రాష్ట్ర భవిష్యత్తు మీద ఆయనకున్న విజన్ అద్భుతం. దానికి అనుగుణంగా మనం ముందుకు వెళ్తే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి ఆంధ్రగా మారుతుంది. మీ చేతిలో అతి పెద్ద జిల్లా వ్యవస్థలున్నాయి. వాటిని ప్రజల కోసం, పాలసీలను వారికి అందించడం కోసం బలంగా పని చేయించే బాధ్యత మీ మీద ఉంది. దాన్ని పటిష్టంగా అమలు చేసేలా చూడండి. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం. సరికొత్త ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు సమష్టిగా ముందడుగు వేద్దాం" అన్నారు.

## అంతరిక్ష కేంద్రం

>>నుందని అన్నారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఉపగ్రహ ప్రయోగాల్లో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని జితేంద్రసింగ్ తెలిపారు. ఇప్పటివరకూ భారత్ శ్రీహరికోటనుంచి 432 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించిందని వాటిలో 397ఉపగ్రహాలను గత పదేళ్లకాలంలోనేప్రయోగించామని అన్నారు.

**వారం - వర్జ్యం**

తేది : 12-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.10.27
అశ్వని ఉ.9.52
వర్జ్యం : సా.6.39-8.07
దు.ఉ.10.18-11.02,
2) మ.2.44-3.28
రాహుకాలం - మ.1.30-3.00

**వార్తాఫలం**

మేషం: సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు మెలకువలు అవసరం. నైతిక బాధ్యతలను విస్మరించారు.

వృషభం:ఎక్కడా విమర్శలకు తానివ్వరు. అంతర్లీనమైన వేదాంతధోరణిని కలిగి ఉంటారు.

మిథునం: వైజ్ఞానిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. క్రయ విక్రయాలలో లాభాలు.

కర్కాటకం:వృత్తిపరంగా తెలియని విషయాలను తెలుసుకుంటారు. వస్తువులు కొనుగోలు.

సింహం:నిరాడంబరతకు ప్రాముఖ్యత మిస్తారు. ఒక మంచి పనికి గాను విరాళాలను ఇస్తారు.

కన్య : పిల్లలకు కూడా సనాతన సాంప్రదాయకమైన ఇష్టతను చేకూర్చడానికి గాను ప్రయత్నిస్తారు.

తుల : ఉద్యోగ వ్యాపారాలు అనుకూలమైన బాటలు ఉంటాయి. ఆధ్యాత్మికత పట్ల శ్రద్ధ కనబరుస్తారు.

వృశ్చికం: చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి.

ధనుస్సు: నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు.

మకరం:పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. పారిశ్రామిక రంగాల వారికి లాభదాయకంగా ఉంటుంది.

కుంభం: వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఒడిదుడుకులు తప్పవు. సరికొత్త నిర్ణయాలు తీసుకుంటారు.

మీనం : అమలుపరచడానికి కావలసిన సహచర సిబ్బందిని సమకూర్చుకుంటారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-12Pg3exHMNWJQEPKT.qxd:12-12Pg3exHMNWJQEPKT.qxd 01/01/01 9:11 AM Page 1





కలెక్టర్ల సదస్సులో అధికారుల ప్రజెంటేషన్‌పై మాట్లాడుతున్న చంద్రబాబు

# ప్రజా ప్రతినిధులు తెచ్చిన సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి

- ఆర్థికేతర సమస్యలన్నీ పరిష్కారమవ్వాలి, అందులో రాజీలేదు
- వచ్చే కలెక్టర్ల సదస్సులో జీరో పెండెన్సీ ఉండాలి
- మనం చేయడానికి వీలు లేని సమస్య గురించి ప్రజలకు వివరించి చెప్పాలి

సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిది** :జూన్ నుంచి నవంబరు వరకు 1.69 లక్షల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సూచించారు.గ్రీవెన్స్ పరిధిలో వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలన చేయడం అవసర మన్నారు.అందులో 1.39 లక్షలు పరిష్కరించామని చెప్పిన అధికారులపరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి సమస్యా పరిష్కారం అవ్వాల్సిందేనన్నారు.ఆర్థికేతర సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలని, ఇందులో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) పై కలెక్టర్ల సదస్సులో అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్ పై ముఖ్యమంత్రి స్పందిస్తూ అధికారులు, కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మనం సమస్యలు పరిష్కరిస్తున్నప్పటికీ ప్రజా సంతృప్తి రాకపోతే మనం చేస్తున్న పనికి ప్రజల అంచనాలకు మధ్య ఎక్కడో తేడా ఉందని, దాన్ని అంచనా వేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్థికేతర సమస్యలు వందశాతం పూర్తి చేయాలని తెలిపారు. దీనిపైన తాను చాలా సీరియెస్ గా ఉన్నానని చెప్పారు. జిల్లా కలెక్టర్లు కూడా సమస్యల పరిష్కారం ఎలా అవుతున్నాయనే దానిపై ర్యాండమ్ గా ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. కొన్ని సమస్యలను కొంతమంది మళ్లీ మళ్లీ తీసుకొచ్చి వాటికోసం కార్యాలయాల వెంట తిరుగుతుంటారని అలాంటి వాటిని గుర్తించి మనం వాటిని వరిష్కరించగలవూ, పరిష్కరించలేమా అనేది చూసి, ఒక వేళ పరిష్కరించలేకపోతే ఆ విషయం ఆ పౌరుడికి స్పష్టంగా తెలియ జేయాలన్నారు. కోర్టు కేసులు కొన్ని ఇతరత్ర కారణాల వల్ల కొన్ని సమస్యలను మనం పరిష్కరించలేమని, అలాంటి వాటిని కూడా మానవీయ కోణంలో పరిశీలించి దాన్ని పరిష్కరించడానికి సాధ్యమైనంత వరకు ప్రయత్నించాలని, ఒకవేళ అప్పటికీ ఆ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాకపోతే ఆ విషయం ఆ ఫిర్యాదుదారుడికి తెలియజెప్పాలి. అలాగే పోర్టల్ లో కూడా ఆ విషయం తెలియజేసి పారదర్శకంగా ఉండాలన్నారు. కోర్టు కేసుల్లో పేదవాడు బలవంతుడితో పోరాడలేకపోతున్నారు. న్యాయం పేదవాడి వైపు ఉందని మనకు అనిపిస్తే అలాంటి వారికి అవసరమైతే న్యాయ సహాయం అందించే వీలుందేమో పరిశీలించాలని, మానవీయ కోణంలో సమస్యలను చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో క్వాలిటేటివ్ డిస్పోజల్ చాలా ముఖ్య మన్నారు. తమది పొలిటికల్ గవర్నెన్స్ అని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నో ఆకాంక్షలు, ఆశలతో తమను గెలిపించారని, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు తీసుకొచ్చినప్పుడు వారిని గౌరవించి, వారు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధుల పట్ల ఆకాంక్షలు ఎక్కువగా ఉంటాయని, వారి వద్దకు సమస్య తీసుకొచ్చినప్పుడు వాటిని అధికారులు పరిష్కరించకపోతే ఎలా అన్నారు. చట్టం పరిధిలో, నిబంధనలకు లోబడి సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ఆరు నెలల్లో ప్రజల నుంచి 1,69,200 అర్జీలు స్వీకరించామని సాధారణ పరిపాలన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు.

# సైబర్ నేరాలపై 6 నెలల్లో 25 వేల ఫిర్యాదులు

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గత ఆరు నెలల వ్యవదిలో సైబర్ నేరాలకు సంబంధించి ఫోన్ కాల్స్ ద్వారా 25 వేల ఫిర్యాదులు అందాయి.సచివాలయంలో జరుగుతున్న లెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతిభద్రతలపై పోలీసుశాఖ నివేదికను అందించినట్లు సమాచారం,ఈ నివేదికను అనుసరించి ఆయా నేరాల్లో బాధితులు రూ.293 కోట్లు నష్టపోయారు. అందులో రే.44 కోట్లు నేరగాళ్ల పరం కాకుండా పోలీసులు స్తంభింపజేయగలిగారు. మరో రూ.3.50 కోట్లు నేరగాళ్ల నుంచి రాబట్టగలిగారు. రాష్ట్రంలో దోపిడీలు ,దొంగతనాలు చోరీల్లో గత 6 నెలలో బాధితులు రూ.79.5 కోట్లు కోల్పోగా సైబర్ నేరాల బారిన పడి అంతకంటే ఎక్కువ మొత్తమే పోగొట్టుకున్నారు ఇలా సవాల్‌గా మారిన సైబర్ నేరాలను ఎదుర్కొనే కార్యాచరణపై పోలీసు శాఖ నివేదికసిద్ధం చేసింది. s సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టిన వారిపై ఇటీవల కాలంలో 572 కేసులు నమోదు చేశారు. 210 మందిని అరెస్టు చేశారు. 175 మంది నిందితులకు నోటీసులిచ్చారు. 315 మంది హ్యాండలర్స్‌ను గుర్తించారు. 151 మందిపై సైబర్ బుల్లీషీట్లు తెరిచారు. దీని వెనక వ్యవస్థీకృత నెట్‌వర్క్ ఉన్నట్లు గుర్తించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో మహిళలపై నేరాలు 10.76 శాతం, చిన్నారులపై నేరాలు 0.76 శాతం తగ్గాయి. ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 10.56 శాతం రోడ్డు ప్రమాద మరణాలు 4.5 శాతం తగ్గాయి. అదృశ్యమైన వారిలో 4988 మంది బాలికల ఆచూకీ కనుక్కొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గంజాయిని కట్టడి చేసేందుకు చెక్‌పోస్టులను 4 నుంచి 9 కు పెంచారు. 627 మంది స్మగ్లర్లను అరెస్టు చేశారు. 15 అంతర్ రాష్ట్ర, 17 అంతర్ జిల్లాల గ్యాంగ్‌లను పట్టుకున్నారు. 247 మంది ఎన్‌డీపీఎస్ సస్పెక్ట్ షీట్లు తెరిచారు.

# సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులతో భారత్‌కు ప్రపంచ దేశాల్లో గుర్తింపు

## వర్చువల్ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో బుధవారం ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 గ్రాండ "పినాలే ఆనందోత్సాహాలతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశాలకు ముఖ్య అతిధిగా తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్‌డాక్టర్ రేణు దీక్షిత హాజరయ్యారు.ఈ సమావేశానికి సంబంధించి భారత ప్రధాని నరేంద్రమోదీ,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధరేంద్రప్రధాన్‌జీలు వర్చువల్ సమావేశం ద్వారా తమ సందేశాలను అందించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 విద్య,సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటే విధంగా ఉందని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తిరుపతి ఐఐటిలో బుధవారం ప్రారంభమైన 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 ప్రారంభోత్సవ ఉపన్యాసంలో ప్రధాని మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి భారత ప్రభుత్వం సిద్దంగా ఉందని పేర్కొన్నారు. ఆయన 51 నోడల్ కేంద్రాలనుద్దేశించి వర్చువల్ ప్రసంగాన్ని, సందేశాన్ని అందించారు. మధ్యాహ్నం సెషన్‌లో ఈవెంట్ ప్రాధాన్యతకు నిదర్శనంగా ప్రధాని తన ప్రసంగం ద్వారా యువతకు దిశ దేశ నిర్దేశం చేసారు. బారత ప్రభుత్వం సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు,నృజనాత్మకత,సాంకేతిక సంగమాన్ని ప్రోత్సహిస్తుందని వివరించారు. హ్యాకథాన్ పురోగమిస్తున్న కొద్ది విజేతల ప్రకటన కోసం కాకుండా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి రంగంలో దేశం దూసుకుపోవటం అభినందనీయం




గ్రాండ్‌పినాలే ప్రారంభోపన్యాసం చేస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

అన్నారు.సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో యువకులు ఉత్సాహం చూపుతున్నారని వివరించారు. భారతదేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు.

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి 15కిలోమీటర్ల దూరంలోని ఏర్పేడులో తిరుపతి ఐఐటిని ఏర్పాటు చేయటానికి కేంద్రం చొరవ చూపటం ఓ ఎత్తు అయితే నేడు ఆ విద్యాసంస్థ ప్రగతి దేశానికే తలమానికమని కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌జీ వర్చువల్ సమావేశంలో అభిప్రాయపడ్డారు.

2024 స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభం ఉపన్యాసం అందించారు.విద్యాశాఖ గుర్తించిన 51నోడల్ కేంద్రాల్లో పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలోని తిరుపతి ఐఐటికి స్థానం లభించడం గర్వకారణం అన్నారు.

ఇక్కడ 36 గంటల కోడింగ్ మారథాన్ నిర్వహించటం అభినందనీయం.

### సిక్కు కుటుంబం ఫిర్యాదు, స్పందించిన మంత్రి లోకేశ్

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** భూ అక్రమాలపై ఎక్స్‌లో సిక్కు కుటుంబం మంత్రి నారా లోకేశ్ ఫిర్యాదు చేసింది. శ్రీకాకుళం జిల్లా కంచిలి పరిధిలోని తమ పూర్వీకుల భూమి కబ్జాకు గురైందని హర్జీవ్‌సింగ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిపై మంత్రి నారాలోకేశ్ స్పందించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



# గూగుల్ సెర్చ్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ దూకుడు

## గూగుల్ సెర్చ్ 2024 ప్రభావిత వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** గూగుల్ సెర్చ్ 2024లో అత్యంత ప్రభావిత వ్యక్తుల్లో ఒకరిగా జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు గుర్తింపు లభించింది. గూగుల్ 2024లో దేశవ్యాప్తంగా ఎక్కువమంది వెతికిన పేర్లు, వివిధ అంశాలకు సంబంధించిన జాబితా తాజాగా విడుదలైంది. ఈ జాబితాలో 2024లో మన దేశంలో ఎక్కువ మంది భారతీయులు వెతికిన పేర్లలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పేరు సైతం ఉంది. మొత్తంగా 2024 గూగుల్ సెర్చ్ ట్రెండ్ లో టాప్ లో నిలిచిన వ్యక్తుల సహా వివిధ అంశాలకు సంబంధించి గూగుల్ విడుదల చేసింది. దక్షిణాది రాష్ట్రాల నుంచి పవన్ కళ్యాణ్ పేరు ఒక్కటి మాత్రమే ఉంది. పవన్ కళ్యాణ్ గూగుల్ సెర్చ్ ట్రెండ్స్‌లో 5వ స్థానంలో నిలిచారు. ఏపీలో జరిగిన ఎన్నికలు, ఆ తర్వాత ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం, ప్రధాని మోడీ ప్రశంసలతో పాటు పవన్ లేవనెత్తిన అంశాలు ఆయనని అంతా సెర్చ్ చేసేలా చేశాయి. మరోవైపు ఆయన నటిస్తోన్న "ఓజీ" సినిమా కూడా యాడ్ అవడంతో.. అటు రాజకీయ జీవితం, ఇటు సినిమా జీవితం ఆయనకు మరింతగా ప్రజా ఆసక్తిని తెచ్చి పెట్టి.. 2024లో అత్యధికంగా గూగుల్ చేసిన భారతీయ వ్యక్తుల జాబితాలో 5వ స్థానంలో నిలబెట్టింది.

# వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం

## - వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం పెంచుతున్నట్లు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్... కౌలు రైతులకు మరింత మంచి చేకూర్చేలా, అందరి సలహాలు, సూచనలు స్వీకరించి నూతన కౌలు రైతు చట్టం అమలు చేస్తా మన్నారు. గత కలెక్టర్ల సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలు, ముఖ్య మంత్రి చేసిన సమీక్షలు, రాష్ట్రంలో వ్యవసాయ రంగం పరిస్థితి అనే అంశాలను వివరించడం జరిగిందన్నారు.పంట ఉత్పాదకత మరియు ఉత్పత్తిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడంతో 15 వృద్ధి రేటును సాధించడం జరిగింది ఏపీసీఎన్ఎఫ్, ఐఐఎస్ఎస్, ఐసీఏఆర్, భోపాల్ ద్వారా విశ్లేషణ కోసం నవంబర్ 4వ తేదీన ఆల్ఫా ఎంఐఆర్ స్పెక్ట్రోఫోటోమీటర్ కేవీకే, ఎల్ఏఎం వద్ద ప్రారంభించబడింది పీఎంఎఫ్‌బీవై కింద కేంద్ర ప్రభుత్వం అందించే బీమాపై రైతులకు అవగాహన.. పీఎంఎఫ్‌బీవై కింద 2024-25 బడ్జెట్‌లో రూ.1,023 కోట్లు కేటాయించడం జరిగింది.పురుగు మందులు బయో ఇనాక్యులేట్‌లను పిచికారీ చేయడానికి డ్రోన్‌ల విస్తృత వినియోగం జరుగుతుం దన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పిలుస్తోంది కార్యక్రమం ద్వారా 28,754 గ్రామాల్లో పర్యటించి 9.44 లక్షల మంది రైతులతో ఇంటరాక్ట్ అవడం జరిగింది.రెంపొలం డు విడతల్లో 1.85 లక్షల మంది రైతులకు రూ.284.56 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ కింద విడుదల చేయడం జరిగింది. 5072 క్వీ విత్తనాలను 1.97 లక్షల మందికి 80 శాతం సబ్సిడీతో అందించడం జరిగింది. 9.10 లక్షల సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయడం ద్వారా 2024 25 సంవత్సరానికి గాను కౌలు రైతులు రూ.2848.77 కోట్లు పొందేందుకు అర్హులయ్యారు.. గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, వైజాగ్, అమలాపురంలో ప్రాంతీయ స్థాయి సమావేశాలు నిర్వహించగా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్ల సదస్సులో సమాచారశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా పవర్ పాయింట్ ప్రజెంటేషన్



హిమాన్షు శుక్లా

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** కలెక్టర్ల సదస్సులో సమాచార శాఖ (ఐ అండ్ పీ ఆర్) సంచాలకులు హిమాన్షు శుక్లా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఇతరంశాలను వివరించారు. ప్రజలకు సంబంధించిన అంశాల్లో అప్రమత్తంగా ఉండాలి. ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వాటిపై సకాలంలో స్పందించి పరిష్కారం దిశగా కలెక్టర్లు, అధికారుల చర్యలు ఉండాలి. పేదలకు సకాలంలో పెన్షన్, రేషన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే పేదలకు అవి ఎంతో అవసరమైనవి. వాటి పంపిణీ జరగకపోతే ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారు. మనది వ్యవసాయాధారిత రాష్ట్రం. జీడీపీలో వ్యవసాయ వాటా మరింత పెరగాలి. రైతులకు ఎరువులు సకాలంలో అందాలి. లేకపోతే అతని జీవితమే తలకిందులవుతుంది. మన జీవితాల్లో మొబైల్ అత్యంత ప్రధానమైపోయింది. వాట్సాప్ ను మనం విరివిగా వాడతాం. కానీ దాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా ఉపయోగించాలో కూడా తెలుసుకోవాలిఆర్టీసీ బస్సు ఆలస్యంగా వస్తే ప్రజలు ప్రభుత్వాన్ని తిట్టుకుంటారు. అది చెడ్డపేరు తెస్తుంది ఇలా ప్రజలపై ప్రభుత్వ పనితీరు ప్రభావితం చేసే 10 అంశాలను గుర్తించాం. ఈ అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్లందరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. వీటి పరిష్కారంలో ప్రభుత్వానికి ఒక్కోసారి మంచిపేరు రావచ్చు చెడ్డపేరూ రావొచ్చు. గమనిస్తూ అధికారులు తదుపరి కార్యాచరణతో ముందుకెళ్లాలి.ఆయా జిల్లాలో ప్రజా సమస్యలపైన అన్ని మాధ్యమాల్లో వచ్చే సమాచారం మొత్తం కలెక్టర్లు సులభంగా వీక్షించగలిగే సదుపాయం కల్పిస్తాం. దీనిద్వారా అనాలసిస్ కూడా చేస్తాం. ప్రభుత్వం, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తాం 48 గంటల్లో ధాన్యం డబ్బులు జమపై రైతుల సంతృప్తి: ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ కావడం పట్ల రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది 94.16 శాతం మంది రైతులు తమకు 48 గంటల్లోనే డబ్బులు పడ్డాయని చెప్పారు. తమ ధాన్యం నాణ్యతకు తగ్గ ధర చెల్లించినట్లు 91.6 శాతం మంది రైతులు చెప్పారు. అలాగే ఇంటికే వచ్చి పింఛను ఇస్తున్నారి 87 శాతం మంది చెప్పారు. ఏదైనా కొత్త విషయం చెబితే దాన్ని వెంటనే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా ఉండరు. తర్వాత వాళ్లు అది సాధ్యమేనని నమ్మడం ప్రారంభిస్తారుమెల్లగా ఆచరణలో పెట్టి విజయం సాధిస్తారు. తర్వాత ప్రపంచం మొత్తం ఆ విషయాన్ని ఇంతకు ముందే ఎందుకు నమ్మలేదని ఆశ్చర్యపోతుందన్నారు.

# షార్‌లో అంతరిక్ష పరిశోధన అభివృద్ధికి కృషి చేసిన మొదటి డైరెక్టర్‌కు ఘన నివాళి

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీహరికోటలో మొదటి డైరెక్టర్‌గా అంతరిక్ష పరిశోధన అభివృద్ధికి కృషి చేసిన వై.జనార్ధన్‌రావుకు అధికారులు, శాస్త్రవేత్తలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన ఇటీవల అనారోగ్యంతో 94 ఏళ్ల వయస్సులో మృతిచెందారు. శ్రీహరికోట అభివృద్ధికి వై.జె.రావు చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, సిజిఎంలు, సీనియర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని వై.జె.రావు చిత్రపటానికి పూజలు చేసి నివాళి అర్పించారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదట డైరెక్టర్‌గా పనిచేసి ఇటీవల మృతిచెందిన వై.జనార్ధన్‌రావును గుర్తు చేసుకునే విధంగా షార్‌లోపల ఉన్న ఆసుపత్రికి వై.జె.రావు మెమోరియల్ హాస్పిటల్‌గా పేరు పెట్టాలని ఉద్యోగులు ఇస్రో పెద్దలను కోరారు.



# తిరుమల సమాచారం

## శ్రీరంగనాధునికి టిటిడి పట్టువస్త్రాలు

### - భక్తితో సమర్పించిన టిటిడి ఇఒ దంపతులు



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడులోని ప్రసిద్ధి వైష్ణవ దేవాలయం శ్రీరంగంలోని రంగనాథ స్వామికి తిరుమల తిరుపతి దేవస్థానం పట్టువస్త్రాలు సమర్పించింది. ఈ పట్టువస్త్రాలను ఆనవాయితీ ప్రకారం సంప్రదాయంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు తిరుమల నుండి తీసుకెళ్ళారు. ఆలయం వద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని రంగనాథస్వామి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులకు రంగనాథ ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## త్వరలో టిటిడి ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జి

### - ఛైర్మన్ బిఆర్‌నాయుడు సంచలన నిర్ణయం



**తిరుమల,డిసెంబర్ 11 ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు... కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుండి ప్రతి రోజూ లక్షమంది భక్తులు వస్తున్నారు. ఇక్కడకు వస్తున్న భక్తుల పట్ల టిటిడి ఉద్యోగులు, సిబ్బంది పలు రకాలుగా అమర్యాదగా, దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆలయంలో లోపల వెండివాకిలి, బంగారు వాకిలి వద్ద భక్తులతో సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు నూతన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు స్వయంగా పలువురు భక్తులు ఉద్యోగుల ప్రవర్తనపై ఫిర్యాదులు చేశారు. దీంతో ఆయన ధార్మికసంస్థ, పుణ్యక్షేత్రంలో ఉద్యోగులు భక్తిభావంతో,సాటి మనిషిపట్ల గౌరవభావంతో మెలగాలని సూచిస్తున్నారు. ఇందుకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో, వసతి కల్పన విచారణ కార్యాలయాలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు1,2 క్యూలైన్లలో, కల్యాణకట్ట, ఉప ఆలయాలు పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతోబాటు తిరుపతిలోని పరిపాలన భవనంలో, స్థానిక ఆలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, అధికారులుకు వారివారి పేర్లతో ఉండే బ్యాడ్జీలు తయారుచేయాలని నిర్ణయించారు. భక్తుల పట్ల సానుకూలధోరణితో, భక్తివిశ్వాసాలతో మెలగాలని, అందుకు నేమ్‌బ్యాడ్జీలు వేసుకోవడం తప్పనిసరి అని ఛైర్మన్ నాయుడు ఫేస్‌బుక్‌ఖాతాలో ట్వీట్ చేశారు. భక్తుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే సులభంగా అలాంటి వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు దేవుని దర్శనానికి వచ్చే భక్తులు ఎంతో విశ్వాసంతో, భక్తితో తిరుమలకు వస్తున్నారని, అలాంటి వారి మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించరాదని ఛైర్మన్ సూచించారు. అంతేగాక ప్రతి ఉద్యోగి తన పేరుతో బ్యాడ్జి వేసుకుంటే బాధ్యతతో భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించే వీలుకలుగుతుందని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

## అల్పపీడనంతో తిరుమలలో మోస్తరువర్షం



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాత వార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి తిరుమలలోమోస్తరగూ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటి గాలులు వీయడంతో బుధవారం ఉదయం నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం ఉదయం గంటపాటు మోస్తరుగాకురిసింది. మధ్యాహ్నం కొద్దిసేపు తెరపిచ్చినా మళ్లీ సాయంత్రం వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరు కోవాల్సి వచ్చింది. వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# మాజీ మంత్రి పేర్నినాని సతీమణిపై కేసు

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధపై కేసు నమోదైంది. రేషన్ బియ్యం అక్రమాలపై పౌరసరఫరాల శాఖ అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసుల కేసు నమోదు చేశారు. వైకాంగ్రెస్‌పార్టీహయాంలో జయసుధ పేరిట గిడ్డంగిని పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వలో వ్యత్యాసాన్ని గుర్తించారు. 185 టన్నుల పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. వేబ్రిడ్జి సరిగా పనిచేయడం లేదంటూ తప్పించుకునేందుకు పేర్ని నాని యత్నించారు. ఈ క్రమంలో అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు పేర్ని నాని సతీమణిపై కేసు నమోదైంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
టెండరు మరియు వేలం నోటీసు
నెం.1588/2023/ఎస్1, తేది: 03.12.2024
పేరేచర్ల నగరవనం, గుంటూరు రేంజి, గుంటూరు నగరవనంలో ఉన్న 49 వాహనములను కొనదలచిన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఉత్సాహము కలవారు 19.12.2024 మ.3.00గం. టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు ఫారము పొందుటకు ఆఖరు తేది: 16.12.2024 నుండి 19.12.2024 మ.1.00గం. వరకు. ఇతర వివరాలను www.forests.ap.gov.in నందు చూడగలరు. ఫోన్ నెం. 9573927052
సం/-. డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్, గుంటూరు.
DIPR.NO. 14836/CL/ADVT/1/1/2022-23 తేది: 11.12.2024



INCRED FINANCIAL SERVICES LIMITED
(Formerly known as KKR India Financial Services Ltd.)
InCred finance
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.1203, 12వ అంతస్తు, బీ వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నం.సి-70, జి-బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్ ముంబాయి-400 051.
సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద ప్రకటన (స్థిరాస్తి/లు కొరకు) స్వాధీనతా ప్రకటన
ఇది ఇలా ఉండగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు 2002, సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క వర్తింపు అనుగుణంగా దిగువ సంతకందారులు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సంబంధిత ఋణగ్రహీత/లు సదరు నోటీస్/లు స్వీకరించిన యొక్క తేది నోటీస్(లు) యొక్క తేదీ నుండి 60 రోజులలోపుగా ప్రతి అకౌంట్‌కు పేర్కొన్న విధంగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా వారికి పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్/లు జారీ చేసారు. ఋణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా దిగువ సంతకందారుడు సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రతీ అకౌంట్‌కు ఎదురుగా పేర్కొనబడిన విధంగా క్రింద ఇందుతో వివరింపబడిన ఆస్తి(లు) స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఋణగ్రహీత/లు ప్రత్యేకంగాను, మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించునది ఏమనగా ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు జరపరాదు మరియు ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు జరిపినా ఋణ ఒప్పందం ప్రకారం ఆటుపై వడ్డీ మరియు మొత్తం సొమ్ముకు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఛార్జికి లోబడి ఉండును. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్(8) యొక్క ఏర్పాటు ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం లభ్యత విషయమై ఋణగ్రహీత యొక్క దృష్టికి తీసుకురావడమైనది.

| ఋణ ఒప్పందం నం./ఋణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకొన్న తేది & స్వాధీనం తరహా |
| --- | --- | --- |
| ఋణ ఒప్పందం నం : LNHYD31522-236103700<br>1. ఋణగ్రహీతగా SR ఏజన్సీస్ 2. సహ ఋణగ్రహీతగా ఫయజుద్దీన్ షేక్ 3. సహ-ఋణగ్రహీతగా షేక్ షంషున్నీసా 4. సహ-ఋణగ్రహీతగా షేక్ మహబూబ్ ఫర్జానా | 09.10.2024.INR. రూ.39,29,487/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల మరియు ఎనభై ఏడు మాత్రమే) 09.10.2024 నాటికి లోన్ అగ్రిమెంట్ నెం. : LNHYD31522-236103700 | 10.12.2024 & సింబాలిక్ స్వాధీనం |

తనఖా పెట్టిన ఆస్తి షెడ్యూల్: ఆంధ్రప్రదేశ్-522004, గుంటూరు జిల్లా, నల్లపాడు SRO,గుంటూరు నగరం A.T.అగ్రహారం, జెండా చెట్టువీధి, నల్లపాడు, 1021117094 ట్యాక్స్ ASST NO ప్రకారం, 117094 కొత్త ASST NO 40184 పాత ASST NO ప్రస్తుత ఇం.నం.26-40-25, పాత ఇం.నం. 26-31-31-82/16, సర్వే D.NO.113/B కలిగివున్న 130 చ.గజాలు. లేదా 108.69 చ.మీటర్లు, యొక్క విస్తీర్ణంలో ఒక RCC పై కప్పు G+2 భవనం. తూర్పు: గ్రద్దే నారాయణ ఆస్తి మరియు ఈ ఆస్తి ప్రహారీగోడ 36.0 అడుగులు. దక్షిణం: వి.సత్యనారాయణ మరియు ఇతరుల యొక్క స్థలం 32.6 అడుగులు. ఉత్తరం: మునిసిపల్ కార్పొరేషన్ రోడ్ 32.6 అడుగులు. పడమర : 6 అడుగుల వెడల్పు జాయింట్ గల్లీ బజార్ 36.0 అడుగులు.
సదరు ఋణగ్రహీతలు ముందు పేర్కొన్న విధంగా ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లింపులు చేయడంలో విఫలమైతే, సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులపై IFSL ప్రొసీడ్ కావచ్చు మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న పార్టీలు పరిణామాలు మరియు ధర మొత్తంగా రిస్క్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది.
సం/- అధీకృత అధికారి, ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరఫున.
ప్రదేశం : గుంటూరు, తేది : 12.12.2024 (గతంలో KKR ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం.. ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ

# గురుతర బాధ్యత!


సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆదిమ సమాజం ఆధునికంగా మారినప్పటికన్నా అత్యంత వేగంగా వస్తున్న మార్పులు సమాజగతిని ఏ దరికి చేరుస్తుందో తెలియని పరిస్థితి ఉంది. మానవ సంబంధాలు, కుటుంబ బాంధవ్యాల మధ్య స్థితిగతులు కూడా మారిపోతున్నాయి. పెద్దల ఎడల పిల్లలకు భయభక్తులు కూడా మారిపోతున్నాయి. వీటన్నిటికీ కారణం సోషల్‌మీడియా ప్రభావమేనన్నది జగమెరిగిన సత్యం. ప్రతి బిడ్డకు తల్లి తొలి గురువుగా ఉన్నా, రెండవ అంకంలో వచ్చే గురువులు కూడా పిల్లలను అదిలించలేని, కదిలించలేని పరిస్థితులు వచ్చేశాయి. బాధ్యతలను సక్రమంగా నెరవేర్చేందుకు వారికి సమస్యలు ఎదురవుతున్నాయి. పిల్లల అనాలోచిత చర్యలకు, అమానుష ఆలోచనలకు పేరెంట్స్ అలసత్వమే కారణమా!? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కొత్తగా అలవాటైన సోషల్ మీడియా ప్రభావం వలన వారిలో ఆలోచనా ధోరణి విధానం మారింది. వాట్సాప్‌ల యావలో పడిఎవరినీ లక్ష్యపెట్టడం లేదనేది జగమెరిగినసత్యం. ఇలాంటి తమ తల్లిదండ్రులు, పిల్లలు, టీచర్లు ఈ ముగ్గురు కలిసినా పిల్లల్లో వైవిధ్యమైన మార్పును కంట్రోల్ చేయలేమనే ఆలోచనలోకి వచ్చారు. కొన్ని సమావేశాలు దుష్ప్రవర్తన పాలవుతున్న పిల్లల మీద కన్నా పేరెంట్స్ పట్టించుకోని పరిస్థితుల మీదనే ప్రత్యేకించి దోహదపడతాయని అనిపిస్తుంది. ఈ మధ్య అన్నమయ్య జిల్లా రాయచోటి జడ్పీ హైస్కూల్లో ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు తమను మందలించాడనే సాకుతో టీచర్‌పై దాడి చేసి గాయపరచిన సంఘటన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆలోచనలోకి వచ్చింది. తరగతి గదిలో కుప్పకూలిన ఆ ఉపాధ్యాయుడు ఆసుపత్రిలో మరణించాడు. ఈ దోషం ఎవరిది!? అల్లరిచేస్తున్న విద్యార్థులను మందలించే అవకాశం లేకపోతే అసలీ ఉపాధ్యాయులు పాఠం ఎవరికి చెప్పాలి? అనే నిస్పృహ చాలామందిలోకలిగింది. ఎన్నో నిరసనలు వ్యక్తమయ్యాయి. పసివాళ్లైనా వాళ్ళను అరెస్టు చేసి కేసులు పెట్టాలని డిమాండ్‌లు కూడా వచ్చాయి. చిన్న వయసులో నేరాలు కేసులంటే వారి భవిష్యత్ మీద ముద్ర పడిపోతుంది. వారి బతుకంతా చిందరవందర అవుతుందనేది నిర్వివాదాంశం. అలా అని వదిలేస్తే అరాచకధోరణి ప్రబలుతుంది. శాసనచట్టాల్లో కూడా విద్యార్థులను మంచి ఉద్దేశ్యంతో మందలించేందుకు ఉపాధ్యాయునికి అవకాశంకల్పించారు. ఇక్కడ మొక్కైవంగనిది మానై వంగునా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. అలాంటి తార్కాణాలు కూడా లేకపోలేదు. చిన్ననాడే మంచి చెడులు తెలియ చెప్పాలి. అది తల్లితండ్రులకు, గురువులకు కూడా బాధ్యతే. ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో తల్లితండ్రులతో టీచర్ల సంయుక్త సమావేశాల్లో ఎదురైన ప్రశ్నల గురించి తెలుసుకోవాలి. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల్లో ఇలాంటి ప్రవృత్తిలో మార్పు అనేది ఎందుకు వచ్చిందనే విషయమై చర్చలు జరుగుతున్నాయి. ఏం జరిగినా, ఎక్కడ జరిగినా సోషల్ మీడియా ప్రభావం నుంచివాళ్ళని తప్పించాల్సినపరిస్థితిని ఏకరువు పెడుతున్నారు. చివరకు తేలిందేమిటంటే పిల్లలకు చిన్నతనంలో తల్లి విద్యాబుద్ధులు నేర్పుతుంది కనుక వారు సలక్షణమైన భావిభారత పౌరులుగా ఎదుగుతారు. ఆ బాధ్యతను వారు పెద్దయ్యాక ఎవరు తీసుకుంటారు? ఎలా తీసుకుంటారు? అనే విషయంలో పూర్వానికి ఇప్పటికీ చాలా తేడాలున్నాయి. అప్పుడైతేగురువులు చెప్పింది పిల్లలు వినేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఇప్పటి పిల్లలు మాట వినరు. సమాజ మంతా ఇదే అంశం మీద చర్చించుకుంటోంది. మూడు నాలుగు దశాబ్దాలుగా పిల్లల ప్రవర్తన, వైఖరిలో వచ్చిన మార్పులుగమనిస్తే తల్లిదండ్రులకు కూడా లొంగని పరిస్థితి అయిపోయింది. అయినప్పటికీ తల్లిదండ్రులు జనతః గురుతర బాధ్యత ఉంటుంది. కనుక వారు ఈ బాధ్యతను నెరవేర్చవలసిందే. దానికి తోడు ఇప్పుడు గురువులు కూడా పిల్లల్ని మందలించాలంటే భయపడే పరిస్థితివచ్చింది. ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది ఎలా వచ్చిందని!? అంటే ఇదంతా తాజాగా జనాన్ని విషతుల్యం చేస్తున్న సోషల్ మీడియా ప్రభావమేనన్నది తేటతెల్లమే. వీటన్నిటిని పూర్తిగాఅవగాహన చేసుకున్న సమాజం ఇంట్లో తల్లి తప్ప ఈబాధ్యతలను వేరొకరు నిర్వర్తించలేరని తేల్చేసింది. కష్టమో, నష్టమో తల్లి మాత్రమే పిల్లల్ని మందలించగలదు. ఆమెదే ఈగురుతర బాధ్యత. అయితే ఇప్పుడే చిన్న చిక్కొచ్చిపడింది. తల్లులు తమ పిల్లలకు గురు ముఖతా మాత్రమే నేర్పించాలనే ధోరణిలో ఉన్నారు. తమపిల్లల్ని అదుపాజ్ఞల్లో ఉంచుకొని క్రమశిక్షణ కలిగిన భావిభారత పౌరులుగా మార్చి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యతను తీసుకోవాలి. గత ఐదారేళ్లలో మైనర్లపై నమోదైన కేసుల సంఖ్య బాగా ఎక్కువే. అంటే పరిణతిలేని వయసులోనే యువత చెడు దారి పట్టే అవకాశం ఉంది. పిల్లలమీద ఎక్కువ నమ్మకం పెట్టుకుని వారి మానాన వాణ్ని వదిలివేయ కుండా విద్యా విషయాల్లోనూ వారికి సరైన సలహాలు, సూచనలు ఇస్తూ వారిని అంటిపెట్టుకుని ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే!విద్యార్థి దశలో బాగా ప్రభావితం చేసేవి కుటుంబం, సమాజం, పరిసరాలు, పాఠశాల అందుకే పాఠశాల దశలోనే ప్రతి విద్యార్థికి నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతలను నేర్పే అంశంపై పాఠశాలలు శ్రద్ధ పెట్టాలి. సమాజ రుగ్మతల నీడ కూడా వారి మీద పడనీయ రాదు. వారిపై చెడు ప్రభావాన్ని చూపే స్మార్ట్ ఫోన్లను వారికి అందకుండా చూడాలి.అప్పుడే వారి భవితకు బంగారు బాట ఏర్పడుతుంది.

> దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

> ఒక పని అంటే కాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వందే భారత్ నడపాలి

ఏపీ రాజధాని ప్రాంతాన్ని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలకు అనుసంధానంచేసే అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్టుకు రూ.2,245కోట్లతో ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి, రైల్వేశాఖ మంత్రికి కృతజ్ఞతలు. త్వరితగతిన నరసరావుపేటలో స్టాపేజితో గుంటూరు, బెంగుళూరు మధ్య వందే భారత్ ట్రైన్‌నడపాలని ఇదే విషయంపై లోక్‌సభలో బుధవారం జరిగిన చర్చలో టి.డి.పీ ఫ్లోర్‌లీడర్, ఎంపీ ఈ బిల్లును స్వాగతించారు.అలాగే ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న నర్సాపురం బెంగుళూరు మధ్య కూడా వందే భారత్ ట్రైన్ ప్రవేశ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. కోవిడ్ టైంలో నిలిపివేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాప్‌లను పునరుద్ధరించి సీనియర్ సిటిజన్స్ ప్రయాణ రాయితీలను కూడా వెంటనే పునరుద్ధరించాలి. కావున ఆ దిశగా రైల్వే శాఖ చర్యలు చేపట్టాలి.

-దాసం వెంకటరెడ్డి,బెంగుళూరు

### ప్రాణాలు తీస్తున్న సినిమాపిచ్చి

డిసెంబరు 5వ తారీఖున హైదరాబాద్‌లోనున్న సంధ్య థియేటర్ వద్ద పుష్ప2 సినిమా ప్రీమియర్ షో చూడటానికి వచ్చిన రేవతి అనే ఆమె తన ఒక్కగానొక్క కుమారుడు తేజతోరాగా అక్కడ సంభవించిన తొక్కిసలాటలో తల్లి చనిపోగా కుమారునికి తీవ్ర గాయాలయ్యాయి. కారణమేంటి అంటే ఆ థియేటర్లో సినిమా చూడడానికి వచ్చిన హీరో అల్లు అర్జునే అని వార్తలొచ్చాయి. గతంలో కూడా సినిమా హీరోలు, నిర్మాతలు, దర్శకులు థియేటర్లకు వచ్చి ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమా ఏలా ఉందని తెలుసుకునేవారు. అల్లు అర్జున్ తదితరులు ఇలానేవచ్చారు. దురదృష్టవశాత్తు విషాద సంఘటన జరగడం విచారకరం.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### బస్సులకు అనుమతి ఇవ్వాలి

హన్మకొండ జిల్లా నయీమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతోనిర్మితమైన బ్రిడ్జిపనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెలరోజుల నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీ బస్సులను ఈ బ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అన్ని వాహనాలు నడుస్తుంటే ఆర్టీసీ బస్సులు ఎందుకు అనుమతించడం లేదు.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజ్యాంగ విలువల్ని అర్థం చేసుకోవాలి

ఇదిరాజ్యాంగ దినోత్సవానికి అమృతోత్సవ సంవత్సరం. నవంబర్ 26,1949లో రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించినందున ఈఏడు 75సంవత్సరాలు నిండినట్లు.ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభల్లో రాజ్యాంగం పై చర్చ జరగడం ముదావహం.సందర్భానికి తగ్గట్టుగా అర్థవంతమైన చర్చ జరిగి, దేశానికి పార్లమెంటుదిశానిర్దేశం చేయగలదని ఆశ. పార్లమెంటు చర్చించాల్సింది రాజ్యాంగం ప్రాతిపదికగా దేశ ప్రయోజనాల్ని. పార్టీలు,సభ్యులు తమ భావజాలాన్ని ప్రాతినిధ్యం వహించినా, వాటికన్నా దేశానికి,ప్రజలకు మేలుచేసే వాటిపై ఏకాభి ప్రాయానికిరావాలి.అదేగీటురాయికావాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రాజ్యాంగ నిర్మాతలు భావించినట్టుగానే మన దేశానికి సూట్ అయ్యింది. చిన్నచిన్న సమస్యలున్నా విజయవంతంగా నడుస్తోంది.అయితే ఎన్నికల విధానం ధన ప్రభావంతో సామాన్యులకు అందకుండా తయారైంది.విప్ విధానం తో పార్టీలో సభ్యుల అభిప్రాయాలకు స్వేచ్ఛతగ్గింది. అంతర్గత ప్రజాస్వామ్యం, ఫిరాయింపులు తదితర అంశాలపై చర్చ జరగాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రస్తుత సమాజంలోఊబకాయం ఎంతో ప్రమాదకరంగా మారుతుంది. పలుఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. మారుతున్న జీవన విధానం, ముఖ్యంగాఆహారపు అలవాట్లు మారుతుండడం ఊబకాయానికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. బడి ఈడుపిల్లల్లో ఈసమస్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పాఠశాల, కళాశాలల స్థాయిలో వ్యాయామ విద్యకు ప్రాధాన్యతనివ్వడం లాంటి చర్యలతో దీని నుంచి బయటపడవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, సిద్ధిపేటజిల్లా

### పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి

కేంద్రప్రభుత్వంలోనే అన్ని శాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలా కాలం నుండి వార్త గానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టు తీర్పు ఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకు రిఫరెన్స్‌తో కాలయాపన జరుగుతుంది. ఒకటో తారీఖుకు ముందే ఎదురు చూపులు తప్పడంలేదు. ఒకపక్క ధరలు,ఛార్జీలు,వగైరా పెంపు తెలిసినదే.ఈ స్థితిలో పెన్షన్‌దారులు ఆర్థికభారంతో ఉన్నారు.

-ఎన్.సాగర్, నల్గొండజిల్లా

**మనవి** **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రాభవాన్ని కోల్పోతున్న పశ్చిమ బెంగాల్

*ప్రస్తుతం అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించి ఓటు బ్యాంకు రాజకీయాలతో కేవలం అధికారంలో కొనసాగడమే ఏకైక లక్ష్యంగాకొనసాగినంత కాలం పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక కేంద్రంగా దాని పునర్వైభావాన్ని సాధించడం అసాధ్యమనేచెప్పవచ్చు. శాసన సభఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో అయినా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణతో దీదీగా పిలువబడే మమతా బెనర్జీ రాజకీయ ప్రయోజనాలను పక్కనబెట్టి ఇప్పటికైనా రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తూ ప్రగతి నిరోధకులుగా మారిన మతోన్మాద,సంఘవ్యతిరేక శక్తులను ఉక్కుపాదంతో అణచి వేయడంతోపాటు బంగ్లాదేశ్ నుండి యథేచ్ఛగా వలస వస్తున్న అక్రమచొరబాటుదార్లకు అడ్డుకట్టవేసి రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎంతో కొంత ఫలితం తప్పకుండా ఉంటుంది.*

**యేచన్ చంద్ర శేఖర్**

ఒకప్పుడు వ్యవసాయ వస్తువులు, వస్త్రాల ప్రధాన ఉత్పత్తిదారుగా భాసిల్లిన పశ్చిమ బెంగాల్ భారత ఉపఖండంలోనే సుసంపన్నమైన ప్రాంతం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ ప్రాంతంలోని సుసంపన్నమైన సంపద, వాణిజ్యావకాశాల కారణంగా మొఘల్ చక్రవర్తులు దీనిని 'ప్యారడైజ్ ఆఫ్ నేషన్స్' అని అభివర్ణించారు. స్వాతంత్ర్యానంతరం, 1950ల ప్రారంభం వరకు కూడా దేశ పారిశ్రామికీకరణలో పశ్చిమ బెంగాల్ సహకారం ఇతోధికంగా ఉంది. ఏది ఏమైనప్పటికీ, ఆ తరువాత మారిన ఆర్థిక ముఖచిత్రం నేపథ్యంలో దేశంలోని ఇతర నగరాల్లో కొత్త ఆర్థిక కేంద్రాలు ఆవిర్భవించాయి. 1960లో జాతీయ సగటులో 127.5 శాతం ఉన్న పశ్చిమ బెంగాల్ తలసరి ఆదాయం 2024లో 83.7శాతానికి క్షీణించింది.1947లో పారిశ్రామిక ఉత్పత్తిలో పశ్చిమ బెంగాల్ వాటా 24శాతం కాగా అది 2021 నాటికి 3.5 శాతానికి క్షీణించింది. ఈ క్షీణతకు విధానపరమైన స్తబ్దత, క్షీణించిన పారిశ్రామికీకరణ, రాజకీయ అస్థిరత,నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల వలసలు కారణమని చెప్పవచ్చు. 20వ శతాబ్దపు మధ్య కాలంలో, పశ్చిమ బెంగాల్ భారతదేశ ఆర్థిక రంగానికి ఎంతో గర్వకారణంగాఉండేది. ఒకప్పుడు దేశంలోని నాలుగు మెట్రో నగరాలలో ఒకటిగానే కాక భారతదేశ పారిశ్రామిక శక్తికి గుండెకాయగా పరిగణించబడిన కోల్‌కతా రాష్ట్రం నేడు గణనీయమైన ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. 1960 61లో 10.5 శాతం స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) వాటాతో ఆర్థికంగా అగ్రగామిగాఉన్న ఈ రాష్ట్రంజిడిపి 2023-24లో 5.6 శాతానికి దిగజారింది. పశ్చిమబెంగాల్ ఆర్థిక మందగమనానికి అనేక కారణాలున్నాయి. ఆర్థిక సరళీకరణకు అనుగుణంగా పోరాడినప్పటికీ వాటి ఫలాలను సొమ్ము చేసుకోవడంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విఫలమైంది. అదే సమయంలో కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ వంటి ఇతరరాష్ట్రాలు ఆర్థికశక్తి కేంద్రాలుగా మారాయి. భారతదేశ విభజన పశ్చిమ బెంగాల్‌లోని జనపనార పరిశ్రమకు తీవ్ర విఘాతం కలిగించింది. పేలవమైన మౌలిక సదుపాయాలు, ఉత్పాదకతలో క్షీణత, మితిమీరిన కార్మిక సంఘాల జోక్యం, కార్మిక అశాంతి, సమ్మెలు, అధిక వడ్డీరేట్లు, ప్రభుత్వ ప్రతికూల పారిశ్రామిక విధానాలు తదితర కారణాలు స్వదేశీ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో పశ్చిమ బెంగాల్ బాగా వెనకబడింది. 1977నుండి 2011వరకు 34సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న సిపిఐ(ఎం) కానీ ఆ తరువాత వరుసగా అధికారం చేజిక్కించుకుని నేటికీ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న మమతా బెనర్జీ కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టడంలో మాత్రం విజయం సాధించలేకపోయారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పరిశ్రమలలో జనపనార, తేయాకు, లెదర్ ప్రాసెసింగ్, ఉక్కు, అల్లాయ్ స్టీల్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్,రత్నాలు,నగల కర్మాగారాలున్నాయి. పశ్చిమ బెంగాల్ వాతావరణం జనపనార,తేయాకు అత్యంత అనువైనది. ఈ ఉత్పత్తులు,సంబంధిత పరిశ్రమలకు ఇది ప్రధాన కేంద్రం. దాదాపు 666 లెదర్, లెదర్ సంబంధిత వస్తువులను ఉత్పత్తి చేసే యూనిట్లతో లెదర్ ప్రాసెసింగ్,తయారీలో పశ్చిమ బెంగాల్ అగ్రగామిగా ఉంది. దుర్గాపూర్‌లోని అల్లాయ్ స్టీల్ ప్లాంట్‌తో సహ అనేక స్టీల్ ప్లాంట్‌లు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతం ప్రసిద్ధ క్రీమ్ అయిన బోరోలిన్‌ను ఉత్పత్తి చేసే అనేక ఔషధ కంపెనీలకు నిలయం. పశ్చిమ బెంగాల్ సెక్టార్‌జులో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హబ్‌ఉంది. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, రత్నాలు నగల పరిశ్రమలు కూడా ఆ రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి దోహదమవుతున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమలు ప్రధానంగా కోల్‌కతా నగర పరిసరాలు, ఖనిజాలు అధికంగా ఉండే పశ్చిమ పర్వత ప్రాంతాలు



హల్దియా ఓడరేవు ప్రాంతంలో ఉన్నాయి. అయినప్పటికీ భూ వినియోగం,ఆర్థిక వ్యవస్థ రెండింటిలోనూ వ్యవసాయం ఆధిపత్యం చెలాయిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో పెట్టుబడులను ఆకర్షించడంలో ఆ రాష్ట్ర పారిశ్రామిక విధానం వైఫల్యం కూడా ఆ రాష్ట్ర పారిశ్రామిక క్షీణతకు ప్రధాన కారణం అని చెప్పవచ్చు.లఘు,కుటీర పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఆ రాష్ట్ర ప్రభుత్వం 1978 నాటి పారిశ్రామిక విధానం రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంలో విజయవంతం కాలేదు. ఈవిధానాన్ని అమలు చేయవలసిన అధికారుల పేలవమైన పనితీరు, బాధ్యతారాహిత్యం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి, కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక విధానం ఇతర ప్రాంతాలకు అనుకూలంగా ఉండడం వల్ల అనేక మంది పారిశ్రామిక వేత్తలు పశ్చిమ బెంగాల్ వెలుపల పెట్టుబడులుపెట్టేందుకు సిద్ధపడ్డారు. ఇందుకు ఉదాహరణగా 3 అక్టోబర్ 2008న, అప్పటి ముఖ్యమంత్రితో క్లుప్త సమావేశం తర్వాత, దివంగత రతన్ టాటా పశ్చిమ బెంగాల్ నుండి నానో ప్రాజెక్ట్‌ను తరలించాలని తీసుకున్న నిర్ణయాన్ని పేర్కొనవచ్చు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి మమతా బెనర్జీ నేతృత్వంలోని సింగూర్ ప్రాజెక్ట్ వద్ద ప్రతిపక్షాల ఉద్యమంపట్ల తన నిరాశను ప్రస్తావించడం అందరికీ తెలుసు. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత 2023నవంబర్ 21, 22వ తేదీల్లో కోల్‌కతాలో జరిగిన 7వ బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ (బిజిబిఎస్)కి ముందు సెప్టెంబర్11, 2023న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పెట్టుబడులను ఆకర్షించేందుకు స్పెయిన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో 12రోజుల సుదీర్ఘ పర్యటనకు ఆ రాష్ట్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ముఖ్య ప్రభుత్వ అధికారులతో కలిసి వెళ్లారు. అక్కడ ఆమె వరుస వ్యాపార సమావేశాలను నిర్వహించారు. ఈపర్యటనలో భాగంగా ఆమె మాడ్రిడ్ బార్సిలోనాలను సందర్శించారు.ఇది 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో జరిగిన చివరి వ్యాపార శిఖరాగ్ర సమావేశం కావడం విశేషం. గత కొన్ని సంవత్సరాలుగా తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం పశ్చిమ దేశాలు తమ రాష్ట్రాన్ని గమ్యస్థానంగా చేసుకునేలా ప్రోత్సహించడానికి ఎంతో ఆసక్తి చూపినప్పటికీ ఆ ప్రయత్నాలు క్షేత్రస్థాయిలో మాత్రం ఫలించలేదు. అంతేకాదు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆమె గతంలో చేపట్టిన సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్ పర్యటనలు కూడా నిష్ప్రయోజన మయ్యాయి. నవంబర్ 25 నుండి డిసెంబర్ 20 వరకు జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా భారతీయజనతాపార్టీ పార్లమెంటు సభ్యుడు సమిక్ భట్టాచార్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా, 2019 నుండి 2024మధ్య కాలంలో 39లిస్టెడ్ కంపెనీలతో సహ2,277 వ్యాపారాలు తమ రిజిస్టర్డ్ కార్యాలయాలను పశ్చిమబెంగాల్ నుండి ఇతర రాష్ట్రాలకు తరలించాయని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ డిసెంబర్ 3న రాజ్యసభలో అధికారికంగా తెలియచేసింది. అధికారంలో ఉన్నతృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కంపెనీల పునరావాసానికిగల కార ణాలను గుర్తించడంతోపాటు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ఏమైనా ప్రయత్నాలు చేపడుతున్నదా అనికూడా భట్టాచార్య ఆరాతీశారు. కేంద్ర కార్పొ రేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందచేసిన సమాచారం ఆ రాష్ట్రంలోనెలకొన్న పారిశ్రామిక ప్రతికూల వాతావరణాన్ని ప్రస్ఫుటంగా తెలియచేస్తుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించి ఓటు బ్యాంకు రాజకీయాలతో కేవలం అధికారంలో కొనసా గడమే ఏకైక లక్ష్యంగా కొనసాగినంత కాలం పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక కేంద్రంగా దాని పునర్వైభావాన్ని సాధించడం అసాధ్యమనేచెప్పవచ్చు. శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో అయినా పశ్చి మ బెంగాల్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణతో దీదీగా పిలువబడే మమతాబెనర్జీ రాజకీయ ప్రయోజనాలను పక్కనబెట్టి ఇప్పటికైనా రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తూ ప్రగతి నిరోధకులుగా మారినమతోన్మాద,సంఘవ్యతిరేక శక్తులను ఉక్కుపాదంతో అణచివేయడంతోపాటు బంగ్లాదేశ్ నుండి యథేచ్ఛగా వలస వస్తున్న అక్రమచొరబాటుదార్లకు అడ్డుకట్టవేసి రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎంతోకొంత ఫలితం తప్పకుండా ఉంటుంది. ●

# క్రమశిక్షణ లోపిస్తే భవిష్యత్తు అంధకారమే..

**తరిగోపుల నారాయణస్వామి**

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఇది అనాదిగా భారతదేశంలో ఆరాధిస్తున్నటువంటి సమాజంలో ఉన్న అత్యున్నతమైన ఆరాధనో స్తోత్రం. మరి నేడు ఈ అత్యున్నతమైన భావన చాలామందిలో కనిపించడం లేదు. దీనికి కారణాలను అన్వేషిస్తే ఇందులో ప్రధానంగా తల్లిదండ్రులు, చదువు చెబుతున్నటువంటి ఉపాధ్యాయులు చదువును అభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల పాఠశాల వాతావరణం. ఆ వాతావరణం చుట్టూ ఉన్నసమాజం, కారణాలుగా చెప్పవచ్చు. నేడు తల్లిదండ్రులలో సంతానం తక్కువ, పిల్లలపట్ల సున్నితత్వం ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ సున్నితత్వ భావనే అనేక అపకారాలకు కారణము అవుతున్నది. తల్లిదండ్రులు తమ సంతానం పట్ల, విపరీతమైన వాచల్యా భావన కలిగి ఉండటంవలన, పాఠశాలల్లో ప్రవేశం కల్పించినప్పటి నుంచి, వారు ఏమి చేసినప్పటికీ ఉపాధ్యాయులు ఏమీ చేయలేని స్థితికివెళ్లారు. దీనికి కారణం తల్లిదండ్రులే. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలో ఒక విద్యార్థి తల జుట్టు విషయంలో, ఇతర విద్యార్థుల కన్నా భిన్నంగా ఉండడం, కొద్దిగా అసహ్యంగా ఉండడం వలన, ఆ ఉపాధ్యాయురాలు విద్యార్థుల క్రమశిక్షణ కొరకు,కొద్దిగా కఠినంగా వ్యవహరిస్తే విద్యార్థిని తల్లిదండ్రులను మందలించవలసిన ప్రభుత్వ అధికారులు, సదరు ఉపాధ్యాయుల మీదే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఆశ్చర్యం. మా పిల్లలకు చదువు సంధ్యలు పెద్దగా రాకున్నాపర్వాలేదు, క్రమశిక్షణ లేకున్నాపరవాలేదు, కానీ మా పిల్లలు పట్ల ఉపాధ్యాయులు కఠినంగా ఉండవలసిన పనిలేదు, అనే భావన ఉన్న తల్లిదండ్రులు ఎక్కువ శాతం ఉన్నారు. ఈ భావన వల్లనే విద్యార్థులలో క్రమశిక్షణ లోపించి, సమాజంలో జరుగుతున్న అనేక అనర్థాలకు కారణాలు అవుతున్నాయి. సమాజం చుట్టూ అనేక అనర్థాలు కారణమవుతున్న గంజాయి, మద్యపానం,జూదం, ధూమపానం,ఇలాంటివన్నీ సమాజంలో అనేకమంది చూస్తున్నప్పటికీ, మనకేమిటి అనే భావన వలన,సమాజము మొత్తం నష్టపోతున్నది. గంజాయిని సేవించే అలవాటు, పాఠశాల విద్యార్థుల వరకు వచ్చినది అంటే, ఈ వ్యసనాన్ని ప్రేరేపిస్తున్న వ్యవస్థను ఎంత ప్రమాదకరంగా తయారు అయినదో ప్రభుత్వాలు గ్రహించాలి. అలాగే అమ్మాయిలు ప్రేమించలేదని ఇంటికి వెళ్లి హత్యలు చేసే వరకు వెళ్లినది అంటే ,దీనికి ప్రధాన కారణం సున్నిత భావం కలిగిన తల్లిదండ్రులు,కఠిన శిక్షలు వద్దంటున్న ప్రభుత్వము,ఏదో పాఠం చెప్పి వస్తే సరిపోతుంది అనే భావన ఉన్న ఉపాధ్యాయులు ,సమాజానిదే బాధ్యత. గతంలో ఎంతోమంది ఉన్నత స్థానంలోకి వెళ్ళిన వారు చెపుతున్న మాటేమిటంటే నాటి గురువులు అమలుపరిచినటువంటి క్రమశిక్షణ ఫలితంగానే ఈస్థాయిఎదగడానికి కారణమని. పాలకులు సమసమాజ నిర్మాణం కోసం,మంచి క్రమశిక్షణగల నియమనిబంధన రూపొందించి, నైతిక విలువలుగలపాఠ్యాంశాలను పొందుపరిచి, క్రమశిక్షణకు పాఠశాల కాలనిర్ణయ పట్టికలో తగినస్థానంఇచ్చి,ప్రత్యేక చర్యలుతీసుకొనకపోతే,బాలబాలికల భవిష్యత్తుఅంధకారం అవుతుంది. ●

# కూటమి ప్రభుత్వం కానుక విద్యుత్ ఛార్జీల పెంపు!

**బొల్లిముంత సాంబశివరావు**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఛార్జీల పెంపుకి ఈఆర్సీ ఆమోదం తెలిపింది. 2022-23 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్‌పవర్ పర్చేజ్‌స్ అడ్జెస్టెమెంట్ ద్వారా 8,114కోట్ల సర్దుబాటుకు( ట్రూఅప్ ఛార్జీలు) అనుమతించాలని డిస్కమ్లు కోరగా 6,072 కోట్లకు అనుమతించింది.2014-19 మధ్య చంద్రబాబు పాలనలో జరిగిన నష్టాలను తీర్చటానికి వైసీపీ పాలనలో ఉన్న డిస్కంలు సర్దుబాటు ఛార్జీలు వసూలుకు అనుమతి కోరగా 3,103 కోట్లకు అనుమతించింది. సర్దుబాటు ఛార్జీలు (ట్రూఆఫ్ఛార్జీలు) అంటే, రిటైల్విద్యుత్ సరఫరాకు సంబంధించి డిస్కంమ్లు ద్వారా జరిగిన లావాదేవీల్లో వచ్చిన నష్టాల సర్దుబాటుగానూ ప్రజలనుంచి అదనపు వసూళ్లను ట్రూఆఫ్ఛార్జీలు అంటారు. ఏపీలో మూడురకాల సర్దుబాటు ఛార్జీలు డిస్కంలు వసూలుచేస్తున్నాయి. 2014 19లో కరెంట్ బిల్లుపై యూనిట్‌కు 40 పైసలు,2020 21లో65పైసల చొప్పున సర్దుబాటు భారంపడగా, ఇప్పుడు యూనిట్‌కు రూ.1.21పైసల భారంపడుతుంది. మూడు కలిపితే రెండురూపాయల, ఇరవైఆరుపైసల సర్దుబాటు భారం ప్రజలుభరించాలి. ప్రజలపై మొత్తంభారం 15,484 కోట్లరూపాయలు.ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ సంస్థలు నష్టాలు, అప్పుల్లో కూరుకుపోయాయి. 2014లో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడే నాటికి డిస్కంల నికరనష్టం 4,315 కోట్లుకాగా, 2019లోటిడిపి ప్రభుత్వం దిగిపోయేనాటికి20 వేలకోట్లకు చేరుకున్నాయి. జెన్కో, ట్రాన్స్కో, డిస్కంల అప్పులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు, పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన అప్పులు మార్చి 2014 నాటికి 29,551 కోట్లుకాగా, చంద్రబాబుదిగిపోయే నాటికి 86,215 కోట్లకు పెరిగాయి. చంద్రబాబుపాలనలో పెరిగిన అప్పు56,663 కోట్లు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో ఈ అప్పు 1,22,518 కోట్లకుచేరుకుంది. పెరిగిన అప్పు36,303 కోట్లు. విద్యుత్ సంస్థల నష్టాలకు, అప్పులకు విద్యుత్ కొనుగోళ్ల రేటు ఎక్కువ కావటం ప్రధానకారణం.2014 19మధ్య యూనిటుకు 7రూపాయలకుపైగా విద్యుత్ కొనుగోలుకు ప్రైవేట్ సంస్థలతో20 సంవత్సరాలపాటు చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇదిచాలా ఎక్కువ. ఇంతకన్నా తక్కువ రేటుకి కొన్ని విద్యుత్ సంస్థలు సప్లయి చేస్తున్నా వాటితో మాత్రం ఒప్పందం చేసుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవస్థానంలో ఉంది. దేశంలో ఇంధనఉత్పత్తిలో బొగ్గువాటా70పైగా ఉంది. 1973లోబొగ్గ గనులను జాతీయం చేయటం జరిగింది. అప్పటి నుంచి ప్రభుత్వసంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. దేశంలో 31,900 కోట్ల టన్నుల బొగ్గునిల్వలున్నాయని బొగ్గుమంత్రిత్వ శాఖ తెలిపింది. 2019-20లో 73.08 కోట్లటన్నులు,2020-21లో 71.60 కోట్లటన్నుల బొగ్గు తవ్వకాలు జరిగాయి. మిగిలి ఉన్న బొగ్గునిల్వలు దేశ అవసరాలకు సరిపోతుంది. ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా 2019లో దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం



బొగ్గులో 80 శాతంపైగా ఉత్పత్తి చేసింది. 2లక్షల,70 వేలమంది ఉద్యోగులను కలిగి ఉంది. 500 బిలియన్ రూపాయలకుపైగా పన్నులు, రాయల్టీల రూపంలో కేంద్ర, రాష్ట్ర,స్థానికప్రభుత్వాలకు చెల్లించింది. ఇది కేంద్రప్రభుత్వ వార్షికఆదాయంలో 3శాతం. 53శాతం పైగా విద్యుత్ఉత్పత్తి బొగ్గుద్వారానే జరుగుతున్నది. దేశంలో అవసరమైన బొగ్గు ఉన్నా దాన్ని విద్యుత్ఉత్పత్తి సంస్థలకు అందించే చర్యలు తీసుకోకుండా అధిక ధరలకు బొగ్గు దిగుమతి వల్ల విదుత్ సంస్థలు నష్టపోతున్నాయి. ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపిజన్కో) పరిధి లోపలు విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నాయి. మొత్తం 41.628 మిలియన్ యూనిట్ల విద్యుత్ జరుగుతుంటే అందులో అత్యధిక భాగం బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్‌కేంద్రాల నుంచే ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకి 80 వేలటన్నుల బొగ్గుఅవసరం.ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ లోతులో నాణ్యమైన బొగ్గగనులు ఉన్నట్లు కేంద్ర జియోలాజికల్ సర్వేసంస్థ 2015లో ప్రకటించినా సొంత బొగ్గగనుల ఏర్పాటుకి టిడిపి,వైసిపి ప్రభుత్వాలు చర్యలు చేపట్టలేదు. సొంతబొగ్గు గనులు లేకపోవటంతో ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ బొగ్గు దిగుమతి చేసుకుంటున్నది.రాష్ట్రంలోఉన్నబొగ్గును తవ్వేపనులు చేపట్టకుండా, వేరే బొగ్గగనులు కేటాయించాలని 2019లో వైసీపీ ప్రభుత్వ ప్రధానికిలేఖ వాయటం, సొంతగనుల ఏర్పాటు ఉద్దేశం లేదని చెప్పకనేచెప్పింది. గనుల ఏర్పాటు చేయమని లేఖ రాసినా ఇప్పటివరకు కేంద్రప్రభుత్వంనుంచి స్పందనలేదు. దేశ అవసరాలకు సరిపడా బొగ్గునిల్వలున్నా, వాటిని తవ్వి తీయకుండా కేంద్ర ప్రభుత్వం థర్మల్ విద్యుత్ సంస్థలకు బొగ్గుకొరతను సృష్టించింది. బొగ్గుకొరత పేరుతో విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతులు చేసుకుంటున్నది. ఈ దిగుమతులపై ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ఫెడరేషన్ అనేక అనుమానాలు వ్యక్తంచేసింది.ఆమేరకు ప్రకటనకూడాచేసింది. బొగ్గు దిగు మతులద్వారా కొన్నిసంస్థలు అనుచిత లబ్ధిపొందుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లో బొగ్గుధర పెరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్రప్రభుత్వం విద్యుత్ చట్టం 2003 కింద అసాధారణ అధికారాలు ఉపయోగించి దిగుమతి బొగ్గును తప్పనిసరిగా కొనుగోలుచేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వటం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. దిగుమతి బొగ్గుఆధారంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని ఆదేశాలివ్వటం, దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్లు దిగుమతి బొగ్గుమిశ్రమాన్ని 4 నుంచి పదిశాతానికి పెంచాలని 2022 లోకేంద్ర ప్రభుత్వం సూచనలు చేయటంవల్ల దిగుమతులు భారీగా పెరిగాయని ఏఐపీఈఎఫ్ పేర్కొన్నది.2022 జూన్లోపు విదేశీబొగ్గు కొనుగోలు చేయకపోతే, దేశీయ బొగ్గు సరఫరాలో 15శాతం కోతవిధిస్తామని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు కేంద్రప్రభుత్వం హెచ్చరిక చేసింది.బొగ్గువినియోగంలో కేంద్రప్రభుత్వ నిబంధనలు విద్యుత్ సంస్థలపై ఆర్థికభారం పడినష్టపోతున్నాయి. సింగరేణిసంస్థ తెలంగాణ థర్మల్ విద్యుత్ సంస్థలకు టన్నుబొగ్గును4 వేలలోపు ఇస్తుంటే,అదానీగ్రూపుటన్నుబొగ్గు ధర24,500.ఈ ధరకు31 లక్షల టన్నుల బొగ్గునువిదేశాల నుంచి దిగుమతి కోసం అదానీగ్రూపుతో గతజగన్‌ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అది నేడు కూడా కొనసాగుతున్నది. ఇది విద్యుత్ సంస్థలపై పెనుభారంగా మారింది. బొగ్గు కొనుగోలు చేయటానికి ప్రభుత్వసంస్థల అప్పులు చేస్తున్నాయి.సబ్సిడీల బకాయిలను ప్రభుత్వం చెల్లించి, పెద్దమొత్తంలో సంస్థలకు రావాల్సిన బకాయిలు రాబట్టం, అధికారుల అవినీతిని అరికట్టడం,దిగుమతులను ఆపి,రాష్ట్రంలోని బొగ్గును వినియోగిస్తే అప్పులు తీర్చవచ్చు. ●

# తాగునీటి సరఫరాలో ఎటువంటి లోపం లేకుండా చూడండి

## -విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తాగునీటి సరఫరాలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పైపులు ఎక్కడ లీకేజీ ఉన్న వెంటనే మరమ్మత్తులు చేయాలని, ఫైప్‌లైన్ ద్వారా ఇంటింటి వెళ్ళే త్రాగునీటి సరఫరాలో నీరు



కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంతంలో ఉన్న మెట్లను మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశిం చారు. బుధవారం తన పర్యటనలో భాగంగా 52వ డివిజన్‌లోని మల్లిఖార్జునపేట, ఉప్పరవాగు సెంటర్, పరిసర ప్రాంతాలను పర్యటించి సైడ్ కాలువలు, కమ్యూనిటీ టాయిలెట్‌లు, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైడ్ కాలువల్లో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ప్రతి రోజు వ్యర్థ సేకరణ ఖచ్చితంగా చేస్తూ ఉండాలని, అక్కడున్న ప్రజలకు కాలువల్లో వ్యర్థాలు వదేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కల్గకుండా వారికి అందించాల్సిన సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూసు కోవాలన్నారు. ప్రజలకు అవసరమైన వసతులన్నీ కల్పించాలన్నారు. ఉప్పరివాగు సమీపంలో ప్రజలకవసరమైన సంపు, వాహనాల నిలుపుదలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, అవసరమైన చోట కాలువల పైన గ్రేటింగ్‌లు వేయించాలని, కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్, ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరిండెంట్ ఇంజనీరు వర్క్స్ పి.సత్యన్నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుని అరెస్టు

**విజయవాడ క్రైం, డిసెంబరు 11, ప్రభాతవార్త:** విజయవాడ సిపి ఎస్‌వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు క్రైం డిసిపి కె.తిరుమలేశ్వరరెడ్డి, క్రైం ఏడిసిపి రాజారావు పర్యవేక్షణలో క్రైం ఏసిపి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో సిసిఎస్ సిఐ రాంకుమార్, ఒన్‌టౌన్ సిఐ గురుప్రకాష్ తమ సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చోరీ చేసే అనుమానితుల కదలికలపై పూర్తి నిఘాను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గత నెల 6న గుడివాడకు చెందిన ఒక వ్యక్తి తన కారులో అమ్మవారి దర్శనార్థం విజయవాడకు వచ్చి కారును రథం సెంటర్ సమీపం లోని పార్కింగ్ ప్రదేశంలో పార్క్ చేసి, దర్శనానికి వెళ్ళి తిరిగి రాగా గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దం పగులగొట్టి లోపల ఉన్న బ్యాగును దొంగిలించారని ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా సిసిఎస్ పోలీసులు ఒన్‌టౌన్, తారాపేట రైల్వే స్టేషన్ సమీపంలో తిరుగుతున్న గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామానికి చెందిన మూల్పూరి ఫణీంద్ర రెడ్డి అలియాస్ ఫణి అనే అతనిని అరెస్ట్ చేసారు. విచారణలో ఇతను గతంలో క్యాటరింగ్ పనిచేస్తూ, జల్సాలకు అలవాటు పడి సంపాదించిన డబ్బులు సరిపోక



సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత నెల 6న రథం సెంటర్‌లో పార్క్ చేసి ఉన్న కారు అద్దాలు పగులగొట్టి అందులో ఉన్న బ్యాగ్‌ను దొంగిలించినట్లు తేలింది. అంతేకాక పక్కనే పార్క్ చేసి ఉన్న మరో కారు అద్దం కూడ పగులగొట్టి అందులో ఉన్న రెండు ఫోన్లను దొంగిలించినట్లు తేలింది. తాను దొంగిలించిన బంగారపు బ్రాస్‌లెట్, రెండు సెల్‌ఫోన్లను, ఒక నికాన్ కెమేరాను విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనుకొని ఒన్‌టౌన్ తారాపేట రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగా పోలీసులు అరెస్ట్ చేసారు. అతని వద్ద ఉన్న రెండు లక్షల విలువైన ఒక బ్రాస్‌లెట్, రెండు సెల్‌ఫోన్‌లు, ఒక నికాన్ కెమేరాను స్వాధీనం చేసుకున్నారు. అతనిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

# జనసేవ దళ్ ట్రైనింగ్ క్యాంపును సందర్శించిన ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు

**నందిగామ, డిసెంబరు 11, ప్రభాతవార్త :** రోజు రెడ్ షర్ట్ వాలంటీర్స్ జనసేవ దళ్ ట్రైనింగ్ క్యాంపును సందర్శించిన ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్. జనం కోసమే జనసేవాదల్ పని చేస్తుందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ధోనేపూడి శంకర్ తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతోత్సవాల సందర్భంగా నందిగామలో నిర్వహిస్తున్న జనసేవా దళ్ రెడ్ వాలంటీర్స్ శిక్షణ శిబిరం రెండో రోజు కొనసాగింది. నందిగామ మెయిన్ రోడ్ లోని అయ్య దేవర కాళేశ్వరరావు ప్రాంగణం నందు రెడ్ షర్టు వాలంటీర్స్ వివిధ అంశాలపై శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఏఐటిసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ జనం కోసమే జనసవా దళం ఏర్పాటు చేయడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు గారి నేతృత్వంలో ప్రకృతి విపత్తులు ప్రజలకు ఆపద సమయంలో సేవలందించేందుకు జన సేవాదళం ఏర్పాటు చేయడం జరిగిందని కృష్ణాజిల్లా దివిసీమ ఉప్పెన నుండి నిన్న మొన్న విజయవాడ బుడమేరు ఉప్పెన వరకు జనసేవ దళ్ సిపిఐ కార్యకర్తలు ప్రజలకు ఆపద సమయంలో వెన్నంటి ఉండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అటువంటి జనసేన శిక్షణ శిబిరం నందిగామలో నిర్వహించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు, జనసేవ దళ్ సీనియర్ ఇన్స్‌స్ట్రక్టర్ నార్ల వెంకటేశ్వర్రావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి, మాజీ అధ్యక్షులు వీ జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి సంతోష్ కుమార్, జి నాగరాముడు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వల్లం కొండ బ్రహ్మం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుందూరు సుబ్బారావు, జనసేన స్టేట్ ఇన్స్‌స్ట్రక్టర్స్ పేయ్యాల వెంకటేశ్వరరావు, వెయ్యాల పృధ్విరాజ్, పి మురళి, శశి, హేమ శంకర్, కరిసే మధు, తదితరులు పాల్గొనగా మార్చి ఫస్ట్, కదంతాలు, నిర్వహించడం జరిగింది.

# 13న కలెక్టరేట్ ముట్టడి

**ఎ కొండూరు, డిశంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం పాఈర్ట సార్వత్రిక ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్ధానాలతో



అధికారం చేపట్టి 6 నెలలు కావస్తున్న నేటి వరకు వాగ్ధానాలు అమలు చేయకుండా ప్రజలను రైతులను వంచిస్తుందని వైసిపి రాష్ట్ర సీనియర్ నాయకుడు నరెడ్ల వీరారెడ్డి, ఎ కొండూరు వైసిపి కన్వీనర్, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా మండల పరిషత్ వైస్ చైర్మన్ గుంటక శివారెడ్డి, వైసిపి నేతలు పి.వడ్డీకాసులు, కొంగల రవి, జరబల పెద్ద బాబు ఎ కొండూరు మండలం చీమలపాడు సెంటర్‌లో బుధవారం మీడియా సమావేశంలో విమర్శించారు. రైతు భరోసా నేటి వరకు బ్యాంకుల్లో జమ కాలేదని అలాగే ధాన్యానికి మద్దతు గిట్టుబాటు ధర కల్పించలేదని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రూ.500 బోనస్ ధాన్యం రైతులకు పంటల భీమా మలు చేయాలని సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను తెరిచి పత్తిని కొనుగోలు చేయాలని పామాయిల్ పంటకు ఇరిగేషన్ సబ్సిడీ పెంచాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూఅప్ చార్జీ పేరుతో పేద ప్రజల నెత్తిన రూ.27వేల కోట్లు అదనపు భారాన్ని మోపారని ఈ ట్రూఅప్ చార్జీలను వెంటనే ఎత్తివేయాలని వీరు డిమాండ్ చేశారు. ఆర్‌బికె రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేయాలని యూరియా బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు రూ.360 విక్రయిస్తున్నారని దీనివల్ల సన్న చిన్నకారు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఈ రైతాంగ సమస్యల వారి పరిష్కారానికి ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయాన్ని ఈ నెల 13న ఉదయం 10 గంటలకు పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పెద్ద ఎత్తున రైతుల ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి కటమి ప్రభుత్వం మోసపరిత వాగ్ధానాలను ఎండగడతామని వీరారెడ్డి గనియా, శివారెడ్డి, పెద్దబాబు, వడ్డీకాసులు, కొంగల రవి ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛను పోగొట్టుకున్నారు

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్రాలను పోగోట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర మ్రన్ దేగల ప్రభాకర్ ఆరోపించారు. బుధవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. గడిచిన 6నెలలనుంచి ప్రజలుస్వేచ్ఛా సా వ్రతంత్రాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ 6నెలల్లో ప్రజలు తమ సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వానికి చెప్పుకుంటున్నారనా న్నరు. సంక్షేమం విషయంలో వైసీపీ ప్రభుత్వానికి టిడిపి ప్రభుత్వానికి



నక్కకి...నాగలోకానికి ఉన్నంత తేడా ఉందంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయినా ఎక్కడా ప్రజా సంక్షేమానికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేరే ్చందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. జగన్‌రెడ్డితాను చేసిన అక్రమాలు, కుంభకోణల నుంచి దృష్టి మళ్ళించడానికి కూటమి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# అమరావతి వార్త

# తెదేపా జాతీయ కార్యాలయంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "ప్రజావేదిక" గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలు, ప్రజల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలుసుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చారు. వైసీపీ నాయకుల ఆరాచకాలు, భూఆక్రమణల మీద ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, స్పందన పేరుతో



ప్రజలను మభ్యపెట్టారని, అనేక సమస్యలు పెండింగ్‌లో ఉంచారని, అందుకు కూటమి ప్రభుత్వం ఏర్పటిన తర్వాత వస్తున్న ఫిర్యాదులే సాక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం పరిష్కరించగల ఫిర్యాదులను వాటి శాఖలకు పంపించి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అర్జీదారులకు గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.

# కృత్రిమ మేధ ద్వారా ఫార్మసీ రంగంలో విస్తృత పరిశోధనలు

## -ఏఎన్‌యూ ఫార్మసీ కళాశాలలో ప్రారంభమైన రెండురోజుల జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఫార్మసీ కళాశాల్లో మల్టి డిసిప్లినరీ రీసెర్చ్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు ఇన్‌చార్జి విసి ఆచార్య గంగాధరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆయన తన ప్రసంగంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మారుతున్న ఆహార అలవాట్ల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో ఉన్న మంగళయాటన్ యూనివర్సిటీ విసి ఆచార్య కె.ఆర్.ఎస్.సాంబశివరావు మాట్లాడుతూ జన్యుక్రమ లోపాల వల్ల కలిగే రుగ్మతలను ఆధునిక పద్దతుల ద్వారా చికిత్స చేయవచ్చన్నారు. మరో వక్తగా పాల్గొన్న భారత ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ సాంకేతికత వల్ల కలుగుతున్న దు ష్ప్రయోజనాలను వివరించారు. బెంగళూరులోని ఆల్ ఆమీన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యఎండి సలాహుద్దీన్ డీప్ లెర్నింగ్ మిషన్ లెర్నింగ్ ఆల్గారిజమ్ ఉపయోగించి ఔషద లక్ష్యాలను గుర్తించడం దానికి అనుగుణంగా



ఔషదాలను కనుగొనడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముఖ్యమైన భాగంగా మారిందని పేర్కొన్నారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు అనుబంధ కళాశాల నుండి 800మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కేసిరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కోస్పాన సర్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.ప్రమీలరాణి అధ్యక్షత వహించారు. సదస్సులు రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, కోకన్వీనర్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.సుజన, కోశాధికారి డాక్టర్ కె.ఈ.ప్రవల్లిక, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.మస్తానమ్మ, కె.విజయ్‌కిషోర్, తెనాలిలోని ఏఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణంకు మహర్ధశ

**ఎ కొండూరు, డిశంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మెటల్ రోడ్లను సిమెంటు రోడ్లుగా మార్పు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు మహర్ధశ కల్పించడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కృషిని తిరువూరు ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల గ్రామీణ ప్రాంత ప్రజలు రైతులు ప్రశంసించారు. ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో మట్టిరోడ్డు అనేదే లేకుండా ఇక అన్నీ సిసి రోడ్లుగా నిర్మాణం కావడం తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యం దుమ్ము



ధూళి లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేదే కూటమి ధ్యేయంగా డిసిఎం పవన్ కళ్యాణ్ చొరవతో కృషిని ప్రజలు అభినందించారు. ఈ సిసి రోడ్ల నిర్మాణం పర్యవేక్షణలో సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడకుండా జాగ్రత్తలు తీసుకుని క్వాలీటి అండ్ క్వాంటిటీగా సిసి రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యూనివర్సిటీ విద్యార్థులు రాష్టానికి నాయకులుగా ఎదగాలి

## -ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** వర్సిటీ విద్యార్థులు రాష్ట్రస్థాయి నాయకత్వం బాధ్యతలు నిర్వర్తించేలా ఎదగాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. నాగార్జున యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటి ఆధ్వర్యంలో ఏపి పిజి సెట్ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ లో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ నిర్వహించారు. సభకు వర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు కే.రూఫస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య



జి.సింహాచలం, కామర్స్ హెచ్‌ఓడి ఆర్ శివరామప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీలో తాను కష్టపడి, ఇష్టపడి చదివానని, గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకున్నానని నేటి విద్యార్థులు కూడా అధ్యాయనం విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతం పేద కుటుంబంలో పుట్టి ఎమ్మెల్సీగా ఎదగడానికి యూనివర్సిటీ వేదికగా మారిందని వివరించారు. విద్యార్థులు విస్తృతంగా పుస్తకాలు అధ్యాయనం చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు కష్టపడి చదవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు చదువుకోవాలని, ప్రపంచానికి తెలియని విషయాలన్నీ టెక్నాలజీ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఆచార్య శివరామ్‌ప్రసాధ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వృధా చేయొద్దని కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండి సమాజానికి అనుగుణంగా మన ఆలోచనా విధానం మారాలని సోషల్ మీడియాలో అనేక తప్పుడు ప్రచారాలు జరగుతున్నాయని ఎటినుండి యువతను బయటికి తీసుకొచ్చే శక్తి విద్యార్థిలోకానికి ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని కులమత బేధాలు లేకుండా అందరూ కలసి మెలసి ఉండాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కె.నవీత, ఆర్ట్స్ కాలేజీ ప్రెసిడెంట్ ఉపేంద్ర, ఉపాధ్యక్షుడు అజయ్, నాయకులు ధనలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియాలో ఉద్యోగ అవకాశాలు

## -గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు

**గుంటూరు కలెక్టరేట్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు అన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఓంకాప్ మరియు ఆల్ యూసఫ్ ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి సంయుక్తాధ్వర్యంలో సౌదీ అరేబియాలో పునరావాస కేంద్రాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలియజేస్తున్నారు.

**వివరాలు :** అర్హత బిఎస్సీ నర్సింగ్, పోస్ట్ బిఎస్సీ నర్సింగ్, వయో పరిమితి 40సంవత్సరాలు, పురుషులు స్త్రీలు, పని అనుభవం కనీసం 1.5సంవత్సరాలు, బిఎస్సీ నర్సింగ్ / పోస్ట్ బిఎస్సీ, ఖాళీల సంఖ్య 100, ఎంపిక విధానం సివి షార్ట్‌లిస్ట్ : ఉత్సాహవంతులైన అభ్యర్థులు ఈనెల 15వ తేదీలోపు .http:/forms.gle/XoY8SHAdaZCtugb1A లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. మరిన్ని వివరాలకు +91 - 998853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లలో సంప్రదించగలరు.

# కూటమి పాలనలో ఏపీ అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది

## -ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, డిసెంబర్11, ప్రభాతవార్త:** జగన్ విధ్వంసకర పాలన నుంచి విముక్తి చెందిన ఏపీ కూటమి ప్రభుత్వ పాలనలో 6 నెలల్లోనే అభివృద్ధికి గమ్యస్థానంగా మారిందని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు.



కూటమి ప్రభుత్వం ఏర్పడి 6నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మక్కెన్న మల్లికార్జునరావుతో కలిసి బుధవారం విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్నారన్నారు. స్వల్ప వ్యవధిలోనే రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం నిర్మాణాలకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో కూటమి సర్కార్ సఫలీకృతమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తూనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నెల 1వ తేదీనే సామాజిక పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు ప్రభుత్వం అందిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రహదారులు నిర్మాణం, సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టామన్నారు. జగన్‌రెడ్డి విధ్వేష పాలనలో చేయలేని అభివృద్ధి కూటమి వచ్చిన 6నెలల్లోనే జరిగిందన్నారు. జగన్ కేవలం స్వార్థంతో రాజకీయాలు చేసే దుర్మార్గుడని ప్రజలు గ్రహించి ఇంటిదారి పట్టించారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి పాలనపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో అప్పులు, ఆత్మహత్యలు, రౌడీయిజం, గంజాయికి కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చారని విమర్శించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, పలువురు నేతలు పాల్గొన్నారు.

# వీధికుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు

## -కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల నియంత్రణ చర్యల కోసం నియోజక వర్గాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు



మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ కోసం ఏటుకూరు రోడ్డులో ప్రత్యేకంగా స్నేహ్ వెల్ఫేర్ సొసైటీ చేస్తుందన్నారు. నగరపరిధిలో సమర్థవంతంగా జరిగేందుకు గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా వాహనాలు, సూపర్‌వైజర్, డాగ్ క్యాచర్లకు విధులు కేటాయించామని తెలిపారు. వీధి కుక్కలను పట్టు కోవడానికి అధికారులు అందించే షెడ్యూల్, పిజిఆర్ఎస్, 103 సెల్ ఫిర్యాదుల మేరకు ఉదయం 6 నుండి 8,10 నుండి 1 గంట వరకు విధులు నిర్వహించాలన్నారు. ఆయా వార్డులకు ఈ బృందాలు వచ్చినప్పుడు స్థానిక శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్లు తమ ప్రాంతంలో పట్టుకున్న కుక్కలు, తిరిగి వదిలిన వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

# స్టీల్‌ప్లాంట్‌లో విద్యుద్ఘాతంతో గాయపడిన గంగరాజుకు ఆర్థికసాయం అందజేత

**జగ్గయ్యపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణశివారులోగల విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ లైమ్‌స్టోన్ మైన్స్‌లో గత నవంబర్ 29వ తేదీన జరిగిన ప్రమాదంలో విద్యుద్ఘాతంతో తీవ్రంగా గాయపడిన కార్మికుడు పొగిలి గంగరాజుకు జాయింట్ యాక్షన్ కమిటి జెఎల్ఎం సభ్యులు విరాళాలు సేకరించి రూ.1.41 లక్షల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడు గంగరాజు పూర్తిగా ఆరోగ్యంతో కోలుకునేవరకు అయ్యే



ఖర్చును కాంట్రాక్టరే భరించాలని, లేకుంటే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. తోటి కార్మికుడి కోసం ఆర్థిక సహాయం అందించిన రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వాసరావు, కంపా వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ప్రసాదుబాబు, చామచంద్రనాయక్, రాంప్రసాదు, దేవోజీ, హేమ నాయక్, జోమి థామస్, సురేష్, భాస్కర్, భూపతి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాడీబిల్డింగ్ క్రీడాకారులకు అభినందన

**పెనమలూరు, నవంబరు11 ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్రంలో జరిగే సౌత్‌ఇండియా హరియాన, రాష్ట్రంలో జిగే స్పోర్ట్స్ ఫిజిక్, జనవరినెలలో కర్నాటక రాష్ట్రంలో జరిగే సీనియర్ నేషనల్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి కృష్ణాజిల్లాల బాడీబిల్డింగ్ క్రీడాకారులను బుధవారం పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ అభినందించారు. వీరికి ప్రత్యేక శిక్షణనిస్తున్న తాళ్ళూరిఅశోక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోనేపూడిరవి, బాడీబిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# లండన్ టూ అమరావతి పుస్తకావిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఆంగ్ల విభాగంలో సీనియర్‌అచార్యులుగా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ గుజ్జు చెన్నారెడ్డి రచించిన లండన్ టు అమరావతి నవలను బుధవారం ఇన్‌చార్జి విసి ఆచార్య కె.గంగాధరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ చెన్నారెడ్డి తన రచనల ద్వారా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తున్నారని అభినందించారు. ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి మాట్లాడుతూ బోధన, పరిశోధలతోపాటు సాహిత్యం పట్ల చెన్నారెడ్డి చూపిస్తున్న మక్కువ ప్రశంసనీయమని కొనియాడారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార ఆచార్య సింహాచలం, ప్రిన్సిపాల్స్ ఆచార్య సురేష్‌కుమార్, ఆచార్య వీరయ్య, ఆచార్య జాన్సన్, ఆచార్య ప్రమీలరాణిలు మాట్లాడుతూ చెన్నారెడ్డి సేవలు విలువైనవని కొనియాడారు. పుస్తక రచయిత ఆచార్య చెన్నారెడ్డి మాట్లాడుతూ తన లండన్ టు అమరావతి నవల నేపథ్యాన్ని వివరించారు. భారతదేశ చరిత్రలో జరగని ఒక నూతన అంశం కథా వస్తువుగా తీసుకోవడం జరిగిందన్నారు. 1947లో ఆంగ్లేయులు భారతదేశాన్ని వీడి వెళ్ళి పోలేదని వారు భారతీయులతో కలసి జీవనం కొనసాంచడంలో ఇండో యూరోపియన్ సమ్మేళన కుటుంబ వ్యవస్థ ఏర్పడిందన్నారు. దేశ రాష్ట్రపతి, గవర్నర్ మేయర్లను కంపెనీ నియమిస్తుందని ప్రధాని ముఖ్యమంత్రులు ఇతర ప్రజాప్రతినిదులను ప్రజలచే ఎన్నుకోబడతారని పేర్కొన్నారు. ఆకోవలో కంపెనీ నియమించిన వ్యక్తి అమరావతి మేయర్ సామ్సన్ రాజన్, అతని మూలాలు లండన్ సమీపంలోని అబింగ్ డన్ అనే ప్రాంతానివి అని గుర్తుచేశారు. అతని తండ్రి ఈస్టిండియా కంపెనీలో (విజయవాడ) పనిచేశారు. రాజన్ విజయవాడలో చదువుకొని స్థానిక కూచిపూడి నర్తకి పద్మావతిని వివాహం చేసుకున్నాడు. వారి కుమార్తె రాణి మెటెల్డ లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఏంఎ జర్నలిజం మొదటి సంవత్సరం చదివి అమరావతిలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి రెండో సంవతస్సరం చదువు కోవడానికి వచ్చింది. అమె కథే ప్రస్తుత నవల ఈ లండన్ టు అమరావతి అన్నారు. పుస్తక రచనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్, రూస కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్, పూర్వవిద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య జివిఎస్ఆర్ ఆంజనేయులు, విదేశీ విద్యార్థుల విభాగం డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి, హెచ్‌ఆర్ఎం విభాగాధిపతి డాక్టర్ బి.నాగరాజు, జర్నలిజం ఇన్‌చార్జి కోఆర్డినేటర్ డాక్టర్ జే.మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే, ఆర్డీవో

**నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఆర్డీవో మధులత బుధవారం పర్యటించారు. 32వ వార్డు పరిధిలో ఉన్న ప్రాంతాలైన బరంపేట, శివసుందర్, ప్లైవెస్ రోడ్డులలో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైన్లలో సిల్ట్ తీసే కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా డ్రైన్లలో సిల్ట్ తొలగించకపోవడంతో పెద్ద ఎత్తున మట్టి, వ్యర్థాలు పేరుకుపోయాయన్నారు. అదే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్, ఆర్డీవో



మధులత, తదితర జిల్లా అధికారులు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించడం సంతోషంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వారు సైతం నేరుగా వార్డుల్లో పర్యటిస్తున్నారని తెలియజేశారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి స్థానికులు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో అభివృద్ధితో పాటు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలియజేశారు.

## పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే అరవింద్‌బాబు పరామర్శ

**నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం పట్టణంలో పర్యటించారు. 19వ వార్డు పరిధిలో గుంజి ఏడుకొండలు కనుమూయడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఏడుకొండలు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా వార్డులోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. వార్డుకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులోకి వచ్చిన రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వైస్ ఛైర్మన్ శరత్‌బాబు, ప్రతినిధులు బత్తుల మురళి, డాక్టర్ సృజన, జి.మురళీ కృష్ణ, రెహంతుల్లా తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 13వతేదీన జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రూ.1000లతో ఎటువంటి రీప్లేస్‌మెంట్ లేకుండా బ్లడ్ బ్యాంక్ నుండి అవసరమైన బ్లడ్ ప్యాకెట్లను అందజేస్తామని ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.



## పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తిచేయాలి

### పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్11,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నేతలంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర పార్టీ మనకు



ఇచ్చిన లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలని పార్టీ నేతలకు మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు దిశా నిర్ధేశం చేశారు. బుధవారం ప్రత్తిపాటి నివాసంలో నిర్వహించిన పార్టీ అధ్యక్షుల, మరియు క్లస్టర్ ఇన్‌చార్జిల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ5లక్షల భీమా సౌకర్యాన్ని రెండు సంవత్సరాలపాటు కల్పిస్తున్న విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలకు తెలియచేస్తే మరింతమంది క్రియాశీలక సభ్యులుగా పార్టీలో చేరుతారని సూచించారు. అలాగే రాష్ట్ర పార్టీ నిర్దేశించిన సభ్యత్వ లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే క్రమంలో ప్రభుత్వం ఇవ్వనున్న కొత్త పెన్షన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్ పథకం వంటి పథకాలు, అదేవిధంగా సామాన్య ప్రజలు ఆశించే వివిధ పథకాలను అర్హులైన పేదవారికి అందే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ప్రత్తిపాటి తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, ఎస్ఎస్ సుభాని, మరియు మూడు మండలాల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ,కామినేని సాయిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ గ్రామసభలు : ఆర్డీవో మధులత

**నూజెండ్ల, డిసెంబర్11,ప్రభాతవార్త:** మండలంలోని ముక్కెళ్ళపాడు గ్రామం నందు రెవిన్యూ గ్రామ సదస్సు బుధవారం నిర్వహించారు. నర్సరావుపేట ఆర్డీవో మధులత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల సత్వరమే పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ గ్రామ సభలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహశీల్దార్ రమేష్‌కుమార్, రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**బీసీ వసతి గృహం తనిఖీ :** మండలకేంద్రమైన నూజెండ్ల నందు గల బీసీ బాలుర వసతి గృహాన్ని ఆర్డీవో మధులత తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతుల గురించి ఆరా తీశారు. హాస్టల్లో సమకూర్చాల్సిన మౌలిక వసతుల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వెంకుపాలెం గ్రామంలో రెవిన్యూ గ్రామసభ

**వినుకొండ, డిసెంబర్11,ప్రభాతవార్త:** మండలంలోని వెంకుపాలెం గ్రామంలో రెవినూ్య గ్రామ సభ బుధవారం జరిగింది. మండల స్పెషలాఫీర్, డిప్యూటి కలెక్టర్ శ్రీరాములు, మండల తహశీల్దార్ సురేష్, వీర్వోలు హాజరయ్యారు. పాసు పుస్తకాలు, పొలం ఆన్‌లైన్‌కు సంబంధించి రైతులు, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



## గ్రామాల అభివృద్ధికి ప్రతి అధికారి కృషి చేయాలి

**నూజెండ్ల, డిసెంబర్11,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయం నందు సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి రెండవ రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో డిఎల్‌డివో వెంకటరెడ్డి, ఎంపిడివో ఉమాదేవి, అధికారులు పాల్గొన్నారు. ఈ




## మిరప పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

**వినుకొండ, డిసెంబర్11,ప్రభాతవార్త:** మండలంలోని అందుగులపాడు, నీలగంగవరం గ్రామాల్లోని మిరపపంటలను మండల వ్యవసాయాధికారి అంజిరెడ్డి బుధవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి తామర పురుగు, తెల్లదోమ, తెల్లనల్లి, కొమ్ముఎండు, వేరుకుళ్ళ వంటి తదితర తెగుళ్ళనివారణకు క్రిమిసంహారిక మందులను సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పురుషోత్తంరెడ్డి, డి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు పిఓ, ఎపిఓలకు డబ్ల్యూఎ ఎన్నికలపై శిక్షణ

**అమృతలూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదిన జరిగే సాగునీటి సంఘాల ఎన్నికల గురించి మండల పరిధిలోని 284, 285, 287 సాగునీటి సంఘాల ఎన్నికకు నియమితులైన పిఓ, ఎపిఓలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 12వ తేది ఉదయం 10.30గంటలకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఎలక్షన్ ఆఫీసర్, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు తెలిపారు. ఈ శిక్షణకు పిఓ, ఎపిఓలు తప్పనిసరిగా హాజరుకావాలని రమేష్‌బాబు కోరారు.

## దరివాదకొత్తపాలెంలో జాబ్ మేళా

**బాపట్ల, డిసెంబర్11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఉపాధి కార్యాలయ మరియు సిడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదిన స్కిల్ కళాశాల లక్షిత బయో రిసోర్సెస్ దరివాద కొత్తపాలెం, బాపట్ల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు యల్.అండ్ టి ఫైనాన్స్,వరుణ్ మోటార్స్,రాయల్ మెరైన్,భాష్యం స్కూల్,ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్ కంపెనీలు హజరవుతున్నాయి.100కి పైగా ఖాళీలు ఉన్నాయన్నారు.. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.12వేల నుండి 20వేల వరకు ఉంటుందని తెలిపారు.ఈ జాబ్ మేళాకు ఎస్.ఎస్.సి,ఇంటర్, ఐటిఐ,డిగ్రీ డిప్లొమా,బిఎస్‌సి, ఎంఎస్‌సి (కెమిస్ట్రీ),ఎంబిబిఇడి మరియు పిజి విభాగముల వరకు చదువుకున్న 18-30 సంవత్సరాల వయస్సుగల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్,ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్ ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావల్సి ఉంటుంద న్నారు.వివరాలకు 9346280289, 99888 53335నెంబరుకు సంప్రదించ వలసినదిగా కోరారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆస్తులపై విచారణ జరపాలి

**మంగళగిరి, డిసెంబర్ 11,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన చైర్మన్ తో సహ కమిటీ మొత్తం రద్దు చేయాలని ఈ కమిటీ ఏర్పాటు ఒక బోర్డు చట్టం 1995ప్రకారం జరగలేదని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముత్తవల్లీలు ఎన్నిక ప్రక్రియద్వారా ఎంపిక జరగాలన్నారు.ఈ ఎన్నిక ప్రక్రియకు ముందు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ప్రస్తుతం ఏ పార్టీ అధికారంలోనికి వస్తే ఆ పార్టీ ఎన్నిక ప్రక్రియ జరగకుండా రాష్ట్రచైర్మన్ ను ప్రకటించడం చాలా బాధాకరమన్నారు.దీన్ని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అదేవిధంగా గత 77ఏళ్ళనుంచి వక్ఫ్ ఆస్తులు,భూములు అన్యాక్రాంతం అవ్వడమే కాకుండా ఇతర మతస్థులు కూడా భూములు ఆక్రమించుకోవడం జరిగిందని ఆరోపించారు.అన్యాక్రాంతమైన భూములను రక్షించడం కోసం,ఇతర మతస్థులకు ఇచ్చిన లీజులు రద్దుచేయాలని కోరుతూ విజయవాడ నగరం గాలాబ్‌షాహి వద్ద త్వరలో ఓ నిజ నిర్ధారణ కమిటి ఏర్పాటు కానుందన్నారు.నిజ నిర్ధారణ కమిటి భవిష్యత్తులో ముస్లీంల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు.



## 14న సాగునీటి సంఘం ఎన్నికలు

**అమృతలూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** కూచిపూడి పరిధిలోని సాగునీటి సంఘం 286కు సాగునీటి సంఘం టిసి మెంబర్లు, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు ఈ నెల 14వ తేది ఉదయం 8గంటలకు కూచిపూడి గ్రామంలోని శ్రీ కోగంటి వారి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి, ఎఓ వి.లోకేశ్వరి తెలిపారు.

## ప్రజల సంక్షేమం కోసం యజ్ఞాలు నిర్వహించటం అభినందనీయం

**నిజాంపట్నం, డిసెంబరు 11, ప్రభాతవార్తః** ప్రజల సంక్షేమం కోసం యజ్ఞయాగాదులు నిర్వహించటం అనాదిగా వస్తున్నదని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో బ్రహ్మశ్రీ సద్గురు జగన్నాధస్వామి అనుగ్రహంతో స్వామి ఆశ్రమ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవకోటి జప నవ వింశతి 29వ పూర్ణాహుతి మహాయజ్ఞం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురు జగన్నాధ స్వామి చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయన్నారు. యజ్ఞం వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోపిదేవి విజయనిర్మల హరనాధ్, మోపిదేవి హరనాధ్, మోపిదేవి అభిమానులు, యజ్ఞ కార్యక్రమ నిర్వాహకులు సాంబశివరావు(బుజ్జి), కృష్ణారావు, సతీస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంస్యంలో మెరిసిన కోటేశ్వర్

**తాడేపల్లి, డిసెంబర్ 11,ప్రభాతవార్త :** కాకినాడలో నవంబర్ 6నుంచి 9వరకు జరిగిన రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఉండవల్లికి చెందిన సందు కోటేశ్వర్ రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు.అండర్ 11విభాగంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి మూడు బంగారు పతకాలను కైవశం చేసుకున్నాడు కోటేశ్వర్,రాష్ట్రస్థాయి నుంచి మొదటి స్థానంలో జాతీయస్థాయికి ఎంపికయ్యాడు.కర్నాటక రాష్ట్రంలోని మైసూర్ లో డిసెంబర్ 5న జరిగిన జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి 9-11విభాగంలో రింక్ -2 (500+డి) పాల్గొని కాంస్య పథకాన్ని గెలిచిన సందు కోటేశ్వర్,ఈ విజయం పై సందు కోటేశ్వర్ ఉండవల్లి ప్రజలు అభినందించారు.



## ధరఖాస్తులను పరిశీలిస్తున్న తహశీల్ధార్

**అమృతలూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** రైతు, ప్రజా సమస్య పరిష్కరానికి గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహశీల్థార్ కె.నెహ్రుబాబు తెలిపారు. మండల పరిధిలోని పాంచాళవరం గ్రామంలో బుధవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామస్తులు 29మంది వివిధ సమస్యల పరిష్కరానికి ధరఖాస్తు చేసుకున్నట్లు తహశీల్థార్ తెలిపారు. వచ్చిన ధరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి హేమచంద్, డిటి. ఎం.శివయ్య, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో ఎన్‌సిసి విస్తృత స్థాయి సమావేశం

**తాడేపల్లి, డిసెంబర్ 11,ప్రభాతవార్త :** కెఎల్ విశ్వవిద్యాలయంలో బుధవారం ఎన్‌సిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్,ఎయిర్ కమెడోర్ పి.మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్‌సిసి యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.విద్యార్థులకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎన్‌సిసి అడిషనల్ డైరెక్టర్ జనరల్ సంజీవ్‌గుప్తా,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి అధికారులు,ఆయా పాఠశాలలు,కళాశాలల నుండి అసోసియేట్ ఎన్‌సిసి అధికారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,డాక్టర్ హబీబుల్లాఖాన్ లు సమావేశానికి హాజరై ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## 14న సాగునీటి సంఘాల ఎన్నికలు

**అమృతలూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేది 8గంటలకు మండల పరిధిలోని 7 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహశీల్థార్ కె.నెహ్రుబాబు తెలిపారు. మండలంలో కూచిపూడి, మూల్పూరు, అమృతలూరు, గోవాడ, ఇంటూరు, ప్యాపర్రు, మోపర్రు సాగునీటి సంఘాలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎలక్షన్ ఆఫీసర్ విడుదల చేశారని తెలిపారు.. ఒక్కొక్క సాగునీటి సంఘంలో 12మంది టిసిలు ఉంటారని వారిని ఓటర్లు(రైతులు) ఎన్నుకుంటారని. ఎన్నికైన టిసిలు వారిలో ఒకరిని అధక్షులుగా, ఇంకొకరిని ఉపాధ్యాక్షులుగా ఎన్నుకుంటారని చెప్పారు. ఆయా సాగునీటి సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులందరు(ఓటర్లు) 14వ తేదిన జరిగే ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్థార్ నెహ్రుబాబు కోరారు.

# రెవెన్యూ సదస్సుకు 70అర్జీలు

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులని, అందుకే ప్రజలు విశేషంగా గ్రామ సభకు వచ్చి అర్జీలను అందజేస్తున్నారని



తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సుల గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అపరిష్కృత భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఈ సదస్సులలో అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడే ఉండడం వల్ల ప్రజలు వారి సమస్యలను చెప్పుకొనేందుకు, పరిష్కరించుకునేందుకు చక్కగా దోహదపడుతుందన్నారు. గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ ద్వారా వివిధ రకాల సమస్యలకు సంబంధించి 70అర్జీలు అందినట్లు చెప్పారు. వాటిలో ముటేషన్స్ కోసం-15, పట్టాదారు పాసుపుస్తకాలు మార్పు కోసం-6, ఎఫ్‌లైన్ కోసం-16,అండగల్ సరిచేసేందుకు ఒకటి, కుల ధృవీకరణ కోసం-23, ఆదాయ ధృవపత్రాల కోసం-7, డిజిటల్ సైన్ కోసం ఒకరు, ఆధార్ సీడింగ్ కోసం ఒకరు అర్జీ అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల సహాయ గణాంకాధికారి నల్లాని ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రామారావు, పంచాయితీ కార్యదర్శి వేముల శ్రీనివాసరావు, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి రమేష్, టిడిపి నాయకుడు గూడూరు శేషగిరిరావు, విఆర్వోలు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**బాపట్ల, డిసెంబర్11,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఎల్‌యుఒఎస్‌యుఎఫ్ ఎంటర్‌ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో బిఎస్సీ నర్సింగ్ మరియు పోస్ట్ బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు సౌదీ అరేబియా దేశంలో గల రీహాబిలిటేషన్ సెంటర్స్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్ సంయుక్తంగా తెలియజేశారు.ఆసక్తి గల యువత ఈనెల 15వ తేది లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరియు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్ధులకు ఈనెల 18వ తేదిన ఫ్రీ అసెస్మెంట్ నిర్వహించబడుతుందని తెలియజేశారు.అర్హత ప్రమాణాలు జిల్లాలోని 18సంవత్సరాలు నుంచి 40సంవత్సరాల మద్య గల బిఎస్సీ నర్సింగ్ లేదా పోస్ట్ బిఎస్సీ నర్సింగ్ చదివి ఉండి ఏదైన హాస్పిటల్ నందు మినిమం 1.5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండవలెను.అభ్యర్ధులు సౌదీ అరేబియా దేశంలో పనిచేయడానికి సిద్దంగా ఉండాలి.రిజిస్ట్రేషన్ ఫీజు 37,500మరియు జిఎస్టీ ఎంపికైన అభ్యర్థులు యొక్క వీసా ఫీజు మరియు రాను పోను విమాన టిక్కెట్లు ఆల్ యూసుఫ్ ఎంటర్‌ప్రైజెస్ మీరు కట్టిన రిజిస్ట్రేషన్ ఫీజు నుంచే చెల్లిస్తారు.జీతం ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జీతం సుమారు రూ.78నుండి రూ.89వరకు ఉంటుందని తెలియజేశారు.కావలసిన పత్రాలు బయోడేటా,విద్యా సర్టిఫికేట్లు,పాస్‌పోర్ట్,ట్రాన్స్‌క్రిప్ట్ సర్టిఫికెట్,జననం ధృవీకరణ పత్రం అనుభవ సర్టిఫికెట్,వివాహ ధృవీకరణ పత్రం,నోటరీ లేటర్,నర్సింగ్ కౌన్సిల్ సర్టిఫికెట్,కోవిడ్ మరియు కోవిడ్ మరియు ఎమ్ఎమ్ ఆర్ సర్టిఫికేట్ కావలెను.ఎంపికైన ప్రక్రియ నర్సింగ్ పరిజ్ఞానం,ప్రాధమిక ఇంగ్లీష్ మరియు డిజిటల్ నైపుణ్యాలు లో ప్రాధమిక పరీక్ష ఉంటుందన్నారు.ప్రాధమిక పరీక్షలు అర్హత పొందిన అభ్యర్ధులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికచేస్తారన్నారు.

## నీటి సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

**పెదకూరపాడు, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** 14వ డిసి సంఘం పరిధిలోని నీటి సంఘం ఎన్నికల షెడ్యూల్ను తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఎన్నికల అధికారి రత్న చంద్రరావు ఆధ్వర్యంలో నోటీస్ బోర్డులో సర్కిలర్ అందించారు. ఓటర్లు తమ ఓటులను షెడ్యూల్లో పరిశీలించుకొని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డానియేలు, ఏవో శాంతి, ఎలక్షన్ అసిస్టెంట్ ఏవో గౌతమి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మానవహక్కుల దినోత్సవం

**రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మానవహక్కుల దినోత్సవాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు పూనూరి కృష్ణకుమారిని కాకినాడ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా ఎస్పీలు ఘనంగా కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవహక్కుల కోసం నిరంతరం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దీంతో పాటు అవార్డు గ్రహీత కృష్ణకుమారి రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు సేవలు అందించడం సంతోషమన్నారు. వారి సేవలు సమాజంలో యువతకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. పూనూరి కృష్ణకుమారి మాట్లాడుతూ తమ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## దేవాలయంలో చోరీ

**నకరికల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని కుంకలగుంట గ్రామంలో వేంచేసియున్న కార్యసిద్ధి వినాయకస్వామి దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీని చోరీ చేశారు. హుండీలో ఉన్న రూ.40 వేలను చోరీ చేశారు. ఖాళీ హుండీలను అక్కడే వదిలివేశారు. గుడిని శుభ్రం చేసేందుకు వచ్చిన వెంకాయమ్మ చోరీ జరిగినట్లు గుర్తించి దేవాలయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. అదే విధంగా గుడికి సమీపంలోని రూమ్ వద్ద నిలిపిన ఒక ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను తీసుకెళ్ళారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తేళ్ల శ్రీహరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, డిసెంబర్11,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు మాతృమూర్తి పెదకర్మ బుధవారం పట్టణంలోని నన్నపనేని కళ్యాణమండపంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని తేళ్ల శ్రీహరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌తో పాటు ధనలక్ష్మీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరక్టర్ పేర్ని వీరనారాయణ, ముత్తినేని వెంకటేశ్వర్లు,గ్రంధి ఆంజనేయులు తదితరులు పాల్గొని తేళ్ల శ్రీహరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



## నేడు డయల్ యువర్ ఆర్టీసి డియం

**చిలకలూరిపేట, డిసెంబర్11,ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని పట్టణ మరియు యడ్లపాడు,నాదెండ్ల, చిలకలూరిపేట రూరల్ మండలాలకు సంబంధించిన ఆర్టీసి ప్రయాణీకులు నియోజకవర్గ పరిధిలో తిరుగుతున్న ఆర్టీసి బస్‌ల ద్వారా అందిస్తున్న సేవల గురించి తగు సూచనలు, సలహాలు ఈనెల 12వతేది గురువారం ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్న డయల్ యువర్ కార్యక్రమం ద్వారా తెలియచేయవలసినదిగా ఆర్‌టిసి డియం ఎస్ రాంబాబు కోరారు. ప్రయాణీకులు తమ సమస్యలను, సలహాలను సెల్ నెంబర్ 9959225427 కు ఫోన్ చేసి తెలియపరచాలని ఆయన తెలిపారు.


## 13న హనుమద్వ్రతము

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో ఈ నెల 13వ తేదీన హనుమద్వ్రత వేడుకలను నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్ తెలిపారు. ఉదయం 4.30గంటలకు పంచామృత స్నపన, 10గంటలకు సామూహిక హనుమద్వ్రతము, మధ్యాహ్నం 12గంటలకు లక్ష తమలపాకుల పూజ, సాయంత్రం 7గంటలకు స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. హనుమద్వ్రత కార్యక్రమంలో పాల్గొనే భక్తులు రూ.1516చెల్లించి రశీదు పొందాలన్నారు. హనుమద్వ్రతం సందర్భంగా భక్తులు ప్రత్యక్షముగా, పరోక్షముగా గోత్రనామాలతో పూజ చేయించుకొను భక్తులు రూ.516చెల్లించి రశీదు పొందాలన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కార్యనిర్వహణాధికారి కోరారు.



## తెల్ల శ్రీహరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని నన్నపనేని కళ్యాణమండపం నందు



టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్యార్డ్ మాజీ చైర్మన్ తెల్ల సుబ్బారావు గారి మాతృమూర్తి తెల్ల శ్రీహరమ్మ పెదకర్మ కార్యక్రమం జరిగింది. బుధవారం మాజీమంత్రి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో పాల్గొని తెల్ల శ్రీహరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## తెదేపా సీనియర్ నాయకుడు కొడావతు కేశ్యానాయక్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్11,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు కొడావతు కేశ్యానాయక్ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు 34వ వార్డులోని వారి నివాసానికి వెళ్లి కేశ్యానాయక్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం



వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ తదితర టిడిపి నాయకులు పాల్గొని కేశ్యానాయక్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## గాంధీక్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా భగవద్గీత ఆవిర్భావ దినోత్సవం

**చిలకలూరిపేటటౌన్,డిసెంబర్11,ప్రభాతవార్త:** భగవద్గీత ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గాంధీక్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా భగవద్గీత ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీత ప్రచారక్ అయిన నంబూరు నరేంద్రబాబు భగవద్గీత విశిష్టతను వివరించారు.



అనంతరం క్లబ్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు భగవద్గీత పుస్తకాలను భక్తులకు పంచిపెట్టారు.

## నేడు సంకురాత్రిపాడు గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు

**నాదెండ్ల, డిసెంబర్11,ప్రభాతవార్త:** మండలంలోని సంకురాత్రిపాడు గ్రామంలో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ఎవి రమణ తెలిపారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ ఎవి రమణ మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు సంకురాత్రిపాడు గ్రామ సచివాలయంలో ఈ సదస్సు జరుగుతుందని, భూసమస్యలు ఉన్నవారు తమ వద్ద నున్న డాక్యుమెంట్లు, ఇతర సమాచారంతో గ్రామ రెవెన్యూ సదస్సునందు అర్జీ పెట్టుకోవచ్చునని తెలిపారు. రెవెన్యూ సంబంధిత అంశములైన మ్యూటేషన్, ఎల్ఈసీ కార్డుల మంజూరు, భూతగాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, మరియు సెక్షన్ 22ఏ తారుమారు వంటి అంశములపై విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులు తహసిల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఇన్స్పెక్టర్ దేవాదాయ ధర్మాదాయశాఖ, ఇన్స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షకులుగా ఉంటారని, గ్రామ సభల ద్వారా 45 రోజులలో అర్జీలను పరిష్కరిస్తారని ఆమె తెలిపారు. కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## ఎంపిడిఓ కార్యాలయానికి తెలంగాణ న్యాయమూర్తి

**నకరికల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** స్థానిక మండలపరిషత్ కార్యాలయానికి బుధవారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్.హరీష్బాబు వచ్చారు. ఆయన తండ్రి కె.వి.ఎస్. ప్రసాద్ ఈవోపిఆర్డిగా విధులు నిర్వహిస్తుండటంతో



కార్యాలయానికి వచ్చి అధికారులతో కొద్దిసేపు మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి హరీష్బాబును ఎంపిడిఓ కళ్యాణ్, అధికారులు సత్కరించారు.

## వాలీబాల్ పోటీలలో విజేతగా కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు

**రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలలో విజేతగా కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు నిలిచింది. బుధవారం కళాశాలలో క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. చోడవరంలో ఈ నెల 9,10 తేదీలలో వాలీబాల్ పోటీలు నిర్వహించగా తమ విద్యార్థులు మంచి ప్రతిభతో యూనివర్సిటీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. యూనివర్సిటీ జట్టుకు తమ విద్యార్థులు ఉమామహేశ్వరరావు, నవీన్ కిరణ్, కళ్యాణ్కుమార్, పోతురాజు, సాయిశ్రీనివాస్ ఎంపిక కావడం జరిగిందన్నారు. వారు కేరళలో ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే సౌత్జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ కె.నాసరయ్య, పి.డి. ఆదిబాబు పాల్గొన్నారు.

## ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయుల ఆందోళన

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సినీనటులు మోహన్బాబు, వారి బౌన్సర్లు విలేకర్లపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ కె.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సంధ్యాల జగన్మోహన్రెడ్డి, నాగరాజు, అప్పారావు, సాదిక్, రాముడు, ఆనంద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. టీవీ-9 ప్రతినిధులపై దాడి తీవ్రమైందన్నారు. విచక్షణకోల్పోయి మోహన్బాబు చేసిన దాడి ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. పూర్తి సాక్ష్యాలతో దాడికి సంబంధించి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు స్పందించి కఠినమైన చర్యలు తీసుకోవాలని,



ఏపియుడబ్ల్యూజే నాయకులు ఖండించారు. మోహన్బాబు, వారి సిబ్బందిపై తక్షణమే కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ మరోసారి ఈ సంఘటన పునరావృతం కాకుండా చూడాలని ఏపియుడబ్ల్యూజే నాయకులు కోరారు.

## మండల విద్యాశాఖాధికారిగా చలపతిరావు

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** మండల విద్యాశాఖాధికారిగా ఆర్. చలపతిరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. చేబ్రోలు మండల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆర్.చలపతిరావును మండల విద్యాశాఖాధికారిగా నియమిస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసింది. చలపతిరావు బుధవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు.



మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాస రెడ్డి, కార్యాలయ సిబ్బంది చలపతిరావుకు స్వాగతం పలికారు. దుశ్శాలువాతో, బొకేతో ఘనంగా సత్కరించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న చలపతిరావు మాట్లాడుతూ మండలంపై పూర్తి అవగాహన పెంపొందించుకొని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. అందరి సహాయ సహకారాలతో, సమిష్టి కృషితో మండలాన్ని జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## కౌశల్ రాష్ట్రస్థాయి క్విజ్‌పోటీల్లో జెడ్పి కాట్రపాడు విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కౌశల్ క్విజ్ మరియు పోస్టర్ కాంపిటేషన్‌లో కాట్రపాడు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడ్డారు. 9వ తరగతి చదువు తున్న ఎడ్డు చంద్రిక పోస్టర్‌లో ప్రథమ స్థానం పొందారు. కొణిదల నందిని



క్విజ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. గైడ్ టీచర్‌గా భౌతికశాస్త్ర స్కూల్ అసిస్టెంట్ వివిఎస్ రామాంజనేయులు వ్యవహరించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని కె.వి.లక్ష్మి,ఎస్ఎంసి చైర్మన్ రాధాకృష్ణ,గ్రామ సర్పంచ్ శివశంకర్,ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# భక్తుల భద్రతకు పెద్ద పీట వేస్తాం

-దేవాలయాల్లో భక్తులకు ప్రశాంతవాతావరణాన్ని కల్పిస్తాం
-దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి
-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** ప్రశాంతత కోసం దేవాలయాలకు వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించడంతోపాటు, దేవాలయాల్లో ప్రశాంత వాతావరణం ఉట్టిపడేలా చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో సుమారు రూ.50లక్షల దాతల విరాళాలతో నిర్మించిన అతిథి గృహాన్ని బుధవారం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ దేవాలయాల పరిసరాలు అన్ని శుభ్రంగా ఉండేవిధంగాను, దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రశాంతవాతావరణంలో భగవంతుని దర్శన భాగ్యాన్ని కల్పించేందుకు ఇక్కడి అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు.



ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని, అయితే ప్రభుత్వంతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉంటే దేవాలయాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. దేవాలయాల్లో అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. అతిథి గృహాల నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేవాలయంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలన్నారు. తొలుత ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు రొంపిచర్ల రాజా కృష్ణమాచార్యులు, కృష్ణమాచార్యులు, ఫణికుమార్, కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ చీమకుర్తి నాగభూషణం(అచ్చియ్య), సుధీర్, తోటకూర నరేష్, శెట్టి లింగేశ్వరరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజి సాహెబ్,తానికొండ దుర్గయ్య, తానికొండ సాయి తదితరులున్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

### -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** అన్నదాతకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ నెల 13న జరిగే అన్నదాతకు అండగా వైఎస్సార్సీపి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు. అందుకు సంబంధించిన గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద రైతులతో ర్యాలీగా వెళ్ళి



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, నాయకులు వట్టిప్రోలు రంగారావు, షేక్ నాజర్, దేవరకొండ గోపి, ముక్కాల విజయబాబు, చుండూరు వీరయ్య, షేక్ మహమ్మద్(మామ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు మంజూరు చేయాలి

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరుజిల్లా నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి షేక్ ఖాజావలి ని కలిసి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 10వ తేదిన వచ్చినా వేతనాలు అందలేదని, త్వరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వేతనాలు చెల్లించే విధంగా కృషిచేయాలని వినతిపత్రం అందజేశారు. అర్హులైన విఆర్ఓలను సీనియర అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. విఆర్ఏలను కూడా వీఆర్వోలుగా



పదోన్నతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. డిఆర్ఓ ఖాజావలి స్పందించారని తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీస్కెళ్ళి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వారి ఖాతాల్లో జమయ్యే విధంగా కృషిచేస్తానని తెలిపినట్లు చాంద్ భాషా పేర్కొన్నారు. అర్హులైన వీఆర్వోలను సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించడానికి సమానత్వం చేస్తున్నామని డిఆర్ఓ వెల్లడించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, అర్ అండ్ బి సంఘ నాయకులు రాజు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కమీషన్ పని ప్రారంభించడం అభినందనీయం

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** 30సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఆశలు పోస్తూ ఇటు సుప్రీంకోర్టు తీర్పు అటు రాష్ట్రప్రభుత్వం వర్గీకరణ అమలుకు ఏకసభ్య కమిషన్ వేయడం ఆ కమీషన్ తన పనిని ప్రారంభించడం ఎంతో అభినందనీయమని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. స్థానిక అన్నపూర్ణ కాంప్లెక్స్‌లోని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ సిటి కార్యాలయంలో కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ త్వరలో ఏకసభ్య ఎస్సీ కమిషన్ అన్ని జిల్లాలో నిర్దిష్ట కాలవ్యవధిలో పర్యటించి అందరూ అభిప్రాయాలను లిఖితపూర్వకంగానే కాకుండా మౌఖికంగా కూడా సేకరించే అవకాశం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ నివేదిక రెండునెలల వ్యవధిలో రాష్ట్రప్రభుత్వానికి చేరుతుందనే ఆశాభావాన్ని ఏసుబాబు మాదిగ ఈ సందర్భంగా వ్యక్తంచేశారు. ఎస్సీ కులాల్లోని అందరికి వర్గీకరణ ద్వారా సమాన సామాజిక న్యాయం జరుగుతుందనే నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలోనే అప్పట్లో ఎస్సీ వర్గీకరణ జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు శివమ్మ, ఉపాధ్యక్షురాలు కమలమ్మ, గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ, నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ్‌మాదిగ, వన్ టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ, వన్‌టౌన్ ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ చెందుమాదిగ, టూ టౌన్ ఉపాధ్యక్షులు ఇనుబర్ల సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కి రూ.25వేల విరాళం అందజేత

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** స్థానిక వెంగళరావునగర్‌లోని నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాల కు జనసేన నాయకులు బందెల నవీన్ పాఠశాల అభివృద్ధి కొరకు రూ.25,000లు విరాళంగా ఇచ్చారు. డిసెంబర్ 7న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా హాజరైన మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి చేతుల మీదుగా విరాళం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ తాను నివశించే ప్రాంతంలో ఉన్న ప్రభుత్వపాఠశాల అభివృద్ధికి ఈ విధంగా విరాళం అందించిన నవీన్‌కు అభినందనలు తెలిపారు. బందెల నవీన్‌ను స్ఫూర్తిగా తీసుకొని



అనేకులు ముందుకు రావాలన్నారు. అలాగే మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ నవీన్‌కు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేరకలపూడి రమేష్, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా నవీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానన్నారు.

## వీధి దీపాలకు స్విచ్‌లు ఏర్పాటు చేసుకోండి : విద్యుత్ ఏఈ

**వార్త కథనానికి స్పందన**

**కారంపూడి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్న వైనంపై 'ప్రభాతవార్త'లో 'పగలంతా నిద్ర ఉండటం లేద్ను' శీర్షికన కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన విద్యుత్తు ఏఈ తమ సిబ్బందితో గ్రామాల్లో పరిశీలన చేశారు. గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన లైట్లకు ఎక్కువశాతం స్విచ్‌లు లేవని, వాటిని వెంటనే పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిరంతరం లైట్లు వెలగడం వల్ల లైట్లు కాలపరిమితి తగ్గడంతోపాటు, విద్యుత్తు ఖర్చు ఎక్కువవుతుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆన్ ఆఫ్ మెయిన్ స్విచ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వారం రోజుల్లో తగు చర్యలు తీసుకోకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ పంచాయతీలకు విద్యుత్తు శాఖ నోటీసులు జారీ చేసింది.

## 21, 22 వార్డుల్లో పర్యటించిన మునిసిపల్ చైర్మన్

**మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త:** పట్టణంలోని 21, 22 వార్డులను మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.



21వ వార్డు నుంచి కొత్తపల్లి వరకు ఉన్న టర్నింగ్ కల్వర్టు పైపులైను మరమ్మతులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,డిసెంబర్11,ప్రభాతవార్త:** ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలో సెమీ క్రిస్మర్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రీస్తు శాంతి సందేశాలను దైవసేవకులు క్రిస్టఫర్ అందించారు. జీ.వీ మాట్లాడుతూ క్రైస్తవ సమాజాభివృద్ధికి అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



వినుకొండలో క్రైస్తవ సంఘాల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు.

## మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి

### -మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

**కొల్లిపర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో వైద్యాధికారులు పామిలీ ఫిజీషియన్



కాన్సెప్ట్ నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని అధికంగా తీసుకోవాలన్నారు. నిల్వఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ..షుగర్ ఉన్నవారు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ సరళ,ఎఎన్ఎమ్ జ్యోతి,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం కూల్చివేతపై విజిలెన్స్ అధికారుల విచారణ

**బెల్లంకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని మన్నేసుల్తాన్‌పాలెం గ్రామంలో శివాలయంలో కూల్చివేతపై బుధవారం విజిలెన్స్



అధికారులు విచారణ చేశారు. దేవాదాయశాఖ అధికారులు కె.వి.శ్రీనివాస్, వీరాంజనేయులు, లీలావతి, వెంకటేశ్వరరెడ్డి విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన అక్కల సుబ్బారెడ్డి, బలరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సైదారెడ్డి, హనుమంతరావులు అధికారులకు వివరాలు తెలియజేశారు. గతంలో ఆలయ అధికారులుగా విధులు నిర్వహించిన రామకోటిరెడ్డి, సత్య నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డిలపై ఫిర్యాదులు అందడంతో విచారణ జరుగుతుందని తెలిపారు. దేవాదాయశాఖ అనుమతి లేకుండా రామలింగేశ్వరస్వామి మూలవిరాట్‌ను, శివలింగాన్ని జేసిబిల సహాయంతో తొలగించడం జరిగిందన్నారు. శివలింగం క్రింద ఉన్న బంగారు నాణెలు, వజ్రాలు, శంఖుచక్రాలను అపహరించారని గ్రామస్తులు ఆరోపించారు. పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుందని విజిలెన్స్ అధికారులు తెలియజేశారు.

## నేడు సత్తెనపల్లిలో జాబ్ మేళా


**సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి తమ్మాజీరావు బుధవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే జాబ్ మేళాకు 10 వ తరగతి, ఇంటర్, ఐటిఐ చదివిన విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. 18-40 సంవత్సరాలలోపు వయస్సు ఉన్నవారు జాబ్ మేళాకు అర్హులన్నారు. స్టడీ సర్టిఫికెట్‌లతో పాటు ఆధార్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో మేళాకు హాజరు కావాలన్నారు. వివరాలకు : 8074393466ను సంప్రదించాలన్నారు.

## నేడు ఉచిత కంటి పరీక్షా శిబిరం

**సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో ఉచిత కంటి పరీక్షా శిబిరం జరుగుతుందని అధ్యక్షులు కె.అనీల్‌కుమార్ బుధవారం తెలిపారు. న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ రామలింగారెడ్డి, వారి సిబ్బంది కంటి పరీక్షలను నిర్వహిస్తారని అనీల్‌కుమార్ తెలియజేశారు.

## సినీనటుడు మంచు మోహన్‌బాబును అరెస్టు చేయాలి


**మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త:** మీడియా ప్రతినిధులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన సినీ నటుడు మంచు మోహన్‌బాబును అరెస్టు చేయాలని ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు శ్రీరామమూర్తి, కార్యవర్గం బుధవారం డిమాండ్ చేశారు. మోహన్‌బాబు కుటుంబంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సంఘటనలను సమాజానికి తెలియజేయాల్సిన గురుతర బాధ్యత మీడియాపై ఉందన్నారు. సెలబ్రిటీల విషయంలో ఏం జరుగుతుందో తెలుసుకోవవాలనే ఆసక్తి ప్రజల్లో ఉంటుందన్నారు. అందులో



భాగంగానే విధులు నిర్వర్తించడానికి వెళ్లిన టీవీ9 ప్రతినిధిపై మోహన్‌బాబు విచక్షణా రహితంగా దాడికి పాల్పడటం అమానుషమని తీవ్రంగా ఖండించారు. దాడి దృశ్యాలు చూస్తుంటే మోహన్‌బాబు విచక్షణ కోల్పోయి మీడియా ప్రతినిధి పట్ల ఎంత దారుణంగా వ్యహరించారో స్పష్టంగా తెలుస్తోందన్నారు. వాటిని పరిగణనలోకి తీసుకుని తక్షణమే మోహన్‌బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాచర్ల బస్టాండ్ నుంచి సాగర్ రింగురోడ్డు వరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలు మీడియా ప్రతినిధులు, విలేకరులు, సానుభూతిపరులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి : డీఎస్పీ జగదీష్

**కారంపూడి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** స్థానిక పోలీసు స్టేషన్‌ను బుధవారం గురజాల డీఎస్పీ జదీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుండా లన్నారు. పోలీసు స్టేషన్లోని పలు రికార్డులను, లాకప్‌లను పరిశీలించారు. ఎపెండింగ్ కేసులను పరిష్కరించాలని సీఐ శ్రీనివాస్, ఎస్సై వాసుకు ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల గురించి ఎస్సై వాసును వివరాలు



అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కిశోరి వికాసంపై శిక్షణ

**రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కిశోరి వికాసంపై శిక్షణా తరగతులను నిర్వహించారు. జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పి.డి. ఉమారాణి, డిసిపిఓలు పాల్గొని మాట్లాడారు. హయ్యర్ ఎడ్యుకేషన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కెజిబివి ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిక్షణా తరగతులకు హాజరయ్యారు. బాల్య వివాహాల నిరోధకచట్టం - పోషకాహారం, బాలల హక్కులు, ఫోక్సో యాక్ట్, స్వీయరక్షణ, యోగా, హెల్త్, ఎడ్యుకేషన్, దత్తత తదితర అంశాలపై శిక్షణ నిర్వహించి అధికారులు వివరాలను వారికి తెలిపారు.

# సామాజిక సేవ స్ఫూర్తి ప్రధాత రంజన్‌బాబు

## -మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** పేద ప్రజల విద్య ఆర్థిక సామాజిక రంగాల అభివృద్ధికొరకు కృషిచేసిన సామాజిక సేవ స్ఫూర్తిప్రదాత,మహనీయుడైన డాక్టర్ రంజన్‌బాబు పేరుమీద రేడియో రంజన్ స్థాపించడం సంతోషదాయకమని మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు.స్థానిక సంతోష్‌నగర అరనాల్డ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రేడియో రంజన్ 7వ వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొని డొక్కా ప్రసంగించారు.




కార్డు సంస్థ ద్వారా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివనీ,గ్రామీణ నిరుపేద విద్యార్థులకు విద్యను అందించి, ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన సామాజికవేత్త డాక్టర్ రంజన్‌బాబు అని కొనియాడారు.రేడియో రంజన్ 90.4ఎఫ్‌ఎం ద్వారా తమ సేవలను ప్రజలకు అందజేస్తూ ప్రజలకు ఉపయోగకరమైన సేవలు అందిస్తూ అందర్ని అలరిస్తుందని మాణిక్యవరప్రసాద్ అన్నారు.డిస్ట్రిక్ట్ లీగల్ అథార్టి సర్వీస్ అసోసియేట్ సెక్రటరీ టి.లీలావతి మాట్లాడుతూ,లోక్ అదాలత్ విషయాలను తెలియని వారికి కూడా రేడియో రంజన్ తెలియజేసి తద్వారా న్యాయ లబ్ది పొందేలా మాకు సహకరిస్తుందన్నారు.కార్యక్రమంలో వెడ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.స్వర్ణలతాదేవి,రేడియో రంజన్ డైరెక్టర్ ఎం.సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.ముఖ్యఅతిధులు డొక్కా మాణిక్య వరప్రసాద్ లీలావతి చేతుల మీదుగా,రేడియో రంజన్ అవార్డు గ్రహీతలైన,వడ్లమాని రాజ్యలక్ష్మి,వెలుగురి లక్ష్మిశ్వేత,బత్తుల అనిల్‌కుమార్,ఘంటసాల ప్రభాకర్ బాబు,తదితరులకు అవార్డ్సు ప్రధానం చేశారు.కార్యక్రమ ఆరంభంలో విద్యార్థుల స్వాగత నృత్యం ఆహుతులను అలరించింది.కార్యక్రమంలో దీనమ్మ,ప్రశాంతి,సరోజిని,సాయిలక్ష్మి,శ్రీలక్ష్మిప్రసన్న,సంధ్య గిరిష్ శ్రోతలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ నిర్మిత మహాద్భుతానికి 70ఏళ్ళు

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మణిహారమై నాగార్జున సాగర్ బహుళార్ధక సాధక ప్రాజెక్టు భారతదేశం సగర్వంగా తలెత్తుకునేలా చరిత్ర పుటల్లో నిలుస్తుందని అవగాహన సంస్థలోజరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ అన్నారు.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో మానవ నిర్మిత మహాద్భుతానికి 70ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్య క్రమాన్ని అవగాహన సంస్థ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ మానవ మేదస్సు కు శాస్త్రీయత తోడైతే మహాద్భుతాలు సృష్టించవచ్చని,దానికి అంకితభావం జోడైతే మానవాళికి మహోన్నతమేలు జరుగుతుందని నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిరూపించిందన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ విదేశీ ఇంజనీర్ల సాంకేతిక పరిజ్ఞానంతో నిమిత్తం లేకుండా భారతీయ ఇంజనీర్లు తమ ప్రతిభా పాటవాలతో మొట్టమొదటి సారిగా నాగార్జునసాగర్ ఆనకట్టను అద్భుతంగా ఇక ్కడిమట్టి గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటారన్నారు.1955డిసెంబర్ 10న జవహర్‌లాల్ నె హ్రూ ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపనచేశారన్నారు.కార్యక్రమంలో జనార్ధన్‌రావు,పీటర్,తదితరులు ప్రసంగించారు.

# నేటి నుంచి ఆధార్ క్యాంపు

**చెరుకుపల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేదీ నుంచి మండలంలోని వెలుగు కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుబానీ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పిల్లలకు తల్లిదండ్రుల ఒరిజినల్ ఆధార్‌కార్డులు తీసుకుని క్యాంప్‌కు వస్తే 5 సంవత్సరాలలోపు వయస్సుకల పిల్లలకు ఆధార్‌నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని మండలంలో ఎవరైనా ఆధార్ ఎన్‌రోల్ కానివారు ఎవరైనా ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మండలంలో పొలం పిలుస్తోంది

**నకరికల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మండల వ్యవసాయ అధికారి కె.దేవదాసు ఆధ్వర్యంలో రూపెనగుంట్ల, తురకపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రబీలో సాగు చేస్తున్న పంటల గురించి వారు మాట్లాడారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి పంటను నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్‌భీమాయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

**గుండ్లపల్లి గ్రామంలో పంటకోత ప్రయోగం...**

మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఆంజనేయులు అనే రైతుకు చెందిన వరి పొలంలో 25 చదరపు మీటర్ల పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. 17.540 కేజీల దిగుబడి రావడంతో ఎకరం పొలానికి 37 బస్తాల వరకు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అధికారులు పి.మాలతీదేవి, గోపి, ప్రసన్నకుమార్, సంధ్యారాణి పాల్గొన్నారు.

# యోగానంద లక్ష్మీనృశింహస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మి నృశింహస్వామి శ్రీనుబాబు, ఎం.వెంకటరమణల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్‌కు చెందిన దంపతులు స్వామివారి ఆలయానికి చేయూతనిచ్చారు. వారి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని దేవస్థాన కమిటీ తరుపున ఆకాంక్షించారు.



**వాసవి స్టీల్స్ అధినేత రూ.5,00,116లు విరాళం అందజేత...**

నరసరావుపేటకు చెందిన వాసవి స్టీల్స్ అధినేత చిలకల రామకృష్ణ రూ.5,00,116లను యోగానంద దేవాలయ రాతి నిర్మాణానికి తిరుమలశెట్టి లక్ష్మీనృశింహస్వామి దేవాలయ నిర్మాణానికి స్వర్ణకుమారి – హనుమంతరావులు బుధవారం అందజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు వారికి రూ.లక్ష 116లను అందించారు. ధన్యవాదాలు తెలియజేశారు. భక్తులు ఆలయ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కోవూరు శివ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# లాయల్ లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్‌లో సెమిక్రిస్మస్ వేడుకలు

**విజయపురిసౌత్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** యేసుక్రీస్తు లోక రక్షకుడని, సకల మానవాళి పాప విమోచకుడని ప్రాణం ఇవ్వడానికి తనను తాను త్యాగం చేసుకున్నాడని లోకానికి వెలుగు ఇచ్చాడని, జ్ఞానులవలె విలువైన హృదయం దేవునికి కానుకగా ఇవ్వాలని రెవరెండ్ పాస్టర్ కొండ డేనియల్ శ్యాంబాబు అన్నారు. విజయపురిసౌత్‌లోని లాయల్ లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ ఆలయంలో మానవసేవా సమితి అధ్యక్షుడు పలుకూరి జోసెఫ్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అనంతరం పాస్టర్ డేనియల్ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, శాంతి యేసుక్రీస్తు సందేశం. క్రైస్తవం అనేది మతం కాదు జీవన విధానం. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటలు పాటిస్తే సమాజంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావుండదని ప్రపంచ శాంతి నెలకొంటుందన్నారు. యేసుక్రీస్తు జననం గురించి, యేసు బోధనల గురించి, యేసు చూపిన మార్గం సర్వమానవాళికి అనుసరణీయమని అన్నారు. అనంతరం ఆదరణ మానవ సేవా సమితి అధ్యక్షులు జోసెఫ్ బాబు ఆధ్వర్యంలో కేకు కటింగ్ చేశారు. క్రిస్మస్ పాటల ఆరాధన, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయరావు, కోటేశ్వరరావు, ఫ్రాన్సిస్ స్కాట్, కె.కోటేశ్వరరావు, నీలం రమ్య, జి.తిమోతి, ఎం.మోహన్, కె.కోటేశ్వరరావు, బీర్నెడి కుమార్, ఎం.రవి, వీరారెడ్డి, శివకుమార్, సంఘపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పివిఆర్ జెడ్పిహెచ్‌ఎస్ ఎడ్లపల్లికి ఓవరాల్ చాంపియన్‌షిప్

**గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో కెఆర్ ఫోకస్ ఐఏఎస్ అకాడమీ గుంటూరు సౌజన్యంతో స్థానిక బి.ఆర్.స్టేడియంలో జరిగిన జిల్లా క్రాస్‌కంట్రీ పోటీల్లో ఎడ్లపల్లికి చెందిన ఎస్‌పివిఆర్ జెడ్పిహెచ్‌ఎస్ క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుపొందారు.



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక అరండల్‌పేట ఎలిలిని కె.ఆర్ ఫోకస్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ఎస్.కోటేశ్వరరావు వచ్చి విజేతలకు మెడల్స్, ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుడు తనకు కోచింగ్ ఇచ్చిన కోచ్‌పట్ల గౌరవం ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్ సంఘానికి కలిసి పని చేస్తామన్నారు. క్రీడాకారులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు కీర్తిప్రతిష్టలను తీసుకురావడానికి కృషిచేయాలని ఆయన కోరారు. కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీల నుండి జిల్లాజట్టును ఎంపికచేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శరత్‌బాబు, శేషుబాబు, నాని, ఆనంద్‌కుమార్ అరుణ్‌కుమార్, సాంబశివరావు, రాజమోహన్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

# చౌకధరల దుకాణాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**పెనమలూరు,డిసెంబరు11 ప్రభాతవార్త :** ప్రస్తుతము అమలులోఉన్న నియమనిబంధనల ప్రకారం పెనమలూరు మండలంలో ఖాళీగాఉన్న చౌకధరల దుకాణములు నిర్వహించుటకు అర్హులు అయిన అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి ఒకప్రకటనలో తెలిపారు. ఇంటర్ చదివిన 40సంవత్సరములలోపు వయస్సు కలిగిన అర్హులైన వారు ఈ నెల 29వతేది ఉదయం ఉయ్యూరు జిల్లాపరిషత్ హైస్కూల్ నందు జరిగే వ్రాతపరీక్షకు హాజరు కావాలని పెనమలూరు తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.

# ప్రతి పదిమంది మహిళల్లో ఒకరికి పిసిఓడి

## -శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాల్లో విద్యార్థులకు అవగాహన

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** పాలి సిస్టిక్ ఓవేరియన్ డిసీస్ (పిసిఓడి) తో ఇబ్బందిపడుతున్న వారు రోజురోజుకు పెరుగుతున్నారని,ఆశ్చర్యంగా బాధితుల్లో 70శాతం మందికి ఈ వ్యాధి ఉన్నట్లే తెలియదని



ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ భారతి ప్రసన్న తెలిపారు.శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాల,ప్రకృతి యోగా సంజీవని ట్రస్ట్,చైతన్య వాహిని సొసైటీ మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తాధ్వర్యంలో శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ భారతీ ప్రసన్న మాట్లాడారు.పిసిఓడి లక్షణాలు, అందుకుగల కారణాలు,నివారణ కొరకై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థినులకు వివరించారు.పిసిఓడిని అశ్రద్ధ చేస్తే సంతాన లేమి,షుగర్,బిపి,క్యాన్సర్ లాంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.షుగరు,ఉప్పు,మైదా లాంటి పదార్థాలను తగ్గించుకుంటూ కూరగాయలు పండ్లతో కూడిన సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఆ పిమ్మట విద్యార్థులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, పాటించాల్సిన నియమాలు గురించి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిసిఓడి సమస్యలు తలెత్తకుండా నివారించే యోగాసనాలను కోఆర్డినేటర్ పి.రామరత్తయ్య విద్యార్థినులకు వివరించారు.ఆర్థిక ఇబ్బందులుగల విద్యార్థినులకు మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ తరపున వైద్యులు సూచించిన మందులను ఉచితంగా అందజేయనున్నట్లు మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయరెడ్డి తెలిపారు. మానవత,ప్రకృతి యోగా సంజీవని ట్రస్ట్ మరియు చైతన్యవాహిని సొసైటీ సంయుక్తాధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మానవతా చైర్మన్ పావులూరి రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శారదా విద్యానికేతన్ ఈవో టి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛంధ సంస్థలు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రిన్సిపాల్ కోటిరత్నం మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత చదువుల్లో రాణిస్తారని ఎట్టి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పౌష్టికాహారంతో పాటు సమతుల్యతతో కూడిన ఆహారాన్ని తీసుకున్నప్పుడే మంచి ఆరోగ్యం సమకూరుతుందన్నారు.చిన్నపాటి అనారోగ్య సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి తక్షణ వైద్యసహకారాన్ని పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.కోటిరత్నం విద్యార్థులకు సూచించారు.మానవతా సభ్యులు విజయలక్ష్మి ,రెహమాన్,ఆలా అనంత రామయ్య, గాజుల లక్ష్మీనారాయణ,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిఎం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** విద్యార్థి విజ్ఞాన మంథన్ పేరుతో కేంద్రప్రభుత్వం నిర్వహించిన ప్రతిభా అన్వేషణ పరీక్షలో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ హాస్టల్ బ్రాంచ్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి వక్కపట్ల సోమశేఖర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.పాఠశాల ప్రిన్సిపాల్ సత్యరామ్,సుధాకర్,పుల్లారావును ఈ సందర్భంగా సోమశేఖర్‌ను అభినందించారు.సోమశేఖర్ ఈనెల 15వ తేది రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నారని తెలిపారు.గతంలో వి.సోమశేఖర్ జాతీయస్థాయి వివిఎం లో ఐఎస్‌టిఎస్‌ఈ పరీక్షల్లో జాతీయస్థాయిలో పాల్గొనడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు సోమశేఖర్‌ను అభినందించారు.

# ఎల్ఐసి ఏజెంట్స్ 15వ సర్వసభ్య సమావేశం

**గుంటూరు విద్య,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** లైఫ్ ఇనూస్రెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గుంటూరు సిఏబి 706బ్రాంచి ఏజెంట్స్ 15వ సర్వసభ్య సమావేశం జయగ్రాండ్ సమావేశ మందిరంలో జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆలిండియా లీయాఫి సెక్రటరీ జనరల్ భీమిశెట్టి మార్కండేయులు హాజరై ఏజెంట్ల సమస్యల పరిష్కారాల అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.సమావేశానికి సిఏబి బ్రాంచ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ ఐకమత్యంలోనే ఏజెంట్లు సమస్యలను పరిష్కరించుకోగలరని ఆ దిశగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సిఏబి బ్రాంచ్ గుంటూరు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పులివర్తి సుబ్బారావు,సెక్రటరీగా ఎస్.జగదీష్,కోశాధికారిగా గార్లపాటి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. బ్రాంచ్ మాజీ నాయకులు పి.నాగేశ్వరరావు,సిహెచ్ వేంకటేశ్వర్లు,మాజీబ్రాంచ్ అధ్యక్షులు గుంటూరు పరిశుద్దరావులు కార్యక్రమంలో పాల్గొన్నారు.లీయాఫి డివిజన్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,సమ్మెట రాంబాబు,అరిగేకూటి రవీంద్రారెడ్డి,పసుమర్తి జగన్నాథం,సన్నాల రఘు,మాజేటి రామచంద్రరావు,పల్నాటి భావన్నారాయణ, కళ్ళం శ్రీనివాసరెడ్డి, ఎస్.శ్రీనివాసన్,తదితరులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

# ప్రతిరోజు ప్రతిఒక్కర్ని ప్రభావితం చేసేవి మానవహక్కులు

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** మానవ హక్కులనేవి సమానత్వం ,న్యాయానికి సంబంధించినవని,అవి ప్రతిరోజు ప్రతి ఒక్కర్ని ప్రభావితం చేస్తాయనటంలో సందేహం లేదని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో న్యాయవాది,మానవహక్కుల ఉద్యమనేత ముప్పాళ్ళ ప్రసాదరావు మాటాల్డుతూ ఐక్యరాజ్య సమితి ప్రకటించిన మానవహక్కుల సార్వత్రిక ప్రకటన అనేది ఐక్యరాజ్య సమితి చరిత్రలో మైలురాయి వంటిదన్నారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మానవహక్కులు,మన భవిష్యత్తు అనే అంశాన్ని ఈ ఏడాది మానవహక్కుల దినోత్సవంగా ప్రకటించారని మానవహక్కుల ప్రాముఖ్యత,ఔచిత్యాన్ని గుర్తించేటానికి ప్రతికూల మూసదోరణలు అపోహలను ఎదుర్కొనటానికి మానవ హక్కులకోసం ప్రపంచ ఉద్యమాన్ని పునరుజ్జీవింపచేయడానికి కార్యాచరణను సమీకరించడానికి ప్రతిఒక్కర్ని ఇప్పుడే ప్రేరేపించాలన్నదే ఈ థీమ్ సారాంశమన్నారు.కార్యక్రమంలో విశ్లేషకుల ఆర్.వి.సింగరయ్య,మల్లేశ్వరరావు,ఇంజనీర్ సదాశివమ్,తదితరులు ప్రసంగించారు.

# మామిడిపంట నమోదుకు 15న ఆఖరు తేదీ

**ఎ కొండూరు, డిశంబరు 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు విస్సన్నపేట మండలాల్లో మామిడి పంట సాగుచేసే రైతులు తప్పనిసరిగా వాతావరణం ఆధారిత మామిడి పంటకు భీమా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఎ కొండూరు మండల ఉద్యాన (హార్టీకల్చర్) ఆఫీసర్ బి.నరేంద్ర కుమార్ కోరారు. రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లాగిన్ ఓపెన్ కావడం వల్ల రైతులు తమ తోటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని హెచ్‌వో నరేంద్ర కోరారు. ఆధార్ కార్డు పొలం పాస్‌బుక్, బ్యాంక్ అక్కౌంట్ జిరాక్స్ రైతు సేవ కేంద్రంలో జారీ చేసే క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ రైతు ఫోన్ నెంబర్ పత్రాలతో మీ సేవా కేంద్రాల్లో గాని సిఎస్‌సి సెంటర్లో గాని మామిడి తోటలకు భీమా చేయించుకోవాలని మామిడి పంటకు ప్రీమియం చేయడం జరుగుతుందని హెచ్‌వో నరేంద్ర తెలిపారు. రైతు ప్రీమియం మండలం యూనిట్ ఎకరా రూ.2050/- మామిడి భీమాకు ఈ నెల 15న చివరి తేదీ అని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మండల హార్టీకల్చర్ ఆఫీసర్ బి నరేంద్ర కోరారు.

# సెంచురి మాట్రెసెస్ కొత్త స్టోర్ ప్రారంభం

**విజయవాడ, డిసెంబర్ 11, ప్రభాత'వార్త' :** విజయవాడలో సెంచురి మాట్రెసెస్ కొత్త ఎక్స్పీరియన్స్ స్టోర్‌ను సెంచరి ఫైబర్‌ప్లేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ, హోసన్నా మినిస్ట్రీస్ పిఎస్ రమేష్, పవన్ ఎంటర్‌ప్రైజెస్ బి చంద్రశేఖర్‌రావులు గౌరవ అతిథులుగా పాల్గొని బుధవారం ప్రారంభించారు. గవర్నర్‌పేట చల్లపల్లిబంగ్లావద్ద ప్రారంభమైన ఈ కొత్త స్టోర్ కస్టమర్లకు మెరుగైన అనుభవాన్నిస్తుందని ఈసందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఎటువంటి రసాయనాలు లేని సెంచరి మాట్రెసెస్ ఈ స్టోర్‌ప్రారంభం సందర్భంగా 15శాతం తగ్గింపు, రు.15వేల విలువైన ఉచిత బహుమతులను తమ కస్టమర్లకందిస్తామన్నారు.

# వైభవంగా గీతా జయంతి వేడుకలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట ప్రాంతంలో బుధవారం గీతా జయంతి వేడుకలను పలు విద్యాసంస్థలు, ఆలయాల్లో వైభవం గా నిర్వహించారు. పట్టణంలోని చేగు విద్యాల యంలో ఈవేడుకలను సంప్రదాయ బద్ధంగా కొనసా గించారు. ప్రిన్సిపాల్



రాయపూడి నరసింహారావు పర్యవేక్షణలో తెలుగు విభాగం నుండి వసంతలక్ష్మి గీతా జయంతి ప్రాముఖ్యత గురించి వివరించారు. భగవద్గీత ఒక మత గ్రంథం కాదని, ప్రపంచ మానవాళికి ఇహపరాలకు, మనిషి తనను తాను ఉద్ధరించుకునే రీతిలో భగవంతుని నుండి ప్రకటితమైన దివ్య సందేశమని అన్నారు. ఎల్‌కెజి విద్యార్థులు 12వ అధ్యాయం భక్తియోగంలోని శ్లోకాలను పఠించారు. చిన్నారులు ఏ లౌకయ కృష్ణుడిగా, కె రిత్విక్ అర్జునుడిగా, కెక అసుతోష్ హనుమంతునిగా సభలో అలరించారు. కార్యక్రమంలో తెలుగు విభాగ ఉపాధ్యాయులు వసంతలక్ష్మి, స్వర్ణలత, నళిని, శ్రీలక్ష్మి, అరుణ రోజా, ఉమాకుమారి, శేషశ్రీ, సీత, సౌభాగ్యలక్ష్మి, పావని, పద్మ పాల్గొన్నారు.

# ఆనందసాయి ఆలయంలో హోమం సామూహిక భగవద్గీత పారాయణ

**జగ్గయ్యపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆనందసాయి ఆలయంలో గీతా జయింతి సందర్భంగా శాంతి హోమం, సామూహిక భగవద్గీత పారాయణ కార్యక్రమాలను బుధవారం దివ్యంగా నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుండి నేటి వరకు ప్రతి రోజూ ఉదయం గం.9ల నుండి మధ్యాహ్నం గం.12ల వరకు భగవద్గీత 18 అధ్యాయములు పారాయణ కొనసాగించారు. కాగా మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం జగ్గయ్యపేట భగవత్ రామానుజ గోష్టి ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత పారాయణ నిర్వహించి, ఆలయంలో జరిగిన శాంతి హోమాల్లో భాగస్వాములయ్యారు.

# భక్తుల మెప్పు పొందేవిధంగా సిబ్బంది నడుచుకోవాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** దేవాలయంలోని సిబ్బంది భక్తుల మెప్పు పొందేవిధంగా నడుచుకోవాలని....లేదంటే పరిస్థితి మరోవిధంగా ఉంటుందని....సమయపాలన పాటించకుండా మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే కుదరదని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరించారు. పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాయాన్ని సందర్శించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. రిజిష్టరులో సంతకాలు పెట్టి మీ పనులు చేసుకొనేందుకు బయటకు వెళితే కుదరదని, దేవాదాయశాఖ నిబంధలు పాటించాల్సిందేనన్నారు. సిబ్బందిపై భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రశాంతత కోసం దేవాలయానికి వచ్చే భక్తుల విషయంలో మర్యాదగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వంలో ఏ విధంగా వ్యవహరించారో తమకు తెలియదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పక్కాగా నిబంధనలు పాటించాలిసిందేనన్నారు. విశ్వసనీయత, పారదర్శకతతో పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని చెప్పారు. సిబ్బంది తప్పని సరిగా డ్రస్ కోడ్ పాటించాలన్నారు. సమావేశంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్, నాయకులు ఆరె ప్రసాద్, లక్ష్మీనారాయణచౌదరి, పఠాన్ అహమ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

# ధ్వజస్థంభం శిథిలావస్థపై సమగ్ర విచారణ జరపాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ



వీరాంజనేయస్వామివారి దేవాలయంలో కొలువై వున్న దశావతారముల దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన ధ్వజస్థంభం శిథిలావస్థపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధికారులను ఆదేశించారు. 2022వ సంవత్సరం మార్చి 15న ధ్వజస్థంభం ప్రతిష్టిస్తే ఇంత తక్కువ కాలంలో శిథిలమవడంపై సమగ్ర విచారణ జరగాలన్నారు. అప్పట్లో కొత్త ధ్వజస్థంభం ప్రతిష్ఠించినప్పుడు పాత ధ్వజస్థంభంపై ఉన్న ఇత్తడి తొడుగు సుమారు 100కిలోలు ఏమైనట్లని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అధికారులను ప్రశ్నించారు. అందుకు అధికారుల వద్ద సరైన సమాధానం రాలేదు. అందుకు సంబంధించిన రికార్డులు కానీ, రశీదులు కానీ ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంధించిన ప్రశ్నలకు అధికారులు నీళ్ళు నమిలారు. పాత ఇత్తడి తొడుగు బయట వ్యక్తులకు ఇచ్చినప్పుడు ఎందుకు ఇచ్చారు...? ఎన్ని కిలోలు ఇచ్చారు...అందుకు సంబంధించి రశీదులు ఏమైనా ఉన్నాయా..? లేవా....? ఏమైనా ఆధారాలు ఉన్నాయా..? అని ప్రశ్నించారు. అయితే సిబ్బంది నుంచి ఏ ఒక్క ప్రశ్నకు సరైనా సమాధానం రాకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేవాలయం వద్ద ఆక్రమణలు తొలగింపు

పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త: తన షాపును ముందస్తు హెచ్చరికలు లేకుండా మునిసిపల్ అధికారులు కూల్చేశారని నవీన్‌కుమార్ విలేకర్ల ముందు వాపోయాడు. స్థానిక శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయం ముందు పూజా సామాగ్రి విక్రయించుకొంటూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. అధికారులు తమ షాపును తొలగించమని చెప్పి ఉంటే తానే తీసేసేవాడినని అయితే అధికారులు ముందస్తు



హెచ్చరికలు లేకుండా తమ షాపులు కూలదోసేశారన్నారు. దీంతో షాపులోని సామాగ్రి మొత్తం దెబ్బతినిపోయినట్లు చెప్పారు. అధికారులు ఇంకా అక్కడ షాపులున్నప్పటికీ వాటి జోలికి పోకుండా తన షాపునే కూలదోసేయడాన్ని బట్టి పక్షపాతంగా వ్యవహరించారని చెప్పారు.

**ఆక్రమణలు ఎక్కడున్నా తొలగిస్తాం: కమిషనర్ రమేష్‌బాబు**

స్థానిక వెయ్యి లింగాల స్వామి దేవాలయం వద్ద కాలువలపై ఉన్న ఆక్రమణలు మాత్రమే తొలగించామని, ఎవరి షాపులను తాము తొలగించలేదన్నారు. తాను స్వయంగా పలు మార్లు చెప్పానన్నారు. అయినప్పటికీ సంబంధిత షాపు యజమాని స్పందించలేదన్నారు. కాలువలపై ఆక్రమణలు చేసి వ్యాపారాలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. నిబంధనలు ప్రకారమే నడుచుకొంటామన్నారు. పట్టణంలోని షాపుల యజమానులు కూడా కాలువలను ఆక్రమిస్తే వాటిని కూడా తొలగిస్తామన్నారు. వ్యాపారస్తులు మునిసిపల్ అధికారులకు సహకరించాలని, ఆక్రమణలను వ్యాపారస్తులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు.

# మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి

## -ఎంపిపి భీమవరపు పద్మావతి

**కొల్లివర,డిసెంబరు 11 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలకు మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్పంచ్‌లకు..కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా




కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈవోపిఆర్‌డి భార్గవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పద్మావతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ఆర్థిక ప్రణాళిలో పొందుపరచాలన్నారు.అనంతరం పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పలు అంశాలపై సర్పంచ్‌లకు,కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ

**సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో భాగంగా సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు శిక్షణ జరిగింది. మండలస్థాయి అధికారులకు మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తైనట్లు ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సుస్థిర అభివృద్ధి, లక్ష్యాలను చేరుకోవడంలో కృషి జరగాలన్నారు. గ్రామాలలో చేపట్టాల్సిన ఆరోగ్య, సంరక్షణ చర్యల గురించి వివరించారు. బాల్య




వివాహాల నిరోధానికి చేపట్టాల్సిన చర్యలను తెలియజేశారు. టి.ప్రదీప్, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి కమిటీ సభ్యులుగా జవ్వాజి రామ్మోహన్‌రావు

**సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సహకారంతో సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులుగా జవ్వాజి రామ్మోహన్‌రావు నియమితులయ్యారు. బుధవారం ఆర్యవైశ్య ప్రముఖులు ఆయనకు సత్కారం చేశారు. జిల్లా మాజీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మిశివన్నారాయణ కార్యక్రమానికి అధ్యక్షత



వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యులకు పెద్దపీఠ వేస్తున్నారని సభ్యులు తెలిపారు.

# ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్‌కు రూ.50 వేలు ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలో రెండు రోజుల క్రితం ఇసుక లారీ ఢీకొన్న ఘటనలో కాలు కోల్పోయిన శ్రీనివాసరావుకు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణ్, వారి మిత్ర బృందం రూ.50 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి తమవంతు సహాయం చేశామని తెలియజేశారు. ప్రమాదంలో పూర్తిగా కాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు.



12-12Pg5.qxd:12-12Pg5.qxd 01/01/01 7:42 AM Page 1



# మమతకు పెరుగుతున్న మద్దతు!

## ఇండియా కూటమికి నేతృత్వం వహించాలని కోరుతున్న పలువురు నేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తానని చెప్పగానే తనకు కూటమినుంచి అన్ని పార్టీల నేతలు మద్దతు ఇవ్వడంపై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. కూటమిలోని పార్టీల నేతలు తన నాయకత్వంపై ఎంతో విశ్వాసంతో మద్దతు పలకడం పట్ల అందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ సైతం మమతా బెనర్జీ నాయకత్వానికి మద్దతు ప్రకటించారు. తనపట్ల ఎంతో గౌరవం ఉంచినందుకు ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో కొన సాగాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. తాను ఇండియా కూటమి సజావుగా ముందుకువెళ్లాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వంపై ఇదే అదనుగా విమర్శలు కూడా గుప్పించారు. ఇండో బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఒక అంగుళం కూడా మూతపడదని అలాగే జరిగితే మనకు ముందస్తు సూచనలుండేవని, ఇప్పటివరకూ అలాంటివేమీ లేవని ఈ అంశం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిదని, ఆదేశంలో మైనార్టీలుగా ఉన్న మన భారతీయులను రక్షించుకోవాల్సిన అవసరం మనపై ఉందని మమతా పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల తర్వాత ఇండియా కూటమి నేతలందరూ మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగే మొట్టమొదటిసమావేశం కావడంతో ఖచ్చితంగా అందరూ హాజరవుతారని భావిస్తున్నారు. హర్యానా, మహారాష్ట్రల్లో జరిగిన కాంగ్రెస్ ఓటమి తర్వాత ఇదే మొదటిసమావేశం అవుతుంది. బిజెపికి మద్దతుగాను ఎన్డీయేకు బయటినుంచి మద్దతిస్తూ వచ్చిన వైఎస్ఆర్‌స



పార్టీకూడా మమతా బెనర్జీకి మద్దతుపలకడంతో ఇండియా కూటమిలో మమతా నేతృత్వానికి భారీ మద్దతే లభిస్తున్నట్లు తెలుస్తోంది. శివసేన థాకరే నేత ప్రియాంక చతుర్వేది వ్యాఖ్యలతో మమతా నాయకత్వం తెరపైకి వచ్చింది. పశ్చిమబెంగాల్‌లో ఆమె విజయవంతంగా కొనసాగుతున్నారని, మంచి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని, ఆమె ఎన్నికల అనుభవం, పోరాట స్ఫూర్తి వంటివి కూటమికి అవసరం అవుతాయని అన్నారు.

థాకరే శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కూడా ఇదే వ్యాఖ్యలుచేసారు. కూటమిలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నామని అన్నారు. ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ కూడా మమతా దీదీకే వత్తాసుపలికారు. దేశంలో ఆమె ఒక ప్రముఖ నాయకురాలు అని అన్నారు. ఆమె పార్లమెంటుకు పంపించిననాయకులు కూడా ఎంతో సమర్థులని అన్నారు. లాలూప్రసాద్ కూడా తాము మమతా బెనర్జీకి మద్దతిస్తామని ప్రకటించారు.



# 172 దేశాల జిడిపి కంటే ట్రంప్ కార్యవర్గ సభ్యుల ఆస్తులే ఎక్కువ!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** ప్రపంచంలోనే సంపన్న దేశమైన అమెరికా తొలిసారి అత్యంత ధనికులైన పాలకులను చూస్తోంది. తాజాగా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తన కార్యవర్గంలో కీలక పదవుల్లో చాలా మంది బిలియనీర్లు స్థానం పొందారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన మస్క్ కూడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ అధిపతిగా బాధ్యతలు చూస్తున్నారు. ఇక యూఎస్ న్యూస్ సంస్థ మస్క్ ఆస్తులవిలువ 363.3 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టి ట్రంప్ కార్యవర్గంలో కుబేరుల సంపదను కలిపి చూస్తే 382.2 బిలియన్ డాలర్లు అని తేలింది. ప్రపంచంలో 172 దేశాల జిడిపి కంటే ట్రంప్ కార్యవర్గంలోని బిలియనీర్ల ఆస్తులే ఎక్కువ. 2016లో ట్రంప్ పదవిలోకి వచ్చిన వేళ ఆయన కార్యవర్గంలోని సభ్యులు ఆస్తుల విలువ కేవలం 6.2 బిలియన్ డాలర్లే. ఇక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా కుబేరుడు. ఆయనకు రియల్ ఎస్టేట్, హోటల్స్, సోషల్ మీడియా ఇలా పలురకాల వ్యాపారాలున్నాయి. డిసెంబర్ 10 నాటికి ఆయన సంపద 6.2 బిలియన్ డాలర్లు. తాజాగా బ్లూమ్‌బెర్గ్ సూచీ ప్రకారం మస్క్ సంపద ఒక్క రోజులోనే 8 బిలియన్ డాలర్లు పెరిగి 384 బిలియన్ డాలర్లకు చేరింది. మరో 16 బిలియన్ డాలర్లు పెరిగి 384 బిలియన్ డాలర్లకు చేరింది. మరో 16 బిలియన్ డాలర్లు పెరిగితే అతడు 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన మొట్టమొదటి సంపన్నుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఈ ఒక్క సంవత్సరమే మస్క్ సంపద దాదాపు 155 బిలియన్ డాలర్లకు పెరిగింది. వారెన్ స్టీఫెన్స్ ఆస్తుల విలువ 3.4 బిలియన్ డాలర్లు. విద్యాశాఖ మంత్రి లిండామెక్‌మాన్ వరల్డ్ రెజ్లింగ్ ఫెడరేషన్ సహ వ్యవస్థాపకురాలు. నాసా అడ్మినిస్ట్రేటర్‌గా ట్రంప్ ఎంపిక చేసిన జరాడ్ ఇస్సాక్‌మన్ ఓ క్రెడిట్ కార్డ్ ప్రాసెసింగ్ కంపెనీ సిఇఒ. వాణిజ్య మంత్రి హోవర్డ్ లుత్నిక్ బ్రోకరేజ్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ కాంటోర్ ఫిట్జెరాల్డ్ అధిపతి. వివేక్ రామస్వామి సంపద 1 బిలియన్ డాలర్లు. మిడిల్ ఈస్ట్‌కు ప్రత్యేక ప్రతినిధిగా ట్రంప్ నియమించిన స్టీవెన్ విట్‌కాఫ్ రియల్ ఎస్టేట్ దిగ్గజం. అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటీరియర్‌కు నేతృత్వం వహించనున్న డౌగ్ బర్గమ్ ఆస్తి 1 బిలియన్ డాలర్లు.



# సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి చర్యలు తీసుకొంటాం

### తైవాన్ చుట్టూ సైనిక మొహరింపులపై స్పందించిన చైనా

**బీజింగ్, డిసెంబరు 11:** తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి. తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకొంటామని చెప్పింది. వేర్పాటు వాద కార్యకలాపాలను ఏ మాత్రం సహించమని పేర్కొంది. చైనాలోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూతైవాన్ వేర్పాటువాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తమంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశసార్వభౌమత్వాన్ని కాపాడటానికి, తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పిఎల్ఎ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజులపాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆ మేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనావేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. తైవాన్ రక్షణ మంత్రి స్పందిస్తూ గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది. గతంలో చైనా చేసిన యుద్ధ విన్యాసాల కంటే ఇది తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది.



# ప్రతిపక్ష వ్యతిరేకిగా రాజ్యసభ చైర్మన్

## పక్షపాత వైఖరివల్లే విధిలేక అవిశ్వాసం నోటీస్

### ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** రాజ్యసభ చైర్మన్ స్థానంలో జగదీప్ ధనకర్‌ప్రతిపక్షాలకు వ్యతిరేకిగా మారారని అందువల్లనే తప్పనిపరిస్థితుల్లోనే ఆయనపై అవిశ్వాసం నోటీసులు జారీచేసినట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తెలిపారు. సభలో పక్షపాత ధోరణితో పనిచేస్తున్నారని అందువల్లనే ఈచర్యలకు రావాల్సి వచ్చిందని అన్నారు. ధన్‌కర్ చర్యలు ఏకపక్షంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. రాజ్యసభ చైర్మన్‌పై తమకు వ్యక్తిగత కక్ష ఎంతమాత్రం లేదని ఆయన ఏకపక్ష పోకడలవల్లనే తాము ఈచర్యలు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికే మేం నోటీసులు ఇచ్చామని, ప్రతిపక్షం ఇపుడు మాట్లాడేందుకు సిద్ధంగానే ఉందని, అందరం సమిష్టిగానే నిర్ణయం తీసుకున్నామని, చైర్మన్ తమకు ఎలాంటి ఆప్షన్ ఇవ్వకుండా వెళ్లిపోయారన్నారు. కీలక అంశాలు లేవనెత్తేందుకు గడచిన మూడేళ్లుగా ఆయన కనీసం తమకు అవకాశం ఇవ్వలేదని, అదే అధికార పార్టీ సభ్యుల నోటీసులను మాత్రం అనుమతిస్తున్నారని అన్నారు. చైర్మన్‌నుంచి మాకు రక్షణ లభిస్తుందని ఆశించామని, అధికార పార్టీ ఎంపిలకు మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తున్నారని చైర్మన్ స్థానంలో ఉండి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుంటే ఇక ప్రతిపక్ష వాణి ఎక్కడ వినిపిస్తుందని ఖర్గే అన్నారు.

వ్యక్తిగత అజెండాలకోసమో, వ్యక్తి గత సమస్యలు పరిష్కారం కోసమో నోటీసులు ఇవ్వలేదని ఆయన అన్నారు. నోటీసు ఇచ్చిన వెంటనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఎన్‌డిఎకు రాజ్యసభలో మెజార్టీ ఉందని, ఈ నోటీసును తిరస్కరిస్తామని అన్నారు. రాజ్యసభ చైర్మన్ తమకు మార్గదర్శి వంటివారని కాంగ్రెస్ పార్టీ కావాలనే పదేపదే ధన్‌కడ్ చైర్మన్ పదవిని కించపరుస్తూ వచ్చిందని అన్నారు. అలాగే బిజినెస్‌మాన్ జార్జిసోరోస్, సోనియాగాంధీకి ఉన్న లింకులను కూడా స్పష్టం చేయాలంటూ అధికారపక్షం నోటీసులు ఇస్తే అనుమతించారని ఇదెక్కడి పక్షపాతమని ఖర్గే ప్రత్యారోపణలు చేసారు. అధికారపక్షంనుంచి బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అయితే సభలో కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తులకు ఒక పరికరంగా ఉపయోగపడుతోందని దుమ్మెత్తిపోసారు. భారత ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ శంకించలేరని అన్నారు.

నడ్డాచేస్తున్నవన్నీ నిరా ధారమైన ఆరోపణలు విమర్శలని, ప్రజలను పక్కదారిపట్టించేందుకు బిజెపి ఆడుతున్న నాటక మని మండిపడ్డారు. జార్జిసోరోస్, సోనియా లింకులపై చర్చించేందుకు ఇచ్చిన అధికారపక్ష నోటీసును అనుమతించిన ధన్‌కఢ్ మణిపూర్ హింస, మసీదు సర్వే హింస, రైతుల నిరస నలపై చర్చించేందుకు నోటీసు ఇస్తే తిరస్కరిం చారని ఇదెక్కడి వివక్ష అని మండిపడ్డారు. మరో మార్గం లేనందువల్లనే మేం అవిశ్వాసం నోటీ సును అందచేసామని అన్నారు. నోటీసు ఇచ్చేందుకు 14 రోజుల వ్యవధి అవసరం అవుతుందని ఈ ఓటింగ్‌కు ఈ గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

# 'శాంతి' విజేత నడుపుతున్న దేశంలో అశాంతి

### బంగ్లాదేశ్ పరిస్థితులపై ఆరెస్సెస్ నేత సునీల్ అంబేకర్



**ముంబయి, డిసెంబరు11:** బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరుగుతుండటంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంప్రదింపులతోనే అక్కడి సమస్య పరిష్కారం కాదని ఆరెస్సెస్ నేత సునీల్ అంబేకర్ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన సకల హిందూ సమాజ్ సభలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. కేంద్రం గట్టిగా ప్రయత్నించి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. చర్చలతో సమస్యను పరిష్కరించవచ్చని నేను ఆశిస్తున్నా. అలా కుదరకపోతే మరొక పరిష్కారాన్ని కనుగొనండి. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి నడుపుతున్న దేశంలో శాంతి లేదు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను ఆయన ప్రస్తావించారు. బంగ్లాదేశ్ జెండాను అగౌరపరిచారనే ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్‌ను ఢాకా పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దానితీసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులూ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో ఓ న్యాయవాది మరణించారు. ఈ క్రమంలో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే విషయాన్ని భారత్ విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అక్కడి ప్రభుత్వానికి తెలియజేశారు.

ఇటీవల ఢాకా వెళ్లిన ఆయన ఆ దేశ విదేశాంగ శాఖ కార్యదర్శి మహమ్మద్ జషీమ్ ఉద్దీన్‌తో సమావేశమయ్యారు. తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్‌తోనూ మిస్త్రీ భేటీ అయ్యారు. ఈ భేటీ మరుసటి రోజే బంగ్లాదేశ్ దాడులకు సంబంధించిన నివేదికను బయట పెట్టింది. షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబర్ 22 మధ్య కాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు బంగ్లాదేశ్ పేర్కొంది. ఈ ఘటనకు సంబంధించిన కేసుల్లో 70 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది.

# గీతాపారాయణంతో గిన్నిస్ రికార్డు

**భోపాల్, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్, ఉజ్జయినిలో రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన గీతాపారాయణానికి ప్రపంచ గిన్నిస్ రికార్డు లభించింది. దీనికి లాల్‌ఫెరేడ్ మైదానం వేదిక అయింది. ఈ భగవద్గీత పారాయణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరయ్యారు. గీతా పారాయణానికి సుమారు ఐదువేల మంది భక్తులు హాజరయి గీతాపఠనం చేయడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో నమోదయింది. 11న గీతాజయంతి సందర్భంగా ఈకార్యక్రమం చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. ఇందులోభాగంగా ముఖ్యమంత్రి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ గీతా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై హర్షం వ్యక్తంచేసారు. భారత దేశంలో మాత్రమే కాకుండాప్రపంచ వ్యాప్తంగా ప్రజలు గీతాబోధనలు పాటిస్తున్నారని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో గీతాభవన్‌లు నిర్మిస్తామని అన్నారు. ఇకపై రాష్ట్రంలోని గోశాలలను రాష్ట్రప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరిగే అంతర్జాతీయ గీతా మహోత్సవ్‌లో మధ్యప్రదేశ్‌ను భాగస్వామిగా చేయాలని సిఎం కోరారు.

# గాజాపై ఇజ్రాయెల్ దాడులు

## 26 మంది మృతి

**జెరూసలెం, డిసెంబరు 11:** ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుస దాడులు పాలస్తీనా పౌరుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. తాజాగా గాజాలో టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 26 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ మేరకు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి ఇజ్రాయెల్ సరిహద్దులోని బీట్ లాహియాలో దాడులు జరిగాయి. దీంతో ప్రజలు స్థానభ్రంశం అయ్యారు. ఈ క్రమంలో ఆయా ప్రజలు ఆశ్రయం పొందుతున్న ఓ ఇంటిపైనా కూడా దాడి జరగడంతో 19 మంది మరణించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది ఉండటం గమనార్హం. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై దాడి జరిగింది. ఈ దాడిలో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు కమాల్ అద్వాన్ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అయితే



ఈ దాడికి సంబంధించి టెల్ అవీల్ ఎలాంటి ప్రకటన చేయలేదు. గత యేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మంది ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా తీసుకెళ్లింది. దాంతో ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు చేస్తోంది. టెల్‌అవీవ్ దాడులతో ఇప్పటివరకు 44 వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు అక్కడి ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ప్రైవేటు ఫైనాన్షియర్లా?

### బ్యాంక్ అధికారుల సమాఖ్య ప్రతినిధులతో రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** అదానీ అంశంపై పార్లమెంటులో చర్చజరగాలన్న డిమాండ్‌తో కొద్దిరోజులుగా విపక్షాలు చేస్తున్న ఆందోళనలు వినూత్న నిరసనలతో కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఎంపి లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌మాట్లాడుతూ కేంద్రంపై మళ్లీ విమర్శల దాడిచేసారు. తమ స్నేహితులకోసంమోడీ సర్కారు ప్రభుత్వ రంగ బ్యాంకులను అపరిమిత నిధుల వనరుగా ఉపయోగించడం ఇకనైనా నిలిపివేయాలని కోరారు.

అఖిలభారత బ్యాంకింగ్ అధికారుల సమాఖ్యకు చెందిన ప్రతినిధులతో రాహుల్ బుధవారం సమావేశం అయ్యారు. ఇందుకు సంబంధించి ఆయన ఎక్స్‌లో పోస్టు చేస్తూ ప్రజాప్రయోజనాల కంటే లాభాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒత్తిడికి గురిచేస్తున్నారని, దీనితో వారు సమర్థంగా ప్రజలకు సేవ చేయలేకపోతున్నారని అన్నారు. సిబ్బంది కొరత, క్లిష్టమైన పని వాతావరణం మధ్య నలుగుతున్న వారిని అసాధ్యమైన లక్ష్యాలు చేరుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. మహిళా ఉద్యోగులకు సమాన అవకాశాలు ఉద్యోగంలో పురోగతి కల్పించడంలేదని రాహుల్ ఆరోపించారు. ప్రతిభారతీయుడికోసం ప్రభుత్వరంగ బ్యాంకులు సేవలు అందించాలి. ఎంతోమందికి జీవనాడిలాంటి ఈ బ్యాంకులను మోడీ సర్కారు మాత్రం కొన్ని ధనిక శక్తివంతమైన సంస్థలకు ప్రైవేటు ఫైనాన్షియర్లుగా మార్చేసిందని, వారి మోసపూరిత స్నేహితులకు అపరిమిత నిధులు ఇచ్చే వనరులుగా ప్రభుత్వరంగ బ్యాంకులను చూడటాన్ని మోడీ ప్రభుత్వం ఇకనైనా మానుకోవాలని రాహుల్ దుయ్యబట్టారు. మరోపక్క రాహుల్ పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసారు. సభలో తనపై బిజెపినేతలు చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలనికోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ ఎంపి మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. సభా కార్యకలాపాలు కొనసాగాలనే మేం కోరుకుంటున్నామని సభలో చర్చ జరగాలని కానీ బిజెపి నేతలు మాత్రం ప్రతిపక్షంపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారన్నారు. నాకు వ్యతిరేకంగా వారు ఏమైనా చేసుకోనివ్వండి 13వ తేదీ పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరగాలని రాహుల్ పేర్కొన్నారు.



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిపోటీ

### కాంగ్రెస్‌తో పొత్తులు లేనేలేవ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఢిల్లీ అసెంబ్లీకి వచ్చేఏడాది తొలినాళ్లలోజరిగే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ ఒంటరిగానే పోటీచేస్తుందని ఆప్ జాతీయ కార్యదర్శివెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతో తాము ఎలాంటి పొత్తులు, అవగాహన లేకుండానే ఒంటరిగా పోటీచేస్తామని జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. పొత్తులు, అవగాహనకు ఎలాంటి ఆస్కారం లేదని ఆప్ తేల్చింది. మీడియాలో వస్తున్న వార్తలపై ఆప్ స్పందించింది. కాంగ్రెస్ పార్టీకి 15 స్థానాలు, ఒకటిరెండు స్థానాలు ఇతర ఇండియా కూటమి సభ్యులు, మిగిలిన స్థానాలు ఆప్‌కు కేటాయించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే వీటిని తీవ్రంగా పరిగణించిన ఆప్ అలాంటిదేమీ లేదని తేల్చిచెప్పింది. ఇండియా కూటమిలో ఆప్ సభ్యపార్టీగానే చేరింది. లోక్‌సభ ఎన్నికల్లో కలిసపి పోటీచేసినా అసెంబ్లీ ఎన్నికలకు మాత్రం స్వతంత్రంగా ఒంటరిగానే పోటీచేయాలనినిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్‌తోకలిసి పోటీచేసి ఒక్కసీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ వోట్‌షేరు 54.34 శాతంగా బిజెపికి సమాంతరంగా ఉన్నటికీ గెలుపు సాధించలేకపోయింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలపరంగా ఆప్ కాంగ్రెస్ పార్టీలు వేరువేరుగా పోటీచేసాయి. బిజెపి మొత్తం 48 స్థానాలను గెలిచింది.

# బాలివుడ్ నటుడి కిడ్నాప్, హింసలు

### రూ.2 లక్షలు కాజేసిన కిడ్నాపర్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** బాలివుడ్ నటుడు ముస్తాక్ ఖాన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఆతని వద్దనుంచి రెండు లక్షలు కాజేసారు. వివరాల్లోకి వెళితే వెల్కమ్, స్త్రీ2 చిత్రాల్లో నటించిన ముస్తాక్‌ఖాన్‌కు మంచి గుర్తింపు ఉన్నది. అయితే మీరట్‌లో నిర్వహించే ఈవెంట్‌కు హాజరుకావాలంటూ ముస్తాక్‌ఖాన్‌కు ఆహ్వానం అందింది. ఢిల్లీవరకూ ఫ్లయిట్ ఛార్జిలు చెల్లిస్తామని చెప్పారు. దీనిలో భాగంగా ఆతని ఖాతాలో కొంత పేమెంట్‌చేసారు. నవంబరు 20వ తేదీ మీరట్‌లోజరిగే అవార్డుఫంక్షన్‌కు ఆహ్వానిస్తున్నామని చెప్పి నటుడు ముస్తాక్‌ను ఢిల్లీకి రప్పించారు. ఢిల్లీలోముస్తాక్‌ఖాన్ విమానం దిగిన తర్వాత సీన్ మారింది. ఓ వాహనంలో నటుడిని తీసుకుని కొంతదూరం వెళ్లారు. అక్కడ మరో వాహనంలోకి ఎక్కించారు. ఆ తర్వాత 12 గంటలపాటు కిడ్నాపర్లు ఆతడిని బంధించారు. కోటి ఇవ్వాలంటూ చిత్రహింసలు పెట్టారు. కానీ ఖాన్ ఆతని కుమారుడి అకౌంట్లనుంచి కేవలం రెండు లక్షలుమాత్రమే బదలీచేసినట్లు తేలింది. కిడ్నాపర్ల వద్ద ఉన్న సమయంలో మసీదు అజా విన్న ఆతడు అక్కడికి పారిపోయాడు.

ఆ తర్వాత స్థానికులకు తనపరిస్థితి చెప్పి సాయం కోరాడు. పోలీసుల సాయంతో ఆతడు సొంత ఇంటికి వెళ్లాడు. ప్రస్తుతం ముస్తాక్ క్షేమంగా ఉన్నాడు. ఆ ఘటనపట్ల త్వరలో ఆయన మీడియాకు సైతం వివరాలు వెల్లడిస్తానని చెప్పాడు.

# కోర్టులోనే మహిళా జడ్జిపై నిందితుడి దాడి

### గరిష్టంగా 65 యేళ్లు జైలు శిక్ష విధించిన కోర్టు

**లాస్‌వెగాస్(అమెరికా), డిసెంబరు 11:** అమెరికాలోని లాస్‌వెగాస్ కోర్టులో ఒక కేసులో వాదనలు వింటున్న మహిళా జడ్జిపై నిందితుడు దాడికి పాల్పడ్డాడు. జనవరిలో ఈసంఘటన చోటుచేసుకోగా తాజాగా ఆ నిందితుడికి కఠిన శిక్ష విధిస్తూ ఈన్యాయస్థానం తీర్పు చెప్పింది. డియోబ్రా రెడెన్ అనే వ్యక్తి ఒక కేసులో అరెస్టు అయ్యాడు. ఆ కేసులో వాదనలు వింటున్న జడ్జి మేరీ కే హోల్డస్‌పై నిందితుడు దాడిచేసారు. తాజాగా ఆ దాడికి సంబంధించిన కేసును న్యాయస్థానం విచారించింది. నిందితుడు డియోబ్రా సైతం నేరాన్ని అంగీకరించాడు. దాడికిముందు ఆతనిపై ఉన్న కేసుల కారణంగా డియోబ్రా మానసిక అనారోగ్యానికి గురయ్యాడని వాదనల సమయంలో అందుకు సంబంధించిన మందులు వేసుకోలేదని ఆతడి తరపున న్యాయవాదులు వాదించారు. దాడి సమయంలో తాను ఎంతో భయభ్రాంతులకు గురయ్యానని జడ్జి హోల్డస్ తెలిపారు. అంతేకాకుండా ఆ సమయంలో




మహిళా న్యాయమూర్తితో సహా కోర్టు సిబ్బందికి గాయాలయ్యాయని ప్రతివాదులు అన్నారు. ఈ క్రమంలోనే నిందితుడు గరిష్టంగా 65 ఏళ్లు జైలులోనే గడపాలని న్యాయస్థానం ఆదేశించింది. ఒక వ్యక్తిపై దాడికి పాల్పడిన కేసులో డియోబ్రా రెడెన్ అరెస్టు అయ్యాడు. ఈ కేసుకు సంబంధించి కౌంటీ డిస్ట్రిక్ట్‌లో జడ్జి మేరీ కే హోల్డస్ వాదనలు వింటున్నారు. ఈ క్రమంలోనే డియోబ్రా ఆమెపై దాడికి పాల్పడ్డాడు.

# రానున్న ఫిబ్రవరికి భక్తులకు అందుబాటులోకి పిఏసి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఉన్న అన్ని గదులు 7వేలు ....రోజుకు వస్తున్న భక్తుల సంఖ్య సరాసరి లక్షమందివరకు....దర్శనం చేసుకొంటున్న భక్తుల



సంఖ్య 70వేలమందివరకు......ప్రస్తుతం ఉన్న వీలుబట్టి సుమారు 30వేలమంది నుండి 40వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉంది.సిఆర్ఒ పరిధిలో 6వేలగదులు, పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ఎంబిసి పరిధిలో 683గదులు ఉన్నాయి. కొండపై పెరుగుతున్న రద్దీకి తగ్గట్లు సామాన్యభక్తులకు వసతి కల్పించడం తిరుమల తిరుపతిదేవస్థానానికి తలనొప్పి వ్యవహారమే. చాలావరకు పాత కాటేజీలను ఆధునీకరించి ఒకటి, రెండు గదులున్న కాటేజీలను దాతల సహకారంతో 12గదులు వరకు పున:నిర్మిస్తున్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో మరో 20వేలమందివరకు భక్తులకు వసతి కల్పించే వీలుకలుగుతుంది. ఇదే సమయంలో తిరుమలలో నూతనంగా యాత్రికుల వసతి సముదాయం-5ను నిర్మిస్తున్న టిటిడి ఈ పనులను జనవరి నెలాఖరులోపు పూర్తిచేసి ఫిబ్రవరిలో ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే ఈ యాత్రికుల వసతి సముదాయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరో 5వేలమందివరకు భక్తులకు లాకర్లు,పెద్దపెద్ద విశాలమైన హాళ్ళు, అన్నప్రసాదాల హాళ్ళు, మరుగుదొడ్లు ,స్నానపుగదులు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే తిరుమలలో ఉన్న నాలుగు యాత్రికుల వసతి సముదాయాల్లో 15వేలమంది వరకు యాత్రికులకు వసతి కల్పిస్తున్నారు. ఇదీ కూడా సరిపోవడం లేదు. సాధారణరోజుల్లోనే తిరుమలలో లక్షమందివరకు భక్తులు ఉండటం, అధికశాతంమంది భక్తులు వసతి దొరక్క గదులు లేక ఆరుబయట, చెట్లక్రింద, పుట్‌పాత్‌లపై,పార్కుల్లో నిద్రిస్తున్నారు. మరీ చలికాలంలో వర్షం కురిసినా, చలికి యాత్రికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా నూతనంగా భవనాలను నిర్మించేందుకు వీలులేదు. ఇప్పటికే ఈ విషయంపై హైకోర్టు కూడా కీలకంగా ఆదేశించింది. దీంతో యాత్రికులకు పూర్తిస్థాయిలో వసతి కల్పించడం మాటమాత్రం టిటిడికి కష్టమే. ఇప్పుడు తిరుపతిలోనూ చాలావరకు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ముంబై ప్రాంత భక్తులు టిటిడి వసతి సముదాయాల్లో, అతిధిగృహాల్లో, ప్రైవేటు లాడ్జీలు, హోటళ్ళపై ఆధారపడుతున్నారు. ప్రత్యేక పర్వదినాలు, విశేషమైన రోజులతోబాటు వేసవిసెలవుల్లో భక్తులు తిరుమలకు చేరుకుంటే గది లేక అవస్థలు పడుతున్నారు. ఇందుకు నూతనంగా ఆర్టీసిబస్టాండుకు కూతవేటు దూరంలో యాత్రికుల వసతి సముదాయం -5నిర్మాణం జరుగుతోంది. 8అంతస్థులతో ఉన్న ఈ భవనంలో నాలుగు అంతస్థులు భక్తులు వేచివుండే అవకాశం కలుగుతుంది. ఈ భవనం పనులు పూర్తిచేయడానికి స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. ఇందులో దాదాపు 5వేలమంది వరకు యాత్రికులకు సౌకర్యాలు కలగనున్నాయి.



కలెక్టర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, పక్కన మంత్రులు నారా లోకేష్,అచ్చెన్నాయుడు

## ఎపికి మంత్రి లోకేష్

# బ్రాండ్ అంబాసిడర్

### - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి: భూకబ్జాదారుల బడతం పట్టేందుకు నూతన విధానంలో చట్టాన్ని తీసుకుని వచ్చినట్లు రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు సమావేశంలో మంత్రి అనగాని ప్రారంభంలోనే మాట్లాడుతూ మంత్రులు, డీజీపీ, కలెక్టర్లు, శాఖాధిపతులు, ఇతర సిబ్బంది అందరికీ స్వాగతమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను చర్చించుకోవడానికే ఈ సమావేశం.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా విజన్ ఆంధ్రా 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పేదవాడికి మెరుగైన జీవనం కల్పించాలని తపన పడే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆంధ్రాకు మంత్రి నారా లోకేష్ ఒక బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.ఈ రాష్ట్రానికి వారసత్వంగా అప్పులు, భూకబ్జాలు, డ్రగ్స్ మాఫియా వచ్చాయి. కాని అందరికీ వారసత్వంగా వచ్చే భూమిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అలాంటి భూమి కబ్జాకు గురి అయ్యిందంటే ఆ బాధ వర్ణనాతీతం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో భూకబ్జాలు జరిగాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. భూఅక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించేలా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేశాం.. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దుపై అసెంబ్లీలో ఆమోదం లభించింది.. త్వరలోనే చట్టం కాబోతోంది.. ల్యాండ్ గ్రాబింగ్ కు పాల్పడితే పదేళ్ల జైలు శిక్ష వంటి కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నాం.. రాబోయే రోజుల్లో పేదవాడికి తన భూమిపై హక్కులు కల్పించేలా చేస్తాం.గత ప్రభుత్వంలో 9.26 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ పేరుతో చేశారు.. అందులో 4.21 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి అంటే 45 శాతం భూములు కబ్జా చేశారని తేలింది. వీరందరికీ నూతన చట్టంతో గుణపాఠం చెప్పబోతున్నాం. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల పేరుతో మరో స్కాం చేశారు.. ప్లాట్లను తీసుకున్నవారు అమ్ముకోవచ్చని చెప్పారు. అలా చేసిన వారందరిపై చర్యలు తీసుకుంటాం. 45 వేల ఎకరాలను వారి అనుయాయులకే అసైన్డ్ చేశారు.. గ్రీవెన్స్ లో రెవెన్యూ శాఖలోనే అత్యధిక ఫిర్యాదులు వచ్చాయి. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. వస్తున్న ఫిర్యాదులపై అక్కడికక్కడే పరిష్కరించే చర్యలు చేపడుతున్నాం. అక్రమాలకు పాల్పడిన అధికారులపైనా చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు 31,324 గ్రీవెన్స్ వస్తే వాటిలో 400 సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాం. మిగతా వాటిని వెంటనే ఎందుకు పరిష్కరించలేకపోయామనే దానిపై పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది.రీసర్వేపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో సర్వే రాళ్ల, భూహక్కు పత్రాలపై కూడా వాళ్ల బొమ్మలు వేయించుకున్నారు.. ఇప్పుడు రూ.12 కోట్లు వెచ్చించి వాటిని తొలగిస్తున్నాం. గ్రీవెన్స్ లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాకే రాజముద్ర, క్యూఆర్ కోడ్, ల్యాండ్ మ్యాప్ తో కూడిన భూహక్కు పత్రాలు అందిస్తాం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచేది కలెక్టర్లు. రాష్ట్రాభివృద్ధిలో ఐఏఎస్ ఆఫీసర్లకు ఇదొక మంచి అవకాశం.. రాబోయే రోజుల్లో ఎలాంటి భూసమస్యలు లేకుండా చేద్దాం. సమస్యలకు పరిష్కారం చూపించేలా చర్చిద్దాం.



రైల్వే ఎన్నికల కౌంటింగ్ జరిగే కేంద్రం

# నేడు రైల్వే ఎన్నికల ఫలితాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 11,ప్రభాతవార్త** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన అంతిమ ఘట్టం ఎన్నికల కౌంటింగ్,ఫలితాల వెల్లడి ప్రక్రియ. మహిమాన్విత భారతావణి రైల్వే మంత్రిత్వ శాఖలో ఈ నెల 4నుంచి 6వ తేదీ వరకు జరిగిన రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై ప్రతిష్టాత్మక ఎన్నికల-3-2024ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరికొద్ది గంటల్లో ప్రారంభకానుంది. ఎంపి,ఎంఎల్‌ఏల సార్వత్రిక ఎన్నికల కంటే కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్మిక సంఘాలు ఈ ఎన్నికలలో తమ ఉనికిని,అధిక్యతలను నిలుపుకోవడం కోసం ఒకిరికి మించి ఒకరు భారీ స్థాయిలో వ్యయప్రయాసాలతో హోరాహోరీగా పోటీపడ్డాయి. ఇందుకు సంబంధించిన ఓట్లు లెక్కింపు(కౌంటింగ్)కి రైల్వే శాఖ ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 10ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలను,సిబ్బందిని బందోబస్తును ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ దఫా పోలింగ్ భారీస్థాయిలో నమోదు కావడంతో సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. క్షేత్రస్థాయి,డివిజన్/వర్క్‌షాపు స్థాయిల్లో పోలైన ఓట్లను కలిపి లెక్కించనుండగా జోన్‌లో ఏ కార్మిక సంఘానికి అధికంగా ఓట్లు పోలైన ఓట్ల ఆధిక్యతను బట్టి జయాపజయాలు అనడం కంటే కూడా(ఫస్ట్ ప్లేస్/సెకెండ్ ప్లేస్)అనడం సబబేమో. గతంలో రైల్వేలో జరిగిన ఎన్నికల కంటే ఈ దఫా జరిగిన ఎన్నికల్లో ఓటర్లలో విషయ పరిజ్ఞానం,భావ సారుప్యకత,చైతన్యం బాగా పెరిగింది. ఇందుకు నిదర్శనం ప్రస్తుతం ప్రతి రైల్వే డివిజన్‌లో కూడా ఉన్నత విద్యావంతుల సంఖ్య నిర్మాణాత్మక స్థానంలో ఉండటమే పోలింగ్ భారీగా నమోదు కావడమే ఇందుకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.

# 14న కలశజ్యోతులు, భవానీ దీక్షల విరమణపై సమీక్ష

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాత'వార్త' :** ఈనెల 14 వ తేదీన విజయవాడ సత్య నారాయణపురంలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) వద్ద ప్రారంభమయ్యే కలశజ్యోతుల ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తి చేయాలని ఇఓ కెఎస్ రామారావు అధికారులకు ఆదేశాలిచ్చారు. సత్యనారాయణపురం శివరామకోటి నుండి ప్రారంభమై గాంధీనగర్ మీదుగా దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోడానికి రూట్‌మాప్ గురించి ఈఓ బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ దారిపొడవునా ఎటువంటి ట్రాఫిక్ అవరోధాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లైటింగ్, సౌండ్‌సిస్టం ఏర్పాటు, దారిలో కరెంటుతీగలు తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ, సిసిటివి కెమేరాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈనెల 21 నుండి 25 వరకు జరగబోయే భవానీ దీక్షాపరుల మాల విసర్జనకు సంబంధించిన ఏర్పాట్లపై ఈఓ సమీక్ష చేశారు. పెద్దఎత్తున భవానీలు తరలివస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భద్రతాపరమైన చర్యలు, మాలవిరమణకు ఇరుముడి పాయింట్లు, కొబ్బరికాయలు కొట్టే ఏర్పాటు, గిరిప్రదక్షణ ఏర్పాట్లు, తాగునీరు, శానిటేషన్, ప్రసాదం కౌంటర్లు, కేశఖండనశాలల ఏర్పాట్లు, క్లోక్‌రూం, చెప్పులస్టాండ్ల ఏర్పాటు, బ్యారికేడ్లఏర్పాట్లు, అనౌన్స్‌మెంట్, స్నానఘాట్ల వద్ద ఏర్పాట్లు, అత్యవసర వైద్యసేవల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించిన అనంతరం మాట్లాడుతూ విద్యుత్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దుర్గమ్మవారి భక్తులు ఎంతో దూరంనుండి మాలధారణ చేసి విరమణకోసం వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ, ఎఇఓలు, ఇంజనీరింగ్ అధికారులతో పాటు అమ్మవారిఆలయంలో పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ప్రచార రథానికి అపూర్వ ఆదరణ భక్తులనుండి లబిస్తోంది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా బుధవారం ఆయా పల్లెలకు చెందిన భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు.



భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ

# సీమ రైల్వే సీనియర్ డిపిఒ బదలీ

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 11,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే పర్సనల్ విభాగం ఉన్నతాధికారులకు స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిపిఓగా పనిచేస్తున్న జెఎస్ చౌహాన్‌ను సిపిఓ కార్యాలయంలో వెల్ఫేర్ విభాగం డిప్యూటీ సిపిఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ స్కేల్ హోదాలో డిపిఓగా పనిచేస్తున్న 2018 ఐఆర్‌పిఎస్ బ్యాచ్‌కు చెందిన క్యాప్రిల్ అరోరాను గుంతకల్లు సీనియర్ డిపిఓగా నియమించారు. గతంలో 1998-99లో ప్రమీల భార్గవ గుంతకల్లు డివిజన్‌లో పనిచేసిన తొలి మహిళా సీనియర్ డిపిఓ కాగా ప్రస్తుతం క్యాప్రిల్ అరోరా రెండో మహిళా సీనియర్ డిపిఓగా నియమితులయ్యారు.

# ఏడు గంగమ్మల జాతరలో వేయికళ్ల దుత్తలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త** దక్షిణ కైలాసం శ్రీకాళహస్తిలో వేడుకగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల జాతరను ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకంగా వ్యవహరించింది. ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి చక్కటి ఏర్పాట్లు నిర్వహించారు.కొత్త కమిటిలు చక్కగా ఏర్పాట్లు చేసారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ముత్యాలమ్మగుడి నుంచి బయలుదేరిన ఏడు గంగమ్మలు స్థావరాలకు బుధవారం ఉదయం 8గంటలకు ముందే చేరాయి.గతంలో స్థావరాలు చేరే సమయానికి ఉదయం 9గంటలయ్యేది. ఈ సారి సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. భక్తి శ్రద్దలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు.జాతరలో ఎలాంటి విఘ్నాలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐ డి.గోపిల సారధ్యంలో పోలీసులు చక్కగా బందోబస్తు నిర్వహించారు. అయితే ట్రాపిక్‌కు, జనాలకు ఇబ్బంది లేకుండా కట్టడి విధించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత స్థానిక ఆచార వ్యవహారాల మేరకు ఏడుగంగమ్మలు నిల్చు ఆలయం వద్ద పసుపు ముద్దలతో అమ్మవారి రూపాలను అలంకరించారు. అభిషేకం జరిపించారు. తరువాత ఏ గంగమ్మ కమిటి నిర్వాహకులో వారు పసుపు ముద్దలను నెత్తిన పెట్టుకొని స్థావరాలకు ఏకాంతంగా భక్తుల సందడి లేకుండా చేర్చుకున్నారు. అక్కడ వేసిన పందిళ్ళలో అమ్మవారి పసుపుముద్దలను ప్రతిష్టించి దీపాలు వెలిగించారు. పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని తెట్టురాయికి సమీపంలోని ఏడుగంగమ్మలు నిలిచేస్థలంలో ఏడు ప్రాంతాల్లో గంగమ్మలను ఆచారం ప్రకారం నిల్పారు. ఏగుగంగమ్మల ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకారాల్ని నిర్వహించారు. కుంభంచుట్టు గుమ్మడికాయల్ని ఏర్పాటుచేశారు. వాటిని ఒకే వేటులో నరికి బలిదానం చేశారు. అనంతరం అఖండహం తులిచ్చారు. ఈసందర్భంగా కుమ్మరులు చెందిన వారు బంకమట్టిని రజకులు ముద్దలు చేసి పసుపుతో కలిపి అమ్మవారి రూపాలుగా తయారుచేశారు. ఈసందర్భంగా ఇక్కడ జాతర ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? అనే అంశాలకు సంబందించి వివరించారు.తర్వాత భక్తిశ్రద్దలతో తయారుచేసిన పసుపుముద్దల చొప్పున ఇచ్చారు. వాటిని ఆయా గంగమ్మల కమిటీ నిర్వాహకులు తీసుకుని భద్రపరచారు. అమ్మవారికి ఎదురుగా అఖండదీపాన్ని వెలిగించారు. కాగా దేవస్థానం సమర్పించిన సారెను ఆలయం నుంచి అందించారు. అనంతరం వేకవజాము నాలుగుగంటల సమయంలో మేళతాళాలు, మంగళవాయిద్యాలు పంబజోళ్లమోత, తప్పెట్లతో గంగమ్మలను(పసుపు ముద్దలను). ముత్యాలమ్మగుడివీధిలో గంగమ్మలు బయలుదేరే సమయంలో మొదట ప్రతి అమ్మవారి విగ్రహం వద్ద గుమ్మడికాయలు, టెంకాయలు కొట్టి అఖండ కర్పూరహరతులిచ్చారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరలో ఏడు



స్థావరాల్లో అమ్మవార్లకు వివిధ రూపాల్లో అలంకరిస్తున్నారు. పెండ్లి మండపం పాన్నాలమ్మకు పుష్పప్రభ సింహవానంపై అమ్మవారికి శ్రీమహాకాళీ అలంకరణ. బేరివారి మండపం అమ్మవారిని ముత్యాలమ్మగా పిలుస్తారు.చంద్రప్రభ లో మయూర వాహనంను రూపొందిస్తున్నారు. భవాని అలంకారం చేస్తున్నారు. జయరామారావు వీధిలో అమ్మవారిని కావమ్మగా తీర్చి దిద్దుతున్నారు.సూర్యప్రభలో చిలుక వాహనంపై ప్రతిష్టించారు. మహాసింహవాహనంపై మాధవేశ్వరి దేవి అలంకారం. సన్నిధివీధి గంగమ్మను గోపురంలో ప్రతిష్టిస్తున్నారు.

# పంట ఉత్పత్తిని పెంచడంపై కలెక్టర్లు దృష్టి సారించాలి

### - వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

**సచివాలయం,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** పంట ఉతా ్రదకత,ఉత్పత్తిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడంతో 15శాతం వృద్ధిరేటు సాధించడం జరిగింది.ఏపిసిఎన్‌ఎఫ్,ఐఐఎస్ఎస్,ఐసిఏఆర్,భో పాల్ ద్వారా విశ్లేషణ కోసం నవంబర్ 4వ తేదిన అలా ్ఫ ఎంఐఆర్ స్పెక్ట్రో ఫోటోమీటర్ కెవికె,ఎల్‌పిఎం వద్ద ప్రారంభించబడింది. పిఎంఎఫ్‌బివై కింద కేంద్రప్రభుత్వం అందించే భీమాపై రైతులకు అవగాహన..పిఎంఎఫ్‌బివై కింద 2024-25బడ్జెట్‌లో రూ.1,023కోట్లు కేటాయించడం జరిగింది.పురుగుమందులు మరియు బయో ఇనాక్యులేట్‌లను పిచికారీ చేయడానికి డ్రోన్‌ల విస్తృత వినియోగం, గుంటూరు, కర్నూలు,రాజమండ్రి, వైజాగ్, అమలాపురంలో ప్రాంతీయస్థాయి సమావేశాలు నిర్వహించగా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం,కౌలు రైతులకు మరింత మంచి చేకూర్చేలా, అందరి సలహాలు, సూచనలు స్వీకరించి నూతన కౌలు రైతు చట్టం అమలు. -పొలం పిలుసో ్తంది కార్యక్రమం ద్వారా 28,754గ్రామాల్లో పర్యటించి 9.44లక్షల మంది రైతులతో ఇంటరాక్ట్ అవడం జరిగింది. -రెండు విడతల్లో 1.85లక్షలమంది రైతులకు రూ.284.56కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద విడుదల చేయడం జరిగింది.

-5072కి ్వంటాళ్ళ విత్తనాలను 1.97లక్షల మందికి 80శాతం సబ్సిడీతో అందించడం జరిగింది. -9.10లక్షల సిసిఆర్సి కార్డులు మంజూరు చేయడం ద్వారా 2024-25సంవత్సరానికి గాను కౌలు రైతులు రూ.2848.77కోట్లు పొందేందుకు అర్హులయ్యారు.

## పర్లకొండలో విషాదం

# యువకుడి దారుణ హత్య

**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 11, ప్రభావార్త :** రోజు వారి లాగానే వ్యవసాయ పనులు నిమిత్తం తోట వద్దకు వెళుతుండగా తోట మార్గ మధ్యంలో కాపుకాసి కత్తులతో వేటాడి,వేటాడి గోరాతి ఘోరంగా హత్య చేసిన సంఘటన కలువాయి మండలంలోని పర్లకొండ గ్రామంలో చోటు చేసుకుంది. కలువాయి మండల ప్రజానీకం భయభ్రాంతులకు గురై ఉలిక్కిపడ్డారు. పర్లకొండ గ్రామానికి చెందిన కొల్లూరు మోహన్‌రావు,భాగ్యమ్మ రెండో సంతానమైన కొల్లూరు గోపి (26) బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఎరువులు చల్లేందుకు తోట వద్దకు వెళ్లాడు. ఈనేపద్యంలో ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు సమాచారం తెలుసుకోగా తోట సమీపంలో దారుణ హత్యకు గురైన గోపిని చూసి జరిగిన సంఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. కలువాయి ఎస్ఐ సుమన్ హుటాహుటీన సంఘటనా స్థలాన్ని చేరుకుకున్నారు.అలాగే రాపూరు సిఐ, ఆత్మకూరు డిఎస్‌పి విజయ్‌కృష్ణ, వేణుగోపాలు సమాచారం అదుకొని సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టరం నిమిత్తం రాపూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటన పల్లకొండ పల్లెటూరులో జరగడంతో అందరు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. గోపి తరచు త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచార కార్యక్రమాలతో పాటు, పుత్తూరు కట్టుకు సంబందించి కార్యక్రమంలో కూడా ఉంటుంటాడు.

## అదానీతో విద్యుత్ ఒప్పందాలపై హైకోర్టులో పిల్, విచారణ

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి దాఖలైన పిల్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం సంక్రాంతి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.

విద్యుత్ ఒప్పందం వల్ల రాష్ట్ర ఆదాయానికి నష్టమని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

అదానీ సెకీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై విచారణ చేయాలని గతంలో పిల్ దాఖలైంది. దీన్ని మంత్రి పయ్యావుల కేశవ్ సీపీఐ నేత రామకృష్ణ దాఖలు చేశారు.

# జనవరి తరువాత ద్వారపాలకుల తలుపులకు బంగారుమలాం!

### - బాలాజీరిజర్వాయర్‌పై 28న బోర్డు సమావేశంలో సమీక్షించే అవకాశం

### - సామాన్యభక్తులకు క్యూలైన్ల కుదింపుపై చర్చ



## వైకుంఠద్వార దర్శనాలపై నిర్ణయం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార ్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ద్వారపాలకులు జయవిజయులు కొలువైన తలుపులు బంగారుతాపడం చేయాలని తీసుకున్న నిర్ణయంపై జనవరి తరువాత ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి ఆలోచన చేసే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించి ఈనెల 28వతేదీ శనివారం బిఆర్‌నాయుడు ఛైర్మన్ నేతృత్వంలో జరగనున్న రెండవసారి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అజెండా రూపొందిస్తున్నారు.

ఇప్పటికే గతనెల 18వతేదీ తొలిసారిగా నూతన ధర్మకర్తలమండలి సమావేశమైన విషయం విదితమే.

అనేకసంచలన అంశాలు ఆమోదించారు. ప్రస్తుతం 28వతేదీ జరగనున్న రెండవ ధర్మకర్తలమండలి సమావేశంలో ఆలయంలో జయవిజయుల తలుపులకు బంగారు తాపడం పనులు, తిరుమలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారంపై, జనవరి 10వతేదీ నుండి వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాలతోబాటు మరో 8రోజులు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన దర్శన టిక్కెట్లు జారీకి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. ఇంకా టిటిడి ఆస్పత్రుల్లో, ప్రధాన వైద్యశాలల్లో అవసరమైన మందులు కొనుగోళ్ళు, వైద్యుల భర్తీ , తిరుమలలో అనధికార హాకర్లు, దుకాణాల తొలగింపు తదితర అంశాలకు సంబంధించి కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

శ్రీవారి ఆలయంలో బంగారువాకిలిలో జయవిజయులు కొలువై ఉన్నారు. బంగారుతాపడం పనులు చేపట్టేందుకు గత ధర్మకర్తలమండలి 1.69కోట్ల రూపాయలు వ్యయం కూడా మంజురుచేసింది.

అయితే ఈ పనులు ఇంతవరకు ఆచరణకు రాలేదు.

తిరుమలేశుని ఆలయంలోపల మహద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారుమయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా.

..గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. వీరంతా కూడా జయవిజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. ఈ నేపధ్యంలో ఈ తలుపులు బంగారుతాపడం చేపట్టే అంశంపై బోర్డు సమావేశంలో పున:సమీక్షచేస్తారనేది తెలుస్తోంది.

ఇంకా తిరుపతిలోని శ్రవణం పాఠశాల భవనాలు మరమ్మతులు, ఆధునిక వసతులు కల్పనకు కూడా చర్చించనున్నారు. తిరుమలకు శాశ్వత నీటిసమస్య పరిష్కారానికి గత తెలుగుదేశం ప్రభుత్వంలోని 2014లో అప్పటి ధర్మకర్తలమండలి ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బాలాజీరిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్దం చేశారు. కొంతవరకు పనులు మొదలుపెట్టారు.

2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్దం చేయాలని అప్పటి ప్రభుత్వం టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు పూర్తిగా ఆగిపోయాయి.

మరీ ఈ విషయంపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

సామాన్యభక్తులకు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, క్యూలైన్లు కుదింపు

తదితర సౌకర్యాలు మెరుగుపరచడం వంటివాటికి ప్రాధాన్యతనిచ్చే దిశగా ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆలోచనతో పాలకమండలి సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నారు.

12-12P...g7exHMNWJQE.qxd:12-12P...g7exHMNWJQE.qxd 01/01/01 8:48 AM Page 1





బుధవారం సచివాలయంలో వరంగల్ నగరాభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పొంగులేటి

# వరంగల్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి గడువులోపు పూర్తి చేయాలి

### వరంగల్ నగరాభివృద్ధిపై సమీక్షలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త :** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో జిల్లా మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీ క్షలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమా నాశ్రయం తదితర అంశాలపై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలనీ, ఈ ప్రాజెక్టుకు భూ సేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణా నికి అవసరమైన యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్ధీకరణ పనులు వేగవం తంగా చేపట్టాలనీ, ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దానకిషోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, పి.ప్రావీణ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 70 రోజుల్లో 50శాతం లక్ష్యం పూర్తి

## సత్ఫలితాలిస్తున్న సివరేజ్ స్పెషల్ డ్రైవ్

### 70 రోజుల్లో 1062 కిలోమీటర్ల సివరేజ్ పూర్తి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నిరంతర పకడ్బందీ పర్యవేక్షణతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండి అశోక్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సివరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటి హైదరాబాద్ లక్ష్యంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభించి నేటికి 70 రోజులు పూర్తయిందన్నారు. ఈ 90 రోజుల్లో 3600 కిలోమీటర్ల సివరేజ్ పైపు లైన్, 3 లక్షల మ్యాన్ హోళ్లలో డీసిల్టింగ్ చేయడంతో పాటు సివరేజ్‌పై రోజూ వచ్చే ఫిర్యాదుల్ని 30శాతం తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని 50శాతం చేరుకున్నట్లు తెలిపారు. బుధవారం నాటికి 12673 ప్రాంతాల్లో 1602 కిలోమీటర్ల మేర సివరేజ్ పైపు లైన్, 1.22 లక్షల మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు చేసినట్లు చెప్పారు. ఈ 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో జలమండలికి రోజువారీగా వచ్చే ఫిర్యాదుల్ని పరిష్కరించడంతో పాటు ఒక్కో టీమ్ 100 నుంచి 200 మీటర్ల మేర పైపులైన్, 20 నుంచి 25 మ్యాన్ హోళ్లను శుభ్రం చేస్తున్నట్లు ఎండి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఎండి తెలిపారు. మురుగు నీటి నిర్వహణలో రోజూవారీగా ఉపయోగించే 220 ఎయిర్ టెక్ మిషన్లు, 146 సిల్ట్ తరలింపు వాహనాలు, సివరేజ్ సిబ్బందినే ఇందులోనూ వాడుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ఇది సత్ఫలితాన్నిస్తే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్ 2 స్వామి, డైరెక్టర్ ఆపరేషన్స్ 2 అమరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ హామీలు ఏమయ్యాయి?

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 9తో కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలు, విజయోత్సవాల అలజడి పూర్తయిందని, ఆ తర్వాత ఒక్కరోజు అసెంబ్లీ సమావేశాలతో ముఖ్యమంత్రి, మంత్రులు, ఆ పార్టీ నాయకులు రెస్ట్ తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బాకీపడ్డ పైసలపై స్పష్టతనివ్వలేదన్నారు. ఎన్నికలకు ముందు 100 రోజుల టార్గెట్ పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తయారు చేసుకుందన్నారు. హామీల అమలును విస్మరించి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. దీనిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందన్నారు. కాంగ్రెస్ 6 అబద్ధాలు, 66 మోసాలు ప్రజలకు తెలిపేలా, ప్రజల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాలకు ఎంత ఖర్చు చేశారనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయడం లేదని, కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు చేసిన ఖర్చు వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలను జాగ్రత్తగా సేకరించాలి

### రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**నల్గొండ, డిసెంబరు11 ప్రతినిధి ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్లలో పెంచిన డైట్ చార్జీల ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు , ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆయన జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికార యంత్రంగాలను అభినందించారు. ప్రజా పాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరా లన్నింటిని ఈ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని , ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల దరఖాస్తులు రాగా, యాప్ ద్వారా 80లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు ఈ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. ఈనెల 15 ,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలపై మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి లో 40 డైట్ చార్జీల పెంపు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పి రాములు నాయక్, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్ ,జిల్లా అధి కారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



బుధవారం ముత్యాలమ్మను దర్శించుకున్న పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

# ఆందోళనతోనే అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ: ఎంపి ఈటల

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 10 ప్రభాతవార్త:** హిందు ధర్మానికి వ్యతిరేకంగా కొంతమంది దుర్మార్గులు హిందు ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయం మీద దాడిచేసిందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు దుర్మార్గులు అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన తరువాత స్థానికులు వాళ్లను పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే చాలా రోజుల పాటు నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించారన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆందోళనలతో ప్రభుత్వం దిగి వచ్చి ఆలయ నిర్మాణం, అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు ముందుకు వచ్చిందని చెప్పారు. ప్రజల విశ్వాసాలతో ప్రభుత్వం చెలగాటమాడొద్దని, పోలీసులు ఉన్నారని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బుధవారం వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పరిగి తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్, కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, ప్రభుత్వ సలహాదారు వేమ నరేందర్ రెడ్డి లతో కలిసి ప్రజాపాలన లో వచ్చిన ఇండ్ల దరఖాస్తుల యాప్ అప్లోడ్ ప్రక్రియ, వసతి గృహాల్లోని వసతులు, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ, వసతి గృహాల్లో డైట్ చార్జీల పెంపు అమలుపై జిల్లా కలెక్టర్లు, హౌసింగ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాపాలనలో ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్హులైన వారి వివరాలను అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సంబందిత అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం డైట్ చార్జీల పెంచినందున డిసెంబర్ 14 న అన్ని కేంద్రాల్లో కొత్త మెనుతో భోజనాన్ని ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పరిగి తహసిల్దార్ కార్యాలయం నుండి గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి మూలస్తంభం వినూత్నమైన డెవలపర్ల సంస్థగా క్రెడాయ్ రజతోత్సవం

### క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నగర రియల్ ఎస్టేట్ రంగాన్ని ఒక వ్యవస్థీకృత, నీతివంతమైన, నగర స్వరూపాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న వినూత్నమైన డెవలపర్‌ల సంస్థగా మారుస్తూ రజతోత్సవాన్ని జరుపుకుంటున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నగరం యొక్క రియల్ ఎస్టేట్ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్న క్రెడాయ్ హైదరాబాద్, నైతిక, వృత్తిపరమైన మరియు ఆవిష్కరణ ఆధారిత పరిశ్రమగా ఈ రంగాన్ని పునర్నిర్మిస్తూ 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టటాన్ని పురస్కరించుకుని తమ రజతోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. 1997లో ప్రారంభమైనప్పటి నుంచి 28 మంది సభ్యులతో కూడిన బిల్డర్స్ ఫోరమ్ నుండి 330పైగా సభ్యులతో నిలవటం వరకు క్రెడాయ్ హైదరాబాద్, నగరం యొక్క అభివృద్ధిలో సానుకూల మార్పును తీసుకురావడం, నమ్మకాన్ని పెంపొందించడం మరియు నిర్మాణ పద్ధతులను పెంచడంలో ముందంజలో ఉందన్నారు. ఈ మైలురాయి సందర్భంగా, హైదరాబాద్‌ను రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కేంద్రంగా మార్చిన తమ దార్శనిక నాయకత్వం, తిరుగులేని నిబద్ధత ను చాటిన సంస్థ వ్యవస్థాపక సభ్యులను సత్కరించిందన్నారు. జిఓ86 వంటి కార్యాచరణలతో సహా భవిష్యత్ ఆలోచనా విధానాలను ముందుకు తీసుకువెళ్ళటానికి క్రెడాయ్ హైదరాబాద్ స్థిరంగా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందన్నారు. ఆమోద ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడం, వ్యాపారాన్ని సులభతరం చేయడం మరియు ఈ రంగం అంతటా పారదర్శకతను నిర్ధారించడం వంటి వినూత్న చర్యలను కూడా ప్రవేశపెట్టింది. క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "మేము క్రెడాయ్ హైదరాబాద్ 25వ వార్షికోత్సవాన్ని వేడుక జరుపుకుంటున్న సందర్భంగా, కస్టమర్‌లతో న్యాయమైన రీతిలో మరియు పారదర్శకంగా వ్యవహరించేలా డెవలపర్‌లను ప్రేరేపించి, రియల్ ఎస్టేట్ రంగానికి ఖ్యాతిని తెచ్చిపెట్టిన మా వ్యవస్థాపక సభ్యులు, గత నాయకుల స్ఫూర్తిదాయకమైన, దృఢమైన సహకారాన్ని తాము గుర్తించడం సముచితం. డెవలపర్‌లను కొత్త సాంకేతికతలను అవలంబించేలా ప్రోత్సహించడంలో, నిర్మాణ కార్యకలాపాల్లో సామర్థ్యాలను పెంచడంలో వారి చురుకైన పని డెవలపర్‌లు నగరంలో అభివృద్ధిని కొనసాగించడానికి, పెంచడానికి వీలు కల్పించింది. కస్టమర్‌లు మరియు డెవలపర్‌ల ప్రయోజనాలను పరిరక్షించే రీతిలో భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ విధానాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి క్రెడాయ్ హైదరాబాద్ పనిచేసిందన్నారు. ఆమోద ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించేలా ప్రచారం చేయటంతో పాటుగా నగరం యొక్క వృద్ధికి తోడ్పడే అనేక ఇతర కార్యక్రమాలను సమర్థించడం ద్వారా నగర అభివృద్ధి లో కీలక పాత్ర పోషించింది" అని అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్, ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఎన్ జైదీప్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల వేడుక క్రెడాయ్ హైదరాబాద్ యొక్క విజయాలను గుర్తించడమే కాదు, శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల దాని సభ్యుల నిబద్ధతకు నిదర్శనం అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ బి. జగన్నాథరావు మాట్లాడుతూ గత 25 ఏళ్లలో మేము మరింత విశ్వసనీయమైన, పారదర్శకమైన రియల్‌ఎస్టేట్ రంగాన్ని నిర్ధారించడానికి కృషి చేయటం మాత్రమే కాదు, ప్రాపర్టీని కొనుగోలు చేసేటప్పుడు అవసరమైన ముఖ్యమైన పరిశీలనలపై కస్టమర్‌లకు అవగాహన కూడా కల్పిస్తున్నామన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ తన తదుపరి దశలో అడుగుపెడుతున్నప్పుడు, నమ్మకాన్ని పెంపొందించడం, విలువను అందించడం మరియు రియల్ ఎస్టేట్ రంగాన్ని భారతదేశ వృద్ధి కథనానికి చోదక శక్తిగా మార్చే వారసత్వాన్ని కొనసాగించడం అనే మా లక్ష్యంగా స్థిరంగా ఉంది" అని అన్నారు.

# బిగ్‌సి వార్షికోత్సవం సందర్భంగా కొనుగోళ్లపై ఆకర్షణీయ ఆఫర్లు

**హైదరాబాద్, డిసెంబరు 11,ప్రభాతవార్త:** బిగ్‌సి 22వ వార్షికోత్సవం సందర్భంగా స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్ళపై ఆకర్షణీయమైన ఆఫర్లు బహుమతులు ప్రకటించామని వ్యవస్థాపక సిఎండి బాలుచౌదరి తెలిపారు. ప్రతి స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై స్మార్ట్‌వాచ్ రూ.5999, ఇయర్ బడ్ రూ.1799 విలువగలవి రూ.22 విక్రయిస్తామని తెలిపారు.పదిశాతం ఇన్‌స్టాంట్‌క్యాష్ బ్యాక్, జీరోడౌన్‌పేమెంట్,నోకాస్ట్ ఇఎంఐ పద్ధతిలో కూడా మొబైల్ విక్రయాలు ఉంటాయని వాటికి కూడా ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతులు పొందవచ్చని ఆయన తెలిపారు.వివో,ఒప్పో,ఎంఐ,రియల్‌మీ వన్‌ప్లస్ మొబైల్ ఫోన్‌లు ఇన్‌స్టాంట్ క్యాష్ బ్యాక్‌తో పొందే అవకాశం ఉందని తెలిపారు. సామ్‌సంగ్‌ఫోన్ మొబైల్‌పై ఇన్‌స్టాంట్ క్యాష్‌బ్యాక్ 20,000 ఉంటుందని తెలిపారు. ఐఫోన్ మొబైల్‌కు రూ.7000, బ్రాండెడ్ ఆక్సెసరీస్‌పై 51శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. స్మార్ట్ టీవి, లాప్‌టాప్, ఎసి,ఐపాడ్ ఎలాంటి ఇంరెస్ట్ లేకుండా ఇస్తామని తెలిపారు.






# శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్ సెంటర్‌లలో ఉత్తమ ఫలితాలు

### విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మ

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్‌తో విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు దీటైన ప్రోగ్రాములను అందిస్తున్నామని విద్యా సంస్థల అకాడమిక్ డైరక్టర్ సుష్మ అన్నారు. విద్యార్థులకు సమయాన్ని ఆదా చేస్తూ టాప్ ర్యాంకులు సాధించగలిగే కరిక్యూలమ్ అందిస్తున్నామన్నారు. తాము మా నాలెడ్జ్ షాప్ ద్వారా విజయాలు శ్రీ చైతన్య అసమాన బోధన, నిర్మాణాత్మక, పాఠ్యాంశాలు, ఉన్నత శిక్షణ పొందిన మా అధ్యాపకుల నిర్విరామ కృషి నిదర్శనం అన్నారు.

విద్యారంగంలో 40 సంవత్సరాలుగా సంచలనాల విజయాలు సాధిస్తూ ఎందరో విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా జాతికి అందించిన ఘన చరిత్ర కలిగిన శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రత్యేక విభాగమే శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్ అన్నారు.

# 19 నుంచి హైదరాబాద్ బుక్‌ఫెయిర్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 11 ప్రభాత వార్త:** ప్రతి యేడాది వలే ఈ ఏడాది కూడా' 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్'ను ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఇందిరాపార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటి తెలిపింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు డా.షేక్ యాకూబ్, ఆర్.శ్రీనివాస్, కోశాధికారి పి.నారాయణరెడ్డి, వైస్-ప్రెసిడెంట్ కె.బాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈ బుక్‌ఫెయిర్ ప్రాంగణానికి దాశరధి కృష్ణమాచార్యగా నామకరణ చేయడం జరిగిందని, సభా కార్యక్రమాల వేదికకు బోయి విజయ భారతి, పుస్తకాల ఆవిష్కరణ వేదికకు తోపుడు బండి సాధిక్‌గా పేర్లు ఖారారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బుక్‌ఫెయిర్‌ను ప్రారంభించాలని కోరుతూ ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామన్నారు. ఈ బుక్‌ఫెయిర్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి 210కి పైగా ప్రచురణకర్తలు, పంపిణిదారులు తమ పుస్తకాలను 320కిపైగా స్టాల్స్‌లో ప్రదర్శిస్తారని, తమ సొంత రచనలు, ప్రచురణలను పాఠకులకు పరిచయం చేయడానికి ప్రత్యేకంగా రైటర్ స్టాల్స్ కేటాయించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ బుక్‌ఫెయిర్ కొనసాగుతుందన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్య

### ముగ్గురు మృతి, మరొకరికి చికిత్స అందిస్తున్న వైద్యులు

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ఎంజీఎం వైద్యులు అత్యవసర విభాగంలో కాకుండా జనరల్ మెడికల్ వార్డులో చికిత్స అందించడంతోనే ముగ్గురు మృతి చెందారని వార్త ప్రచారం మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. వీరు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుటుంబం మొత్తం ఆత్మహత్య కు పాల్పడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో సముద్రాల మొండయ్యా (60) సముద్రాల శ్రీదేవి( 50) కూతురు చైతన్య (30) గా గుర్తించారు. ఈ సందర్భంగా ప్రాణాపాయ స్థితిలో రోగులకు తీలీది వార్డులో చికిత్స అందించాల్సిన వీరికి జనరల్ వార్డుకు తరలించడంతో ముగ్గురు మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.

ప్రస్తుతం ప్రాణాలతో ఉన్న శివప్రసాద్ కు కూడా జనరల్ వార్డులోనే చికిత్స అందిస్తున్న పరిస్థితి నెలకొందని మృతుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ శివ ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్న వైద్యులు జనరల్ వార్డులోనే వైద్య సేవలు అందించడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్త పాలకవర్గాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన పాలకవర్గాలను నియమించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు వీటికి సంబంధించి బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని నల్గొండ జిల్లా చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, నకేరెకల్ అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు, కామారెడ్డి జిల్లా బాన్స్‌వాడ అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు,నారాయణపేట్ జిల్లా మక్తల్ అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, జిల్లా కేంద్రం నాగర్ కర్నూల్ అగ్రికల్చర్ మార్కెట్ యార్డులకు చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను మరియు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.వీటితో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 139మార్కెట్ యార్డులకు నూతనపాలకవర్గాన్ని నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

# భారత్ బ్యాటింగ్ లెక్కలు షాక్

## 5 టెస్టులు.. 20 డకౌట్స్..

## ఆందోళన కలిగిస్తున్న బ్యాటర్ల పనితీరు




**ఢిల్లీ:** భారత్ బ్యాటింగ్ లెక్కలు ఆందోళన కలిగిస్తున్నాయి. బ్రిస్బేన్ టెస్టుకు ముందు టీమిండియా బ్యాటర్లు కొట్టిన షాట్లు షాక్ ఇస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో అడిలైడ్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఓటమిపాలైంది. దీంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)-2025 ఫైనల్ ఆడేందుకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఆస్ట్రేలియా ఒక్క ఓటమితో అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. అయితే, భారత బ్యాటర్లు ఘోరంగా విఫలమవ్వడం ఆందోళన కలిగిస్తోంది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత జట్టు 200 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు మాత్రమే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఫలితంగా మూడు రోజుల్లోనే భారత్10 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. దీంతో పెర్త్ టెస్టులో విజయం సాధించి సిరీస్‌లో సాధించిన ఆధిక్యాన్ని భారత్ కోల్పోయింది. ఇప్పుడు మూడో టెస్టు బ్రిస్బేన్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ గణాంకాలు వెల్లడయ్యాయి. గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ ఘోరంగా నిరాశపరిచింది. వీటిలో న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో రెండు టెస్టులు ఉన్నాయి. ఈ ఐదు టెస్టుల్లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ సగటు 15.28 మాత్రమే. రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప మెరుగుదల ఉన్నప్పటికీ ఈ సగటు 29.84గా ఉంది. గత ఐదు టెస్టుల్లో భారత్10ఇన్నింగ్స్‌ల్లో ఆరింటిలో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. ఈ కారణంగానే కివీ జట్టుపై30తో వైట్‌వాష్ అయింది. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బౌలింగ్ పెర్త్‌లో విజయానికి దారితీసింది. అయితే, అతను అడిలైడ్‌లో వెనుకబడినప్పుడు, భారత్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అలాగే ఈ ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్స్ ఎనిమిది అర్ధ సెంచరీలు, మూడు సెంచరీలు మాత్రమే చేయగలిగారు. తొలి ఇన్నింగ్స్‌లో రెండు అర్ధసెంచరీలు నమోదు కాగా ఎలాంటి సెంచరీ నమోదు కాలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఈ సెంచరీలను సర్ఫరాజ్ ఖాన్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ నమోదు చేశారు. ఇదే సమయంలో ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్ ఖాతా తెరవకుండానే 20 సార్లు అవుటయ్యారు. ఇందులో తొలి ఇన్నింగ్స్‌లో 15 జీరోలుగా రాగా, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు డకౌట్‌లు వచ్చాయి. ఇది టీమిండియా బ్యాటింగ్ పరిస్థితిపై నిరాశను కలిగిస్తున్నాయి. అంతేకాకుండా ఆస్ట్రేలియాతో జరిగిన గత రెండు టెస్టుల్లో 20 మందిలో ఆరు డకౌట్లు వచ్చాయి. టీమిండియా ఈ లెక్కలు ఇప్పుడు భారత్ క్రీడాభిమానుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

## ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా ఘన విజయం

**ఢిల్లీ:** స్వదేశంలో పాకిస్థాన్‌తో టీ20 సిరీసును దక్షిణాఫ్రికా విజయంతో ఆరంభించింది. దర్బన్ వేదికగా జరిగిన తొలి టీ20లో 11 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. 184 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో కిదిగిన పాకిస్థాన్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేయగలిగింది. ఓ దశలో కెప్టెన్ రిజ్వాన్ క్రీజులో ఉన్నప్పుడు పాకిస్తాన్ సునాయసంగా లక్ష్యాన్ని అందుకుంటుందని అంతా భావించారు. కానీ ఆఖరి ఓవర్లో రిజ్వాన్ ఔట్ కావడం, ఇతరుల నుంచి అతడికి సపోర్ట్ లభించకపోవడంతో పాక్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. చివరి ఓవర్లో పాక్ విజయానికి 19 పరుగుల అవసరమవ్వగా, సఫారీ యువ పేసర్ మఫాక కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చాడు. పాక్ బ్యాటర్లలో మహ్మద్ రిజ్వాన్ 62 బంతుల్లో 74 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్సులతో టాప్ స్కోరర్గా నిలిచాడు. అలాగే జట్టులోని





అయూబ్ 31 పరుగులతో పర్వాలేదన్పించాడు. ఒక్క పరుగు కూడా చేయని బాబర్ ఆజంతో సహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ప్రోటీస్ బౌలర్లలో జార్జ్ లిండీ 4 వికెట్లు పడగొట్టగా, మఫాక 2 వికెట్లు, సీమ్‌లేన్, బార్టమన్ తలా వికెట్ సాధించారు. ఇక ఈ మ్యా చ్లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసింది. ప్రోటీస్ టాపర్డర్ విఫలమైనప్పటికి, మిడిలార్డర్ బ్యాట్ డేవిడ్ మిల్లర్ విధ్వంసం సృష్టించాడు. కేవలం 40 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సర్లతో 82 పరుగులు చేసిఔటయ్యాడు. అతడితో పాటు, జార్జ్ లిండే 24 బంతుల్లో 48 పరుగులు, 3 ఫోర్లు, 4 సికులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది 3 వికెట్లు, అర్బర్ ఆహ్మద్ 3 వికెట్లు పడగొట్టగా, అబ్బాస్ అఫ్రిది 2 వికెట్లు సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ ఈ నెల 13న సెంచూరియన్ వేదికగా జరగనుంది.



## ప్రొ కబడ్డీ లీగ్‌లో జైపూర్ 9వ విజయం

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, 11వ సీజన్లో జైపూర్ పింక్ పాంథర్స్ తొమ్మిదో విజయం నమోదు చేసుకుంది. స్టార్ రెయిడర్ అర్జున్ దేశ్వాల్ 13 పాయింట్లతో సత్తా చాటాడు. పూణేలో జరిగిన ఈ పోరులో పింక్ పాంథర్స్ 42-29 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్సెపై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి సూపర్ రెయిడలతో అర్జున్ అదరగొట్టగా, నీరజ్ నర్వాల్ 8 పాయింట్లు కొట్టి అతడికి సహకరించాడు. గుజరాత్ జెయింట్స్ జట్టు తరఫున గుమాన్ సింగ్, రాకేశ్ చెరో 9 పాయింట్లు సాధించారు. తాజా సీజన్లో 18 మ్యాచ్‌లు ఆడిన జైపూర్ పింక్ పాంథర్స్ 9 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 54 పాయింట్లు ఖాతాలో వేసుకొని పాయింట్ల పట్టికలో 6 స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు గుజరాత్ కేవలం ఐదు విజయాలతో పట్టికలో 11వ స్థానంలో ఉంది. ఇక మరో మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 44-29 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌పై గెలుపొందింది. వారియర్స్ తరఫున విశ్వాస్ 14 పాయింట్లు, ప్రణయ్ 9 పాయింట్లతో రాణించగా, బెంగళూరు తరఫున స్టార్ రెయిడర్, డుబ్కీ కింగ్ ప్రదీ ప్రప్ నర్వాల్ 14 పాయింట్లతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది.

# మహిళల వన్డే సిరీస్ ఆస్ట్రేలియాదే

## 3-0 తేడాతో భారత్ వైట్‌వాష్

**ఢిల్లీ:** స్వదేశంలో భారత మహిళల క్రికెట్ జట్టుతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆస్ట్రేలియా 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మూడో వన్డేలో ఆస్ట్రేలియా 83 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పెర్త్ వేదికగా బుధవారం జరిగిన మూడో వన్డేలో సైతం భారత బౌలర్లు తీవ్ర నిరాశపరిచారు. భారత్ బౌలర్లను ఆస్ట్రేలియా బ్యాటర్లు ఉతికారేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 298 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆసీస్ బ్యాటర్లలో అన్నాబెల్ సదర్లాండ్ 95 బంతుల్లో 110 పరుగులు, 9 ఫోర్లు, 4 సిక్సులతో అద్భుతమైన సెంచరీతో చెలరేగింది. అలాగే ఆస్ట్రేలియా బ్యాటర్లలో గార్డనర్ 50 పరుగులు, కెప్టెన్ మెక్గ్రాత్ 56 పరుగులతో నాటౌట్‌గా హాఫ్ సెంచరీలు చేసి మెరిశారు. ఈ మ్యాచ్లో ఆసీస్ స్టార్ బ్యాటర్ ఎల్లిస్ పెర్రీ కేవలం 4 పరుగులతో సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమైంది. భారత బౌలర్లలో ఒక్క అరుంధతిరెడ్డి మినహా మిగిలిన అందరూ తీవ్ర నిరాశపరిచారు. అరుంధతి (10-2-26-4) అద్భుతంగా బౌలింగ్ చేయగా, దీప్తి శర్మ ఓ వికెట్ పడగొట్టింది. అరుంధతి తన 10 ఓవర్ల కోటాలో కేవలం 26 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 45.1 ఓవర్లలో 215 పరు గులు మాత్రమే చేసి ఆలౌటైంది. స్మృతి మంధన 105 పరుగులు చేసి సూపర్ సెంచరీతో అదరగొట్టినప్పటికీ.. ఆమెకు మరో ఎండ్ నుంచి ఎవరూ సహకరించలేదు. మంధన ఔటైన అనంతరం భారత ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. మంధనతో పాటు హర్లీన్ డియోల్ 39 పరుగులు చేసి కాసేపు క్రీజ్లో గడిపింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 118 పరుగులు జోడించారు. భారత ఇన్నింగ్స్‌లో మంధన, హర్లీనోతో పాటు, హర్మన్ ప్రీత్ కౌర్ 12 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 16 పరుగులతో మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డ్నర్ (10-1-30-5) టీమిండియాను దారుణంగా దెబ్బ కొట్టింది. అలానా కింగ్ 2 వికెట్లు, మెగాన్ షట్ 2 వికెట్లు పడగొట్టగా, అన్నాబెల్ సదర్ల్యాండ్ ఓ వికెట్ దక్కించుకుంది. కాగా ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో ఘోర ఓటమి చవి చూసిన భారత జట్టు 20 తేడాతో సిరీస్‌ను ఆస్ట్రేలియాకు అప్పగించేసింది. కనీసం ఆఖరి వన్డేలో నైనా గెలిచి వైట్ వాష్ నుంచి బయటపడాలని హర్మాన్ ప్రీత్ కౌర్ సేన భావించినా బ్యాటర్ల వైఫల్యంతో చివరకు దాని నుండి తప్పించుకోలేకపోయింది.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. అగ్ర పీఠాన్ని అధిరోహించిన హ్యారీ బ్రూక్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్ట్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ సత్తా చాటాడు. వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్ జో రూట్‌ను రెండో స్థానానికి నెట్టి బ్రూక్ అగ్రపీఠాన్ని అధిరోహించాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం ఐసీసీ విడుదల చేసింది. న్యూజిలాండ్‌తో తాజాగా జరిగిన రెండో టెస్ట్‌లో బ్రూక్ సెంచరీ (123), హాఫ్ సెంచరీ (55) చేశాడు. ఈ ప్రదర్శనల ఆధారంగానే బ్రూక్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. ప్రస్తు ప్రస్తుతం బ్రూక్ ఖాతాలో 898 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రూట్ రేటింగ్ పాయింట్లు (897)కు, బ్రూక్ రేటింగ్ పాయింట్లకు మధ్య వ్యత్యాసం కేవలం ఒక్క పాయింట్ మాత్రమే కావడం విశేషం. ఇక ఈ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ మిడిలార్డర్ బ్యాటర్ ట్రవిస్ హెడ్, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా కూడా సత్తా చాటారు. అడిలైడ్ టెస్ట్ భారత్‌పై సూపర్ సెంచరీ చేసిన హెడ్ ఆరు స్థానాలు మెరుగు పర్చుకుని ఐదో స్థానానికి ఎగబాకగా, శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో మూడు హాఫ్ సెంచరీలు, సెంచరీ చేసిన బవుమా మూడు స్థానాలు మెరుగు పర్చుకుని ఏడో స్థానానికి చేరుకున్నాడు. కాగా ఆస్ట్రేలియాతో రెండో టెస్ట్‌లో దారుణంగా విఫలమైన విరాట్ కోహ్లి ఆరుస్థానాలు కిందకు దిగజారి 20వస్థానానికి పడిపోయాడు. రిషబ్ పంత్ సైతం మూడు స్థానాలు కోల్పోయి తొమ్మిదోస్థానానికి పడిపోయాడు. యశస్వి జైస్వాల్ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. కేన్ విలియమ్సన్ మూడులో, కమిందు మెండిస్ ఆరో స్థానంలో, డారిల్ మిచెల్ ఎనిమిదో ప్లేస్‌లో, సౌద్ షకీల్ పదో స్థానంలో ఉన్నారు. ఇక టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే టాప్ 10లో చెప్పుకోదగ్గ మార్పులేమీ లేవు. బుమ్రా, రబాడ, హాజిల్వుడ్ టాప్ 3లో కొనసాగుతుండగా.. కమిన్స్ ఓ స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి చేరుకున్నాడు. అశ్విన్ ఓ స్థానం కోల్పోయి ఐదోప్లేస్కు పడిపోయాడు. రవీంద్ర జడేజా, నాథన్ లియోన్, ప్రభాత్ జయసూర్య, మ్యాట్ హెన్రీ నౌమన్ అలీ ఆరు నుంచి పది స్థానాల్లో ఉన్నారు. అడిలైడ్ టెస్ట్‌లో భారత్‌పై అద్భుత ప్రదర్శన చేసిన మిచెల్ స్టార్క్ మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికిఎగబాకాడు.

# వాణిజ్యం


# ఒకేరోజు 5 ఐపిఒలు

**ముంబై, డిసెంబరు 11:** మార్కెట్లో ఐపిఒల సందడి నెలకొంది. బుధవారం ఏకంగా 5 ఐపిఒల సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి విశాల్ మెగామార్ట్, సాయి లైఫ్ సైన్సెస్, మొబిక్విక్ ఐపిఒలు ఎస్‌ఎంఈ విభాగంలో పర్పుల్ యునైటెడ్ స్టేట్స్, సుప్రీమ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కంపెనీల సబ్‌స్క్రిప్షన్ బుధవారం ప్రారంభమైంది. వీటి పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 13తో ముగియనుంది. వీటిలో మొబిక్విక్ పబ్లిక్ ఇష్యూ తొలి గంటలోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడం విశేషం. విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. కంపెనీ మార్కెట్ నుంచి రూ.8వేల కోట్లు సమీకరించనుంది. ధరలశ్రేణిని రూ.74-78గా కంపెనీ నిర్ణయించింది. 190 షేర్లు లాట్‌గా నిర్ణయించారు. ఒక్కో లాట్‌కు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జరగనుంది. సాయి లైఫ్‌స్పైన్సెస్ ధరల శ్రేణిని రూ.522రూ.549గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా 3.8 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. కనీసం 27 షేర్లకు (లాట్) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రూ.14,823 అవసరం అవుతాయి. గురుగావ్‌కు చెందిన ఫిన్టెక్ సంస్థ మొబిక్విక్ ఐపీఓ ధరల శ్రేణిని రూ.265-278గా నిర్ణయించారు. తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపిఒ ద్వారా రూ.572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధులను ఫైనాన్షియల్,పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషిన్ లెర్నింగ్, ఏఐ అంది పుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగునకు, సాధారణ సాంకేతిక అవసరాలకు వినియోగం అవుతుంది. అయితే, తొలి గంటలోనే ఈ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడంవిశేషం. మొత్తం 1.18 కోట్ల షేర్లకుగానూ 1.39 కోట్ల బిడ్లు దాఖలు కావాల్సి ఉంది. ఫ్యాషన్ బ్రాండ్ సంస్థ పర్పుల్ యూనైటెడ్ సేల్స్ కంపెనీ బుక్ బిల్డ్ ఇష్యూ ద్వారా రూ.32.8 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టు కుంది. ధరల శ్రేణి రూ.121-రూ.126గా నిర్ణయించింది.




## సెన్సెక్స్, నిఫ్టీల్లో మందగమనం

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. రెండో రోజూ రోజూ ముగిశాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్ టెల్ షేర్లలో కొనుగోళ్ల సూచీలకు దన్నుగా నిలవగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్బీఐలో విక్రయాలు సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 81,568.39 పాయింట్ల వద్ద ప్రారంభమై కాసేపటికే స్వల్ప నష్టాల్లోకి జారుకొని తర్వాత లాభాల్లో కదలాడింది. ఇంట్రాడేలో 81,742,37 వద్ద గరిష్ఠాన్ని తాకాయి, చివరికి 16 పాయింట్ల లాభంలో 81,526,14 వద్ద ముగిసింది. నిఫ్టీ 31,75 పాయింట్లు లాభంలో 24,641.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84,84గా ఉంది. సెన్సెక్స్ 30 (సెన్సెక్స్ 30) సూచీలో బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ డిజైన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. జేఎస్ డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.81 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,725.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## నిసుస్ ఫైనాన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 11:** నిసుస్ ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.114.24 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో రూ.101.62 కోట్ల కోసం 56.46 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయగా, మిగిలిన మొత్తాన్ని కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ రూపంలో రైజ్ చేసింది. కంపెనీ ఐపీవో రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబర్ 4 నుంచి 6 వరకు అందుబాటులో ఉంది. అయితే బుధవారం బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో విజయవంతంగా కంపెనీ షేర్లు 25 శాతం ప్రీమియం ధరకు లిస్ట్అయ్యాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.225 రేటు వద్ద జాబితా చేయబడ్డాయి. కంపెనీ ఇష్యూ కోసం ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.170-180గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఎవరైనా రిటైల్ ఇన్వెస్టర్ కంపెనీ ఐపీవోలో పాల్గొనటానికి కనీసం ఒక లాట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక్కడ లాట్ పరిమాణాన్ని కంపెనీ 800 షేర్లుగా నిర్ణయించటంతో కనీసం రూ.1,44,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. అలాగే కంపెనీ ఈ క్రమంలో యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.32.21 కోట్లను విజయవంతంగా సమీకరించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు 50 శాతం షేర్ల లాకిన్ పీరియడ్ జనవరి 8, 2025గా ఉంది. కంపెనీ ప్రమోటర్లుగా ఉన్న అమిత్ అనిల్ గోయెంకా, మృదుల అమిత్ గోయెంకా ఉన్నారు. వీరికి కంపెనీలో ఐపీవో ఫ్లోట్ చేయటానికి ముందు 99.74 శాతం వాటా ఉండగా అది ప్రస్తుతం 73.22 శాతానికి తగ్గించబడింది. కంపెనీ ఐపీవో గ్రేమార్కెట్లో 50 శాతానికి పైగా ప్రీమియం రేటుపలకగా.. వాస్తవానికి అంతకంటే తక్కువ వద్ద లిస్ట్ అయ్యింది. నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 451 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 140 సార్లు సబ్‌స్క్రిప్షన్ చూడగా, క్యూఐబిలు తమ కోసం రిజర్వు చేసిన భాగానికి 94 రెట్లు కొనుగోళ్లను చూసింది. కంపెనీ ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని నికర ఆదాయం ఐఎఫ్ఎస్‌సి గిఫ్ట్ సిటీ, డిఐఎఫ్‌సి దుబాయ్, ఎఫ్ఎస్‌సి మారిషస్‌లో ఫండ్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి ఉపయోగించాలని చూస్తోంది. అలాగే కొంత భాగాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకోసం ఉపయోగించనుంది.కంపెనీ వ్యాపారం 2013లో స్థాపించబడిన నిసుస్ ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీ లావాదేవీల సలహా, ఫండ్ అండ్ అసెట్ మేనేజ్‌మెంట్, ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ డెట్, కేపిటల్ సొల్యూషన్స్ తో సహా ఆర్థిక పరిష్కారాలను అందిస్తోంది.




## ఆర్‌బిఐ కొత్త గవర్నర్ బాధ్యతల స్వీకారం

నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా (సంజయ్ మల్హోత్రా) బాధ్యతలు స్వీకరించారు. ఆర్బీఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజయ్, వచ్చే మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగమన్నారు. గతంలో శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా పనిచేశారు. డిసెంబర్ 10లో ఆర్బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ పదవీ కాలం ముగిసింది. కొత్త గవర్నర్ నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం ఆఫర్ **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** సంజయ్‌ని కొత్త గవర్నర్‌గా కేంద్రం నియమించింది. సంజయ్ మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూ టర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆయన అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ అభ్యసించారు. విద్యుత్, ఆర్థిక, పన్నులు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైన్స్ తదితర రంగాల్లో మూడు దశాబ్దాల పాటు సేవలందించారు. ఆర్‌బిఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోని విభాగం కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక, పన్నుల విషయంలో అపారమైన అనుభవం ఉంది. ఆర్థిక, ట్యాక్సేషన్‌లోనూ పట్టు ఉంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన విధాన రూపకల్పనలోనూ ఆయన కీలకంగా వ్యవహరించారు.



## ఢిల్లీలో టెస్లా షోరూమ్!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** టెక్ దిగ్గజం టెస్లా ఢిల్లీలో అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. పోరూమ్ కోసం రాజధానిలో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన సంస్థ వెల్లడించింది. వాస్తవానికి ఈయేడాది మొదట్లో భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికను అది పక్కన పెట్టేసింది. కానీ, ఇప్పుడు అది పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఈయేడాది ఏప్రిల్‌లో మాస్క్ (ఎలోన్ మస్క్) ఓ సందర్భంలో మాట్లాడుతూ, తాను భారత్ పర్యటనలో ప్రధానిమోదీతో భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఆ సమయంలో భారత్‌లో దాదాపు రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత టెస్లా విక్రయాలు కుంగడంతో 10 శాతం మంది సిబ్బందిని తొలగించాలని కంపెనీ నిర్ణయించింది. అదే సమయంలో భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికను పక్కన పెట్టింది. తాజాగా కొన్ని నెలల నుంచి ఢిల్లీలో టెస్లా షోరూమ్ కోసం వేట మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాదు డీఎల్ఎఫ్ కూడా చర్చలు చేపట్టింది. ఇవి ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. అదే సమయంలో మిగిలిన రియల్ ఎస్టేట్ దిగ్గజాలతో కూడా ఆ సంస్థ సంప్రదింపులు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 3,000 నుండి 5,000 చదరపు మీటర్ల స్పేస్ కోసం ఆ సంస్థ యత్నిస్తోంది. ఇక్కడ కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీనికి మూడు రెట్ల తేదీ డెలివరీ, సర్వీస్ సెంటర్లు నిర్వహించేందుకు వెతుకుతోందని సమాచారం. దక్షిణ ఢిల్లీలోని డీఎల్ఎఫ్ అవెన్యూ మాల్, సైబర్ హబ్ ఆఫీస్, గురుగావ్‌లోని ఓ రిటైల్ కాంప్లెక్స్ దాని పరిశీలనలోకి వచ్చాయి. అవెన్యూ మాల్లో ఇప్పటికే జపాన్‌కు చెందిన యూనిక్లో, స్పెయిన్‌కు చెందిన మ్యాంగో, బ్రిటన్‌కు చెందిన మార్క్స్, స్పెన్సర్ ఔట్ లెట్స్ ఉన్నాయి. ఇక్కడ దాదాపు 8,000 చదరపు అడుగుల స్థలం ఉంది. ఈ అంశంపై టెస్లా, డీఎల్ఎఫ్ స్పందించలేదు.



## కోకాకోలాలో వాటా సేల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ప్రముఖ శీతల పానీయాల సంస్థ కోకాకోల సంస్థ దేశీయంగా తమ బాట్లింగ్ సంస్థలో వాటాలను విక్రయించింది. హిందుస్థాన్ కోకాకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 40 (జూబిలెంట్ షార్టిస్ గ్రూప్) విక్రయించబడింది. ఈ మేరకు ఇరు సంస్థలు బుధవారం ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఈ డీల్‌కు సంబంధించిన ఆర్థిక వివరాలను మాత్రం ఇరు సంస్థలు వెల్లడించలేదు. ఈ ఒప్పందం విలువ సుమారు రూ.10వేల కోట్లు కథనాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా శీతలపానీయాలను విక్రయిస్తున్న కోకాకోలాకు భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్. దేశీయంగా థంబ్సప్, సైట్ వంటి సాఫ్ట్ డింక్లు విక్రయిస్తోంది. ఈ బ్రాండ్ల బాటిలింగ్. విక్రయాలను హెచ్సీబీఎల్ చూస్తోంది. అయితే, అంతర్జాతీయంగా అసెట్ లైట్ స్ట్రాటజీని కోకాకోలా అనుసరిస్తోంది. ఇందులో భాగంగా తన వాటాలను విక్రయిస్తోంది. మరో శీతల పానీయ సంస్థ పెప్సికో తన బాట్లింగ్ ఆపరేషనను దేశీయంగా వరుడీ బేవరేజెలు అప్పగించింది. అదే తరహాలో కోకాకోలా తన వాటాలను విక్రయించడం. జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ పేరుతో దేశీయంగా డామినోస్ పిజ్జా, డంకిన్ వంటి అంతర్జాతీయ బ్రాండ్‌లతో పాటు హాంగ్స్ కిచెన్ వంటి సొంత బ్రాండ్‌లను జూబిలెంట్ భారతీయ గ్రూప్ నిర్వహిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14